సాక్షి 24|7
కామారెడ్డి
మంగళవారం 2-1-2018


క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న కలెక్టర్, ఎస్పీ, జేసీ తదితరులు

అగ్రస్థానంలో నిలుపుదాం

- ప్రజా సేవకు పునరంకితమవుదాం
- ఆంగ్ల నూతన సంవత్సర వేడుకల్లో కలెక్టర్ సత్యనారాయణ

- వివరాలు 2లో▸

కరెన్సీ కష్టాలు తీరడం లేదు. ముఖ్యంగా నగదు తిప్పలు నెల రోజులుగా మరింత పెరిగాయి. చాలా చోట్ల బ్యాంకుల్లో నో క్యాష్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. కొన్నిచోట్ల డబ్బులున్నా.. ఒక్కో ఖాతాదారుకు రూ. 5 వేలనుంచి రూ. 20 వేల వరకే ఇస్తున్నారు. చాలా ఏటీఎంలు మూసే ఉంటున్నాయి. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.


మాచారెడ్డి ఎస్‌బీఐలో నగదు లేకపోవడంతో వెలవెలబోతున్న బ్యాంకు
గ్రామీణ బ్యాంకు వద్ద నో క్యాష్ బోర్డు

కరెన్సీ కష్టాలు

బ్యాంకుల్లో నగదు కొరత

- దర్శనమిస్తున్న నో క్యాష్ బోర్డులు
- కొన్నిచోట్ల ఒక్కొక్కరికి రూ. 5 వేల నుంచి రూ.20 వేల వరకు చెల్లింపు
- నెల రోజులుగా మూసి ఉంటున్న ఏటీఎంలు
- ధాన్యం డబ్బుల కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతున్న రైతులు
- జిల్లా అంతటా ఇదే పరిస్థితి

సాక్షి, కామారెడ్డి:


కామారెడ్డికి చెందిన నర్సయ్య అనే రైతు ఖరీఫ్‌లో మూడెకరాల్లో వరి పంట సాగు చేశాడు. నెల క్రితం వరి కోత కోసి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో విక్రయించాడు. మొత్తం 60 క్వింటాళ్ల వడ్లు అమ్మగా ఆయనకు రూ. 90 వేల పైచిలుకు డబ్బులు వచ్చాయి. డబ్బులు బ్యాంకు ఖాతాలో జమ అయ్యాయి. ఖాతాలో డబ్బులున్నా.. బ్యాంకులో నగదు లేకపోవడంతో బ్యాంకర్లు డబ్బులు ఇవ్వలేకపోతున్నారు. నర్సయ్య డబ్బుల కోసం రోజూ బ్యాంకు చుట్టూ తిరగాల్సి వస్తోంది. రెండు మూడు రోజులకోసారి రూ. 5 వేలనుంచి రూ. 10 వేలు ఇస్తున్నారని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ఇది ఒక్క నర్సయ్య బాధే కాదు.. బ్యాంకుల ఖాతాదారులందరిది.

వ్యవసాయ సీజన్..

రబీ సీజన్‌కు సంబంధించి వ్యవసాయ పనులు జోరందుకున్నాయి. లాగోడీకి డబ్బులు కావాలి. పనులు చేసిన వారికి డబ్బులు ఇవ్వాల్సి ఉంది. తన బ్యాంకు ఖాతాలో డబ్బులు ఉండి కూడా

- మిగతా 2లో.. ▸

విషాదం



విద్యుత్ తీగలు తగిలి ఇంటర్ విద్యార్థి దుర్మరణం

భద్రాద్రి జిల్లాలో ఘటన

కొబ్బరి చెట్టు విరిగి పడి బాలుడి మృతి

ఆలయంలో ప్రదక్షిణ చేస్తుండగా..

ఉమ్మడి జిల్లాలో సోమవారం రెండు కుటుంబాల్లో విషాదం నెలకొంది. బాన్సువాడ జూనియర్ కళాశాల విద్యార్థులు 70 మంది భద్రాచలానికి విహార యాత్రకు వెళ్లారు. అశ్వారావుపేట మండలంలో ముత్యాలమ్మ ఆలయం వద్ద స్నానాలు చేశారు. వాహనం పైభాగంలో ఉన్న బ్యాగ్ తీస్తుండగా 11కేవీ విద్యుత్ వైర్లు తగిలి వాజీద్‌నగర్‌కు చెందిన మొడె సందీప్(17) అనే విద్యార్థి మృతి చెందాడు. మరో విద్యార్థికి తీవ్రగాయాలయ్యాయి. నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లిలో దైవ దర్శనానికి ఆలయానికి వెళ్లిన మణికంఠ (13) అనే విద్యార్థి.. ఆలయంలో ప్రదక్షిణ చేస్తుండగా కొబ్బరి చెట్టు విరిగి మీద పడడంతో అక్కడికక్కడే మరణించాడు.

- వివరాలు 3లో▸

అగ్నిప్రమాదం

కామారెడ్డి ఆర్టీసీ బస్టాండ్ ఎదుట.. ■ మూడు దుకాణాలు, ఐదు బైక్‌లు దగ్ధం
రూ. 15 లక్షలపైగా ఆస్తి నష్టం ■ తప్పిన పెనుముప్పు
■ సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ

కామారెడ్డిటౌన్:

కామారెడ్డి ఆర్టీసి బస్టాండ్ ముందు అగ్ని ప్రమాదం సంభవించింది. సోమవారం రాత్రి 8.30 గంటలకు జరిగిన ప్రమాదంలో బస్టాండ్ ముందు గల రెండు పండ్ల దుకాణాలు, ఒక బుక్‌స్టాల్ కమ్ సెల్‌ఫోన్ అక్సెసరీస్ దుకాణంతో పాటు పక్కనే ఉన్న ఆర్టీసీ పార్కింగ్‌లో ఉన్న 5 బైక్‌లు కాలి బూడిదయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కామారెడ్డి కొత్తబస్టాండ్‌కు ఆనుకుని, పోలీస్ కంట్రోల్ రూం వెనుకాల గల పండ్ల దుకాణంలో షార్ట్‌సర్క్యూట్‌తో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. స్థానికులు మంటలను ఆర్పడానికి ప్రయత్నించినా మంటలు అదుపులోకి రాకపోవడంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చేలోగా సెల్‌ఫోన్ అండ్ బుక్ స్టాల్, పక్కనే ఉన్న పండ్ల దుకాణం కాలి బూడిదయ్యాయి. ఆర్టీసీ బైక్ పార్కింగ్ స్థలంలోకి మంటలు చెలరేగడంతో ఐదు బైక్‌లు కాలిపోయాయి. మరో పండ్ల

- మిగతా 2లో.. ▸


చెలరేగుతున్న మంటలు


మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది
సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ

అగ్రస్థానంలో నిలుపుదాం

సాక్షి, కామారెడ్డి: జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి సమష్టిగా కృషి చేద్దామని, రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి జిల్లాను రాష్ట్రంలోనే అగ్ర భాగాన నిలుపుదామని కలెక్టర్ సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఆంగ్ల నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా సోమవారం ఉదయం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్‌లో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఏర్పాటైన తొలి ఏడాదే ఎన్నో ఆటంకాలను అధిగమించి మంచి స్థానంలో నిలిపామన్నారు. ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారంతో జిల్లా వివిధ రంగాల్లో దూసుకుపోతోందన్నారు. ఉపాధి హామీ, స్వయం సహాయక సంఘాలు, భూ రికార్డుల ప్రక్షాళన, గొర్రెల పంపిణీ వంటి కార్యక్రమాల్లో జిల్లా ఉత్తమ స్థానంలో ఉందన్నారు. కొత్త ఏడాదిలో మరింత పట్టుదలతో పనిచేసి, జిల్లాను రాష్ట్రంలోనే నంబర్‌వన్ స్థానానికి తీసుకెళ్లడానికి అధికారులు, ఉద్యోగులు అందరూ సహకరించాలని కోరారు. అనంతరం అల్పాహార విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎస్పీ శ్వేత, జేసీ సత్తయ్య, సీపీవో శ్రీనివాస్, జిల్లా బీసీ సంక్షేమాధికారి దేవిదాస్, డీఎస్‌వో రమేశ్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ జీఎం ఇర్ఫాన్, భూగర్భజల శాఖ అధికారి శ్రీనివాసబాబు, డీఆర్‌డీవో చంద్రమోహ న్‌రెడ్డి, పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి రమేశ్‌బాబు, ఎస్సీ వెల్ఫేర్ అధికారి అంజయ్య, పంచాయతీరాజ్ శాఖ ఈఈ సిద్ధరాములు, ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్ రవీందర్, సిబ్బందితో పాటు జిల్లా రైస్‌మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు కంచర్ల లింగం, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నేతలు బీఎంఎస్‌వీ భద్రయ్య, వెంకటి, ప్రతాప్‌రెడ్డి, నారాయణరెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదం



▶మొదటిపేజీ తరువాయి

దుకాణం సగం కాలింది. అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. రూ. 15 లక్షలకుపైగా ఆస్తినష్టం సంభ విించిందని అధికారులు తెలిపారు.

తప్పిన పెను ప్రమాదం..

ప్రమాదం జరిగిన ప్రాంతానికి సమీపంలోనే ఓ ప్రైవేట్ బ్యాంక్‌కు సంబం ధించిన ఏటీఎం ఉంది. బస్టాండ్ లోపల ప్రయాణికులు కూడా ఉన్నారు. దుకాణాల ముందు భాగంలో గణపతి ఆలయంతో పాటు దుస్తులు, టైర్ పంక్చర్ దుకాణాలు ఉన్నాయి. పార్కింగ్ స్థలంలో చాలా వాహనాలు ఉన్నాయి. స్థానికులు వాటిని బయటకు లాగేయడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ

ప్రమాద విషయం తెలుసుకున్న ఎస్పీ శ్వేత సంఘటన స్థలాన్ని పరిశీలిం చారు. ఎస్‌హెచ్‌వో శ్రీధర్‌కుమార్, ఆర్టీసీ డిపో మేనేజర్ జనార్దన్‌లను అడిగి ప్రమాద వివరాలు తెలుసుకున్నారు.

వక్ఫ్‌బోర్డు భూములపై విచారణ

బాన్సువాడ: పట్టణంలోని బోధన్ రోడ్డులో ఉన్న వక్ఫ్‌బోర్డు భూమిని సోమవారం జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ సాజిద్ పరిశీలించారు. ఈ స్థలాన్ని కొందరు ప్లాట్లుగా మార్చి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నార ని, వెంటనే విచారణ జరిపి స్వాధీనం చేసుకోవాలని ముస్లింలు ఇటీవల ప్రజావాణిలో కలెక్టర్‌కు, వక్ఫ్ బోర్డు సీఈవోకు ఫిర్యాదు చేశారు. స్పందిం చిన సీఈవో మన్నాన్ ఫారూఖ్.. విచారణ జరపాలని వక్ఫ్ ఇన్‌స్పెక్టర్ సాజిద్‌ను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం సాజిద్ వక్ఫ్ భూములను పరిశీలించారు. ముస్లింలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వక్ఫ్ బోర్డు ఆధీనంలో దస్తగిర్ దర్గా ఉందని, దర్గాకు చెందిన 288/1. 288/2 సర్వే నెంబర్లలో సుమారు రెండు ఎకరాల భూమి ఉందని స్థానిక నాయకుడు ఖాదర్ తెలిపారు. దర్గా నిర్వహణను చూసుకునే వ్యక్తులకు దీన్ని ఖిద్మత్ ఇనాంగా ఇచ్చారని, 2006లో రెవెన్యూ అధికారుల కళ్లు గప్పి కొత్త సర్వే నెంబర్లను సృష్టించి లేఅవుట్‌కు దరఖాస్తు చేసుకున్నారని ఆరో పించారు. ఖిద్మత్ ఇనాం వక్ఫ్‌బోర్డు భూమి అని, గెజిట్ నెంబర్ 46ఏ, సీరి యల్ నెంబర్ 25520లో పొందుపరిచారని, దీనిని విక్రయించేందుకు ప్రయత్నిస్తే చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ సాజిద్ తెలిపారు.

కరెన్సీ కష్టాలు

▶మొదటిపేజీ తరువాయి

చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో ఇబ్బంది పడుతు న్నాడు. అన్ని మండలాల్లోని బ్యాంకుల్లో నగదు సమస్య రైతుల్ని వెన్నాడుతోంది. లక్ష రూపాయలు డ్రా చేసుకోవడానికి బ్యాంకు చుట్టూ పదిపదిహేను రోజులు తిరగాల్సి వస్తోందని ఖాతాదారులు పేర్కొం టున్నారు. ఒక్కసారి డబ్బులు వస్తే అప్పు తీరుతుం దని, కొద్దికొద్దిగా డబ్బులు ఇస్తుండడంతో ఖర్చవుతు న్నాయని అంటున్నారు.

నగదు సమస్య...

జిల్లాలో అన్ని బ్యాంకులకు సంబంధించి 115 శాఖలు, 134 ఏటీఎంలు ఉన్నాయి. వాటిలో 16.70 లక్షల ఖాతాలున్నాయి. ఇందులో 8 లక్షల పైచిలుకు ఖాతాలు రైతులకు సంబంధించినవే.. కొనుగోలు కేంద్రాల ద్వారా ఖరీఫ్ సీజన్‌లో జిల్లావ్యాప్తంగా 1.88 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి.. రూ. 299.64 కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. వడ్లు అమ్మగా వచ్చిన డబ్బుల కోసం రైతులు ఏటీఎం లకు వెళ్తే.. 'నో క్యాష్' బోర్డులు కనిపిస్తున్నాయి. బ్యాంకులకు వెళ్తే డబ్బులు లేవని, రేపు, మాపు అంటూ తిప్పుకుంటున్నారు. యాసంగి సాగుకు పెట్టుబడుల కోసం రైతులు నానా కష్టాలు పడాల్సి వస్తోంది. ముఖ్యంగా ఎరువుల కొనుగోలు, నాట్లు వేయడానికి కూలీలకు డబ్బులు చెల్లించడం, దున్నకాలకు ట్రాక్టర్ కిరాయిలు ఇవ్వడంతోపాటు ఖరీఫ్‌లో పంటల సాగుకు చేసిన అప్పులు చెల్లించాల్సి ఉంది. నగదు లేదన్న సాకుతో బ్యాంకర్లు డబ్బులు ఇవ్వడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రూ. 20 వేలలోపే..

బీర్కూర్ మండలం రైతునగర్ ఎస్‌బీఐలో ఒక్కొక్కరికి రూ. 10 వేలకు మించి ఇవ్వడం లేదు. బాన్సువాడ ఆంధ్రాబ్యాంకు, ఎస్‌బీఐలో రూ. 10 వేలు, దోమకొండ కోఆపరేటివ్ బ్యాంకులో రూ.10 వేలు మాత్రమే ఇస్తున్నారు. ఎల్లారెడ్డి ఎస్‌బీఐలో రూ. 20 వేల వరకు ఇస్తుండగా.. గ్రామీణ బ్యాంకులో రూ. 5 వేలు మాత్రమే ఇస్తున్నారు. మాచారెడ్డి ఎస్‌బీఐలో నగదు ఉంటే రూ. 10 వేలు ఇస్తుండగా.. కొరత ఉన్న ప్పుడు అవీ ఇవ్వడం లేదు. మాచారెడ్డి తెలంగాణ గ్రామీణ బ్యాంకులో డబ్బులు లేవని ఇవ్వడం లేదని రైతులు పేర్కొంటున్నారు. భిక్కనూరు ఎస్‌బీఐ, తెలం గాణ గ్రామీణ బ్యాంకుల్లో నగదు కొరత తీవ్రంగా ఉంది. గాంధారిలో రూ. 5 వేలే ఇస్తున్నారు. ఇలా జిల్లాలో ఏ బ్యాంకుకు వెళ్లినా నగదు కొరతతో ఖాతాదారులు ఇబ్బందులు పడుతున్నారు.

సామాన్యుడికీ తప్పని తిప్పలు..

బ్యాంకు ఖాతాల నుంచి డబ్బులు డ్రా చేసుకునేందుకు గాను సామాన్యులు పడరాని పాట్లు పడుతున్నారు. ఏటీఎంలకు వెళ్తే డబ్బులు లేవనే సమాధానం వస్తోంది. కొన్ని చోట్ల ఏటీఎంలను పక్షం రోజులుగా తెరవడం లేదు. బ్యాంకుల్లో రూ.10 వేలలోపే ఇస్తుం డడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.



బీర్కూర్‌లో బ్యాంకు కౌంటర్ వద్ద రైతులు

బ్యాంకుల్లో నిత్యం గొడవలే..

బ్యాంకుల్లో డబ్బులు లేవనే సమాధానం వస్తుండ డంతో ఖాతాదారులు బ్యాంకర్లతో గొడవలు పడుతు న్నారు. నగదు పైనుంచి రావడం లేదని, జమ చేయడా నికి వచ్చిన డబ్బులనే ఖాతాదారులకు సర్దుబాటు చేస్తున్నామని బ్యాంకర్లు పేర్కొంటున్నారు. ఖాతాదా రులకు ఒక్కొక్కరికి రూ. 5 వేల వరకు ఇస్తున్నామంటు న్నారు. ఖాతాదారులు డిమాండ్ చేస్తే రూ. 10 వేల వరకు ఇస్తున్నారు. నగదు ఉన్నప్పుడు మాత్రం రూ. 20 వేలు ఇస్తున్నారు.

ఎప్పుడు చూసినా ఏటీఎంలు మూతే....

జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని చాలా ఏటీఎంలు ఎప్పుడు చూసినా మూసి ఉంటున్నాయి. తెరిచి ఉన్న ఏటీఎంలలోనూ డబ్బులు ఉండడం లేదు. డబ్బులకోసం చాలా ఏటీఎంలు తిరగాల్సి వస్తోందని ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరుసగా సెలవులు వచ్చినపుడు ఏ ఒక్క ఏటీఎంలోనూ డబ్బులు ఉండడం లేదు. అలాగే నెల మొదటి వారంలోనూ ఇదే పరిస్థితి..

పెట్టుబడి కోసం ఇబ్బందులు పడుతున్నం



వడ్లు అమ్మిన డబ్బులు బ్యాంకులో ఉన్నాయి. ప్రస్తుతం యాసంగి పెట్టుబడి కోసం బ్యాంకుకు వస్తే రూ. 10 వేలు మించి ఇవ్వడం లేదు. రోజూ బ్యాంకు చుట్టూ తిరుగుతు న్నం. కోనాపూర్ నుంచి రోజు బాన్సువాడకు రావాలంటే రూ. 100 ఖర్చు అవుతుంది.

– బాల్‌రెడ్డి రైతు కోనాపూర్, బాన్సువాడ మండలం

రూ. 20 వేలు మాత్రమే ఇస్తున్నారు



సిండికేట్ బ్యాంకులో ప్రతి రోజు రూ. 20 వేలు మాత్రమే ఇస్తున్నారు. ఖాతాలో డబ్బులు ఉన్నా రూ. 20 వేలకు ఎక్కువ ఇవ్వడం లేదు. రోజు బ్యాంకు చుట్టూ తిరగాల్సి వస్తోంది. ఏడాదిగా బ్యాంకుల్లో ఇదే పరిస్థితి.. ఏ ఒక్క ఏటీఎంలోనూ డబ్బులు లేవు. చాలా ఇబ్బంది అవుతోంది.

–సాయికుమార్, బాన్సువాడ


వడ్లమ్మి 45 రోజులైంది..



నేను 20 క్వింటాళ్ల వడ్లు అమ్మి పదిహేను రోజులైంది. డబ్బుల కోసం బ్యాంకు చుట్టూ తిరుగుతున్న. ఇప్పటివరకు పూర్తి పైసలు ఇయ్యలేదు. బ్యాంకులో పైసలు ఉన్నప్పుడు కొద్దికొద్దిగ పైసలిస్తున్నరు.. లేకపోతే పైసలు లేవని చెప్పి పంపిస్తున్నరు.. మస్తు పరేషాన్ అయితంది..

– బస్వరాజు, రైతు, కోనాపూర్

తోపులాటలూ జరుగుతున్నై..




పైసల కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుడవుతోంది. చేతకాని ప్రాణానికి లైనుల నిల్సుండు ఇబ్బంది అయితంది. ఒక్కోసారి లైన్లో తోపులాట జరుగుతోంది. యాసంగి పనులు జరుగుతున్నయి. బ్యాంకులనేమో పైసలు ఇస్తలేరు. బ్యాంకుల ఒకేసారి మొత్తం డబ్బులు ఇవ్వాలి.

– లింగారావు, రైతు, యాడారం

ఖాతాల్లోనే నిధులు..

- ఫ్రీజింగ్‌తో వినియోగించుకోలేకపోతున్న పంచాయతీలు
- గ్రామాల్లో కుంటుపడుతున్న అభివృద్ధి
- జీపీలకు ఏటా నిధులు కేటాయిస్తున్న రాష్ట్రప్రభుత్వం
- ఉమ్మడి జిల్లాలో 718 జీపీలకు రూ.6 కోట్లు
- ఇబ్బందుల్లో పంచాయతీ పాలకవర్గాలు

మోర్తాడ్(బాల్కొండ): 2011 జనాభా లెక్కల ఆధా రంగా పంచాయతీ పరిధిలోని జనాభా సంఖ్యను పరి గణనలోకి తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం ఏటా ఎస్‌ఎఫ్‌సీ నిధులను కేటాయిస్తుంది. ఒక్కో పంచాయతీకి రూ.15వేల నుంచి రూ.లక్ష వరకు ఎస్‌ఎఫ్‌సీ ద్వారా నిధులను విడుదల చేస్తుంది. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు సంబంధించి 718 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 2016–17 ఆర్థిక సంవత్సరానికి సంబం ధించి రూ.3 కోట్ల ఎస్‌ఎఫ్‌సీ నిధులు మంజూరు కాగా, 2017–18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మరో రూ.3 కోట్ల ఎస్‌ఎఫ్‌సీ నిధులు మంజూరయ్యాయి. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం ఐదునె లల కింద నిధులు విడుదల చేయగా, పంచాయతీల ట్రెజరీ ఖాతాల్లో రెండు నెలల కింద జమయ్యాయి. గ్రామ పంచాయతీల పరిధిలో మౌలిక సదుపాయాల కోసం ఈ నిధులను వినియోగించడానికి అవకాశం ఉంది. గ్రామపంచాయతీలకు గతంలో మాదిరిగా ఎక్కువ మొత్తంలో నిధులు రావడం లేదు. ఆర్థిక సంఘం నిధులు తప్ప మరే ఇతర నిధులు మంజూరు కావడం లేదు. పంచాయతీలకు పన్నుల రూపంలో వచ్చే ఆదాయం సిబ్బంది వేతనాలకు సరిపోతుంది. ఆర్థిక సంఘం నిధులను పంచాయతీ కార్యాలయం నిర్వహణకు వినియోగించుకోవచ్చని సర్పంచ్‌లు భావించారు. అయితే ప్రభుత్వం నిధులను కేటాయిం చినా.. ట్రెజరీ కార్యాలయంలో ఫ్రీజింగ్ ఉంచడంతో నిధులు వినియోగించుకోవడానికి వీలు లేకుండాపో యింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంచాయతీ లకు కేటాయించిన ఎస్‌ఎఫ్‌సీ నిధులపై ఫ్రీజింగ్‌ను ఎత్తి వేయాలని పలువురు కోరుతున్నారు.



ఏర్గట్ల గ్రామ ముఖచిత్రం

ఫ్రీజింగ్ ఎందుకంటే..

2016–17 ఆర్థిక సంవత్సరంతో పాటు, 2017–18 ఆర్థి క సంవత్సరానికి సంబంధించిన ఎస్‌ఎఫ్‌సీ నిధులు గ్రామ పంచాయతీల ట్రెజరీ ఖాతాల్లో మూలుగుతు న్నాయి. రూ.6 కోట్ల నిధులు ఖాతాల్లో ఉన్నా... వినియోగించుకోలేకపోవడంతో పాలనలో ఆటంకాలు ఏర్పడుతున్నాయని సర్పంచ్‌లు అంటున్నారు. అయితే ప్రభుత్వం ఆర్థిక పరిస్థితిని బట్టి అప్పుడప్పుడు నిధులను ఫ్రీజింగ్‌లో ఉంచుతుందని సంబంధిత అధి కారులు చెబుతున్నారు. ఫ్రీజింగ్ ఎత్తివేసినప్పుడు ఈ నిధులను పంచాయతీ పాలకవర్గాలు వినియోగించు కోవచ్చని పేర్కొంటున్నారు.

విహారయాత్రలో విషాదం

- విద్యుత్ వైరు తగిలి బాన్సువాడ విద్యార్థి మృతి
- మరో విద్యార్థి సీరియస్
- భద్రాద్రి జిల్లాలో ఘటన



ఆస్పత్రి వద్ద రోదిస్తున్న స్నేహితుడు(కింద కుర్చున్న విద్యార్థి)



సందీప్ మృతదేహం

బాన్సువాడ/అశ్వారావుపేటరూరల్: సరదాగా విహారయాత్రకు వెళ్లిన ఓ కళాశాల విద్యార్థులు విషాదంలో మునిగిపోయారు. విద్యుత్ షాక్ తగిలి తోటి స్నేహితుడు కళ్లముందే ప్రాణాలర్పించగా, మరో స్నేహితుడు మృత్యువుతో పోరాడుతున్నాడు. విహారయాత్రకు వెళ్లి తిరిగి వస్తున్న సందర్భంలో జరిగిన ఈ ఘటనతో బాన్సువాడలోని రేణుక ఒకేషనల్ జూనియర్ కళాశాలలో, బిచ్కుంద మండలం వాజిద్‌నగర్‌లో విషాద ఛాయలు అలముకొన్నాయి. విద్యుత్తు షాక్‌తో బిచ్కుంద మండలం వాజిద్‌నగర్‌కు చెందిన మోడె సందీప్(17) మృతి చెందాడు. అదే గ్రామానికి చెందిన సతీష్ గుండాకు తీవ్ర గాయాలపాలయ్యాడు. కళాశాల సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం గత ఐదు రోజుల క్రితం పట్టణంలోని రేణుక ఒకేషనల్ జూనియర్ కళాశాలకు చెందిన 70 మంది విద్యార్థులు విహారయాత్ర కోసం విశాఖపట్టణం, విజయవాడకు వెళ్లారు. యాత్ర ముగించుకొని తిరుగు ప్రయణమయ్యారు. సోమవారం ఉదయం భద్రాద్రి కొత్త గూడెం జిల్లా అశ్వారావుపేట మండలం ఊట్లపల్లి ముత్యాలమ్మ దేవస్థానం వద్ద ఆగారు. తుఫాన్ వాహనాల్లో వెళ్లిన ఈ విద్యార్థులు అందరూ వాహనాల నుంచి దిగి దైవ దర్శనానికి వెళ్లారు. అదే సమయంలో సతీష్ అనే యువకుడు తుఫాన్‌పైనున్న లగేజీని తీసుకొనేందుకు ఎక్కాడు. అయితే ఆ వాహనంపైనే హైటెన్షన్ విద్యుత్ వైర్లు ఉండడంతో అతను వైర్లకు తగిలాడు. దీంతో వాహనం మొత్తం విద్యుత్ స్పార్క్‌కు గురైంది. వాహనానికి ఆనుకొని ఉన్న సందీప్ సైతం షాక్‌కు గురై తీవ్ర గాయాలపాలయ్యాడు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో వీరిని అశ్వారావుపేటలోని కార్తికేయ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అయితే అప్పటికే సందీప్ మృతిచెందాడు. సతీష్‌ను హుటాహుటీన హైదరాబాద్‌కు తరలించారు. అక్కడ ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. ఈ సంఘటనతో మిగితా విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందారు. తోటి మిత్రుడిని కోల్పోయామంటూ వారు రోదిస్తున్నారు.

వాజిద్‌నగర్‌లో విషాదం

కాగా ఈ సంఘటనను తెలుసుకున్న గ్రామస్తులు విషాదంలో మునిగిపోయారు. మృతుడు సందీప్ తండ్రి విఠల్ వ్యవసాయం చేసి తన కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఇతడికి సందీప్, సతీష్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. సందీప్ బాన్సువాడలోని రేణుక ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఫస్టియర్ చదువుతున్నాడు. కొడుకు చనిపోవడంతో విఠల్ దంపతుల రోదనలు అందరినీ కలచివేస్తున్నాయి. తీవ్రంగా గాయపడ్డ సతీష్ తండ్రి సాయిలు కూరగాయలు అమ్ముకొని కుటుంబాన్ని పోషిస్తున్నాడు. సందీప్, సతీష్ ఇద్దరు మంచి మిత్రులు. వీరు ఎక్కడ వెళ్లినా కలిసి వెళ్తారు. విద్యుత్‌షాక్ రూపంలో సందీప్ ప్రాణాలను కోల్పోవడంతో ఇరు కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

చివరి నిమిషంలోనే యాత్రకు..!?

ఒకేషనల్ కళాశాలకు చెందిన విద్యార్థుల బృందం విహార యాత్రకు వెళ్తుండగా.. కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు వద్దని వారించినట్లు తెలిసింది. తోటి విద్యార్థులు సందీప్, సతీష్‌లను వారి తల్లిదండ్రులను పట్టుబట్టారు. దీంతో చివరి నిమిషంలో వారు యాత్రకు రాగా ఇలా జరిగింది.

అమ్మానాన్నలకు ఎలా చెప్పాలిరా..?

ఈ బృందంలోని సందీప్, సతీష్‌తోపాటు మరో విద్యార్థి సాయి చిన్నప్పటి నుంచి స్నేహితులు. వీరంతా ఒకే బెంచీలో కూర్చుంటారు. కళాశాలలో కలిసే భోజనం చేస్తారు. ఇంత ప్రాణస్నేహితుల్లోంచి సందీప్ మృతిచెందగా, సతీష్ పరిస్థితి విషమంగా ఉంది. దీంతో తోటి విద్యార్థులంతా కన్నీటి పర్యంతమవుతున్నారు. ఎక్కడో పుట్టి ఇక్కడ చనిపోయావేంటిరా.. అమ్మానాన్నలకు ఏమని చెప్పాలిరా.. అంటూ రోదిస్తున్న తీరు స్థానికులను కలచివేసింది.

కొబ్బరి చెట్టు విరిగి పడి బాలుడి మృతి



ఘటన స్థలంలో మణికంఠ మృతదేహం

కమ్మర్‌పల్లి(బాల్కొండ): నూతన సంవత్సరం పురస్కరించుకుని దైవదర్శనానికి వెళ్లిన ఓ బాలుడు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తుండగా, ఆలయ ప్రాంగణంలోని కొబ్బరి చెట్టు విరిగి మీదపడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండల కేంద్రానికి చెందిన పోతన్‌కర్ రాణి తన ఇద్దరు కొడుకులతో కలిసి 4 కిలో మీటర్ల దూరంలోని ఉప్లూర్ శ్రీబాలరాజేశ్వరస్వామి దేవాలయానికి వెళ్లింది. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ముందర చిన్న కొడుకు మణికంఠ(13), వెనక తల్లి రాణి, పెద్ద కొడుకు రాహుల్ నడుస్తున్నారు. ఆలయ ప్రాంగణంలోని కొబ్బరి చెట్టు అకస్మాత్తుగా మొదలు భాగంలో విరిగి మణికంఠపై పడింది. తల పగిలి లోపలి అవయవాలు బయటికి రావడంతో తీవ్ర రక్తస్రావమై అక్కడిక్కడే మృతి చెందాడు. మణికంఠ హైదరాబాద్‌లోని కేకేఆర్ గౌతం స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్నాడు. కొబ్బరి చెట్టు మొదలులో అంతర్గతంగా పుచ్చి పోయి ఉండడం వల్ల విరిగిపోయిందని గ్రామస్తులు తెలిపారు. బాలుడి మృతితో కుటుంబం శోక సముద్రంలో మునిగిపోయింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ మురళి తెలిపారు.

నేడు ఇజ్రాయెల్ నుంచి తండ్రి రాక...

మృతుడు మణికంఠ తండ్రి పోతన్‌కర్ రాము ఉపాధి నిమిత్తం ఇజ్రాయెల్ దేశం వెళ్లాడు. సోమవారం ఉదయం చిన్న కొడుకు మృతి చెందాడని తెలియడంతో మంగళవారం స్వదేశం చేరుకోనున్నాడు. మంగళవారం అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో మూడిళ్లు దగ్ధం

- సుమారు రూ.30లక్షల ఆస్తి నష్టం
- ఆదుకోవాలంటున్న బాధితులు



ప్రమాదంలో కాలిపోయిన ఇల్లు, సామగ్రి



కోటాల్‌పల్లిలో దగ్ధమైన పశువుల కొట్టం

మోర్తాడ్: నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకుంటుంటే ఓ మూడు కుటుంబాలకు మాత్రం విషాదం మిగిల్చింది. మండల కేంద్రంలో సోమవారం షార్ట్ సర్క్యూట్ కారణంగా మూడు ఇళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. దీంతో భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. మండల కేంద్రంలోని అంబేద్కర్ వీధికి చెందిన కాసర్ల ప్రసాద్, కాసర్ల అశోక్, కాసర్ల అనంత్‌రావుకు చెందిన మూడు ఇళ్లు అగ్నికి ఆహుతయ్యాయి. ఆర్మూర్ నుంచి అగ్నిమాపక వాహనం వచ్చి మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినా భారీ నష్టం వాటిల్లింది. కాసర్ల ప్రసాద్ ఉపాధి కోసం గల్ఫ్‌లో పని చేస్తున్నాడు. చేసిన అప్పులు తీర్చడం కోసం ఆదివారం రూ.1.50 లక్ష నగదును ఇంటికి పంపించాడు. ఒకటి రెండు రోజుల తరువాత అప్పు తీర్చుదామని కుటుంబ సభ్యులు భావించగా అంతలోనే అగ్ని ప్రమాదం సంభవించి నగదు మొత్తం మంటల్లో బూడిద అయ్యింది. నగదుతో పాటు ఇంట్లో దాచిన మూడు తులాల బంగారం కూడా కాలిపోయింది. అలాగే మిగతా బాధితుల ఇళ్లలో దుస్తులు, బెడ్‌లు ఆహార పదార్థాలు పూర్తిగా కాలిపోయాయి. ఈ అగ్ని ప్రమాదంతో దాదాపు రూ.30 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు స్థానికులు అంచనా వేస్తున్నారు.

ప్రమాదవశాత్తు మూడు పశువుల కొట్టాలు..

కామారెడ్డి రూరల్: మండలంలోని కోటాల్‌పల్లిలో ప్రమాదవశాత్తు మూడు పశువుల కొట్టాలు దగ్ధమైనట్లు గ్రామస్తులు తెలిపారు. దొన్కంటి రాములు, దొన్కంటి సత్తయ్య, దొన్కంటి రాజయ్యకు చెందిన పశువుల కొట్టాలు పూర్తిగా కాలిపోయినట్లు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు తెలియలేదన్నారు. సంఘటన స్థలానికి వీఆర్వో బాలయ్య చేరుకుని పంచనామ చేశారు. రూ.లక్ష ఆస్తి నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు. ప్రభుత్వపరంగా పరిహారం అందించేందుకు నివేదిస్తామని వీఆర్వో తెలిపారు.

కారు, బైక్ ఢీ: ఒకరి మృతి

DEATH



గాయపడిన మైసయ్య

పిట్లం(జుక్కల్): మండల కేంద్రం నుంచి బాన్సువాడ రహదారిపై సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. దీనిలో ఒకరు మృతి చెందగా ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పెద్దకొడప్‌గల్‌కు చెందిన భజన్‌లాల్(45) తన కుమారుడు దేవిసింగ్‌లు కలిసి బాన్సువాడ వైపు వెళ్తుండగా బాన్సువాడ నుంచి వస్తున్న కారు ఢీకొట్టింది. దీంతో భజన్‌లాల్ అక్కడికక్కడే మృతి చెందారు. తన కుమారుడు దేవిసింగ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. కారు బైక్ ఢీకొట్టగా అదే రహదారిపై వెళ్తున్న ఆటోకు వెళ్లి బైక్ తగలడంతో ఆటోలో ప్రయాణిస్తున్న రాంపూర్‌కు చెందిన మైసయ్య కాలు, చేతులకు తగలి తీవ్ర గాయాలయ్యాయి. కారు డ్రైవర్ నస్రుల్లాబాద్‌కు చెందిన శ్రీనివాస్‌కు పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు ఎస్‌ఐ అంతిరెడ్డి అన్నారు.

బహ్రెయిన్‌లో ఘన్‌పూర్(ఎం) వాసి..



మోహన్‌గౌడ్ (ఫైల్)

మాచారెడ్డి: మండలంలోని ఘన్‌పూర్(ఎం) గ్రామానికి చెందిన ఓ యువకుడు బహ్రెయిన్‌లో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామానికి చెందిన బుర్ర మోహన్‌గౌడ్ బతుకు దెరువు కోసం గల్ఫ్ వెళ్లాడు. అక్కడ పక్షవాతం రావడంతో ఐదు నెలల కింద సొంతూరుకు వచ్చాడు. ఇక్కడ చికిత్స నిర్వహించిన అనంతరం నెల క్రితం మళ్లీ బహ్రెయిన్‌కు వెళ్లాడు. ఆదివారం సాయంత్రం విధి నిర్వహణలో భాగంగా పనులు చేయిస్తూ అకస్మాత్తుగా కిందపడి తీవ్రగాయాలపాలయ్యాడు. దీంతో ఆయన సహచరులు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాత్రి మృతిచెందినట్లు గ్రామస్తులు వివరించారు. మృతుడికి భార్య కళావతి, తల్లి భూమవ్వ, ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. మోహన్‌గౌడ్ మృతదేహాన్ని ప్రభుత్వం స్వదేశానికి తెప్పించాలని గ్రామసర్పంచ్ సుదర్శన్‌గౌడ్, ఉపసర్పంచ్ హంజీనాయక్, ఎంపీటీసీ ఎడపల్లి శ్రీనివాస్ కోరారు.

మూర్ఛవ్యాధితో కాలువలో పడి ఒకరు..

నందిపేట(ఆర్మూర్): మండలంలోని బజార్‌కొత్తూర్‌కు చెందిన కుంటాల గోపి(46) మూర్ఛవ్యాధితో ప్రమాదవశాత్తు కాలువలో పడి మృ తి చెందాడు. ఎస్‌ఐ సంతోష్ కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మృతుడు కుంటాల గో పి సోమవారం ఉదయం బట్టలు ఉతకడానికి గ్రామ సమీపంలోని నిజాంసాగర్ కాలువకు వె ళ్లాడు. అటుగా వెళ్తున్న అదే గ్రామానికి చెందిన పోతురాజు అనే వ్యక్తికి కుం టాల గోపి నీటిలో బోల్తా పడినట్లు కనిపించాడు. వెంటనే అతడి కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. వారు వచ్చి చూడగా అప్పటికే మృతిచెంది ఉన్నాడు. కాగా కుంటాల గోపికి మూర్ఛవ్యాధి ఉందని ప్రమాదవశాత్తు నీటిలో పడి చనిపోయాడని మృతుడి భార్య గంగామణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మరొకరు..



గంగారాం మృతదేహం

బీర్కూర్: మండల కేంద్రంలోని డాగ్‌బంగ్లా సమీపంలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో నస్రుల్లాబాద్ మండలం సంగెం గ్రామానికి చెందిన బేగరి గంగారాం(47) అనే వ్యక్తి మృతి చెందాడు. బీర్కూర్ ఎస్‌ఐ సంపత్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బేగరి గంగారాం సంగెం నుంచి బీర్కూర్‌లోని తన బంధువుల ఇంటికి బైకుపై వస్తుండగా, దామరంచలో వ్యవసాయ పనులు ముగించుకుని వస్తున్న తిమ్మాపూర్‌కు చెందిన ట్రాక్టర్ ట్రాలీకి తగిలి పడిపోయాడు. ప్రమాదంలో బేగరి గంగారాం తలకు బలమైన గాయమై పుర్రె పగలడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. పంచనామా చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య అనురాధ, దత్త పుత్రుడు ఉన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

వాతావరణం

ఉత్తర, వాయవ్య, తూర్పు రాష్ట్రాల్లో భారీ దట్టమైన పొగమంచు కురుసే అవకాశం ఉంది. ఈశాన్య రాష్ట్రాల్లో తేలికపాటి నుంచి మోస్తరుగా వర్షం పడుతుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. పంజబ్, హరియాణా, తూర్పు రాజస్తాన్‌లలో ఈదురు గాలులు వీస్తాయి.

గుంటూరు / నిజామాబాద్ వాతావరణం

గరిష్ఠం | కనిష్ఠం

31.8/13.8°

31.4/14.4

జాతీయం

నగరం	గరిష్ఠ	కనిష్ఠ
ఢిల్లీ	20.2	05.7
కోల్‌కతా	24.6	15.3
బెంగళూరు	28.9	16.6
ముంబై	30.2	15.5
చెన్నై	30.2	22.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
అనంతపురం	34.0/18.6	వరంగల్	31.2/15.0
ఒంగోలు	33.1/22.0	మెదక్	30.8/11.8
నెల్లూరు	32.4/22.5	చిత్తూరు	30.4/19.4
కర్నూలు	32.1/20.1	తిరుపతి	30.4/19.4
గుంటూరు	31.8/13.8	ఏలూరు	29.7/22.1
ఖమ్మం	31.8/13.8	రాజమండ్రి	29.7/22.1
హైదరాబాద్	31.5/14.9	తాడేపల్లిగూడెం	29.7/22.1
రంగారెడ్డి	31.5/14.9	కాకినాడ	29.4/22.4
నిజామాబాద్	31.4/14.4	ఆదిలాబాద్	29.4/06.6
మహబూబ్‌నగర్	31.3/17.6	విశాఖపట్నం	29.0/22.6
కరీంనగర్	31.3/13.8	నల్లగొండ	28.8/14.0
విజయవాడ	31.2/20.4	శ్రీకాకుళం	27.5/18.8
కడప	31.2/17.0	విజయనగరం	27.5/18.8

బుల్లితెర


W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్ ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 యువత
మ.12.00 లక్ష్మీకళ్యాణం
మ.03.00 స్వయంకృషి
సా.06.00 నిన్నే ప్రేమిస్తా
రా.09.00 కుబేరులు




మూవీస్ నౌ
ఉ.08.55 ఫైనల్ డెస్టినేషన్ 3
ఉ.10.45 ద అవెంజర్స్
మ.03.40 ఎంటర్ ద డ్రాగన్
సా.05.25 రాత్ ఆఫ్ ద టైటన్స్
రా.09.00 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్



హెచ్‌బీవో
ఉ.07.54 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.11.52 300
సా.04.08 కుంగ్‌ఫు పాండా 2
సా.05.46 వార్ డాగ్స్
రా.07.44 ద డిక్టేటర్



స్టార్ మూవీస్
ఉ.06.27 చైనీస్ జోడియాక్
ఉ.08.45 బేబీస్ డే ఔట్
సా.05.56 స్పైడర్ మ్యాన్ 3
రా.09.00 టామ్ యమ్ గూంగ్ 2
రా.11.11 ద డే ఆఫ్టర్ టుమారో



మా మూవీస్
ఉ.09.00 ఆహా
మ.12.00 పెళ్లిసందడి
మ.03.00 గౌరవం
సా.06.00 చూడాలనివుంది
రా.09.00 రంగం



జీ సినిమా
ఉ.04.45 మౌసమ్
ఉ.07.54 మస్తీ ఎక్స్‌ప్రెస్
మ.12.02 ఎన్‌కౌంటర్ శంకర్
మ.02.45 బర్సాత్
సా.05.43 వెల్కమ్

జిల్లా అధికారుల పేర్లు, ఫోన్ నెంబర్లు — నిజామాబాద్

శాఖ పేరు	అధికారి పేరు		ఫోన్ నెంబర్
జిల్లా రెవెన్యూ కార్యాలయం	రమేష్	(డీఆర్వో)	9491036911
జిల్లా వైద్య ఆరోగ్య శాఖ	వెంకట్	(డీఎంఅండ్‌హెచ్)	9849902469
జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ	వెంకటేశ్వర్లు	(డీఆర్‌డీ)	7095510001
గృహ నిర్మాణ శాఖ	చైతన్య కుమార్	(పీడీ)	7799721162
మహిళా, శిశు సంక్షేమ శాఖ	స్రవంతి	(పీడీ)	9440814550
జాతీయ బాల కార్మిక నిర్మూలన సంస్థ	సుధాకర్	(పీడీ)	8790144111
జిల్లా బాలల సంరక్షణ విభాగం	చైతన్య కుమార్	(డీసీపీఓ)	8332984789
జిల్లా కార్మిక శాఖ	చతుర్వేది	(డీసీఎల్)	9492555343
ఎస్సీ సంక్షేమ శాఖ	మోహన్‌రెడ్డి	(డీఎస్‌డబ్ల్యూఓ)	9849903697
బీసీ, ఎస్టీ సంక్షేమ శాఖ	విమలాదేవీ	(డీబీసీడబ్ల్యూఓ)	9492207072
జిల్లా ట్రెజరీ శాఖ	సదాశివ్	(డీడీ)	7995569780
జిల్లా పౌరసరఫరాల శాఖ	కృష్ణ ప్రసాద్	(డీఎస్‌ఓ)	8008301506
పౌర సరఫరాల కార్పొరేషన్	హరికృష్ణ	(డీఎం)	7995050768
ఎస్సీ కార్పొరేషన్	రమేష్	(ఈడీ)	7989780801
జిల్లా పరిషత్	గోవింద్	(సీఈఓ)	9849900106
జిల్లా విద్య శాఖ	రాజేష్	(డీఈఓ)	79950 87611
జిల్లా పంచాయతీ శాఖ	కృష్ణమూర్తి	(డీపీఓ)	9849900112
ఇరిగేషన్ శాఖ	గంగాధర్	(ఎస్ఈ)	9701375980
ముఖ్య ప్రాణాళిక శాఖ	రాములు	(సీపీఓ)	9849901395
పశుసంవర్ధక శాఖ	ఎల్లన్న	(జేడీ)	9989997573
ఉద్యాన శాఖ	సునంద రాణి	(డీడీ)	8374449878
జిల్లా మార్కెటింగ్ శాఖ	రియాజ్		7330733145
మైనింగ్ శాఖ	సత్యనారాయణ	(ఏడీ)	9440817741
జిల్లా మత్స్య శాఖ	మహిపాల్	(ఎఫ్‌డీఓ)	9440814759
మిషన్ భగీరథ శాఖ	చక్రవర్తి	(ఎస్ఈ)	9100122211
గ్రామీణ నీటి సరఫరా శాఖ	శ్రీనివాస్ రెడ్డి	(ఎస్ఈ)	9100122209
పంచాయత్ రాజ్ శాఖ	ప్రేమ్ కుమార్	(ఎస్ఈ)	9949992188
జిల్లా వ్యవసాయ శాఖ	వాజీద్ హుస్సేన్	(డీఏఓ)	7288894567
విద్యుత్ శాఖ	ప్రభాకర్	(ఎస్ఈ)	9440811579
ఆర్‌టీసీ	కె.ఎస్. ఖాన్	(ఆర్ఎం)	9959226011
జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం	రమేష్	(రిజిస్ట్రార్)	9908195526
జిల్లా క్రీడల శాఖ	ముత్తెన్న	(డీఎస్‌డీఓ)	9701177144
ల్యాండ్ అండ్ సర్వే శాఖ	కిషన్‌రావు	(ఏడీ)	9440370094
జిల్లా మలేరియా శాఖ	వెంకట్		9849902469
ఫారెస్టు శాఖ	ప్రసాద్	(డీఎఫ్‌ఓ)	9440810117
జిల్లా అగ్నిమాపక శాఖ	మధుసూదన్	(డీఎఫ్‌ఓ)	9949991082
రాజీవ్ విద్యా మిషన్	రాజేష్	(పీఓ)	9849909118
జిల్లా ఇంటర్ విద్య శాఖ	ఒడ్డెన్న	(ఆర్‌ఐఓ)	9848309005
రోడ్లు,భవనాల శాఖ	మధుసూదన్ రెడ్డి	(ఎస్ఈ)	9440818037
ఎక్సైజ్ శాఖ	గంగారాం	(సూపరింటెండెంట్)	9440902726
జిల్లా పౌర సంబంధాల శాఖ	మూర్తుజా	(డీడీఆర్ఓ)	9490140565
ఈ-డిస్ట్రిక్ మేనేజర్	కార్తీక్		9542416343
మీ- సేవల అధికారి	రమణిరెడ్డి		9848959595
మైనారిటీ సంక్షేమ శాఖ	కిషన్	(ఈడీ)	8331043661
యువజన సంక్షేమ శాఖ	ముత్తెన్న		9701177144
సైనిక సంక్షేమ శాఖ	శ్రీనివాస్		9133355851
నెహ్రూ యువ కేంద్రం	రాంచందర్‌రావు		9440743710
జిల్లా పరిశ్రమల శాఖ	శాంతి కుమార్	(జీఎం)	9133105666

తిరుమల సమాచారం

తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 19 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు

మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధన



బాసర ఆలయ సమాచారం

బాసర : అన్నదానం రోజు 12.30 గంటలకు ప్రారంభం

శ్రీసరస్వతీ అమ్మవారి ఆలయంలో నిత్యపూజలు..

దర్శన వేళలు

ఉదయం : 04.00 దేవాలయం తెరుచుట, 07.30 గం॥ వరకు శ్రీ అమ్మవారి అభిషేకం, అలంకరణ, హారతి, ప్రసాదాల వితరణ 07.30–12.30గం వరకు సర్వదర్శనం

మధ్యాహ్నం: 12గం॥–12.30 గ॥ వరకు నివేదన హారతి, 12.30 నుండి 2 వరకు ద్వారబంధనం, 2 గంటల నుంచి 6 గంటల వరకు సర్వదర్శన, ఇతర పూజలు

సాయంత్రం : 6.30నుంచి ప్రదోషపూజ, 10.30 గంటలకు మహా– హారతి తీర్థప్రసాదం, ద్వారబంధనం, ఇతర పూజలు


అమ్మవారి ఆలయంలో ముఖ్య పండుగలు

శ్రీవ్యాసపౌర్ణమి–దసరా నవరాత్రోత్సవాలు

శ్రీ వసంత పంచమి – మహాశివరాత్రి

ఫోన్ నంబర్లు ....


గదుల కొరకు	08752–255503
ఈవో కార్యాలయం	255550
కార్యనిర్వహణాధికారి	255903
రైల్వేస్టేషన్	255504
పోలీస్ స్టేషన్	255120
వైశ్యసత్రం	255521
బ్రాహ్మణ సత్రం	255522



భవిష్యం

మేషం: రహస్య విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఆర్థిక ప్రగతి. కొన్ని సమస్యలు తీరతాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు హోదాలు.

వృషభం: పనుల్లో స్వల్ప ఆటంకాలు. వృథా ఖర్చులు. కుటుంబసభ్యులతో మాట పట్టింపులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు.



మిథునం: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆశ్చర్యకరమైన విషయాలు తెలుస్తాయి. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు చిక్కుల నుంచి విముక్తి.

కర్కాటకం: శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. మిత్రులతో కలహాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఊహించని మార్పులు.

సింహం: కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. విందువినోదాలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కన్య: ఆర్థిక లావాదేవీలు సంతృప్తినిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. భూ వివాదాలు పరిష్కారం. సంఘంలో గౌరవం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

తుల: వ్యవహారాలలో అవాంతరాలు. వ్యయప్రయాసలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ కలిగించవచ్చు.

వృశ్చికం: అనుకోని ప్రయాణాలు. కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక పరిస్థితి అంతగా అనుకూలించదు. వ్యాపారాలలో లాభాలు సామాన్యమే. ఉద్యోగులకు పనిభారం.

ధనుస్సు: నూతన వ్యక్తులు పరిచయం. శుభవార్తలు అందుకుంటారు. ఆర్థికాభివృద్ధి. ముఖ్య నిర్ణయాలు. కార్యజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో కొత్త ఆశలు.

మకరం: రుణ ఒత్తిడులు తొలగుతాయి. ఆప్తుల సలహాలు స్వీకరిస్తారు. భూములు, వాహనాలు కొంటారు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితి.

కుంభం: వ్యవహారాలు ముందుకు సాగవు. ఆర్థిక ఇబ్బందులు. మిత్రులు, కుటుంబ సభ్యులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు.

మీనం: వ్యయప్రయాసలు. బంధు వర్గంతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు

హలో సాక్షి..
కామారెడ్డి : 95539 55625, కామారెడ్డి అర్బన్ : 9397322008, కామారెడ్డి క్రైం : 9494260200 కామారెడ్డి రూరల్ : 94402 16130, భిక్కనూరు : 97053 46558, దోమకొండ : 97053 46559, మాచారెడ్డి : 97053 46555

సాక్షి కామారెడ్డి
మంగళవారం | జనవరి | 2 | 2018



కొత్త ఏడాదిలో కోటి ఆశలతో..



భిక్కనూరులో యువకుల సంబరాలు



సరస్వతి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



సిద్ధరామేశ్వరాలయంలో..



రాజంపేటలోని సాయిబాబా ఆలయంలో..



మాచారెడ్డి నృసింహుని ఆలయంలో క్యూలైన్లో భక్తులు..



రాజేంపేట పీఎస్‌లో కేక్ కట్ చేస్తున్న సీఐ

ఆలయాల్లో ప్రత్యేకపూజలు

- కిటకిటలాడిన ఆలయాలు
- మద్యం దుకాణాలు బిజీబిజీ

భిక్కనూరు: మండల కేంద్రంతో పాటు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం రాత్రి నుంచి సోమవారం వేకువజాము వరకు ప్రజలు ఆంగ్ల సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకొన్నారు.

రాజంపేటలో..

రాజంపేట: మండలంలోని పోలీస్‌స్టేషన్‌లో నూతన సంవత్సర వేడుకలు సీఐ కోటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. సీఐ కోటేశ్వర్‌రావు కేక్ కట్ చేసి సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దోమకొండ ఎస్సై నరేష్, భిక్కనూరు ఎస్సై రాజుగౌడ్, బీబీపేట ఎస్సై శోభన్ బాబు, రామారెడ్డి ఎస్సై వినయ్, పోలీసు సిబ్బంది సాయిలు, శ్రీనివాస్, జ్యోతి పాల్గొన్నారు. కొత్త ఏడాది ప్రారంభాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో స్థానిక ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. భక్తులు ఉదయం నుంచే ఆలయాలకు పోటెత్తారు. స్థానిక సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపి బాబా ఆశీస్సులు పొందారు.

కిటకిటలాడిన సిద్ధరామేశ్వరాలయం

భిక్కనూరు: సిద్ధరామేశ్వరాలయం ఆంగ్ల నూతన సంవత్సరం మొదటి రోజు సోమవారం భక్తులతో కిటకిటలాడింది. స్వామివారిని దర్శించుకోవడానికి రెండు గంటల పాటు సమయం పట్టింది. వేదబ్రాహ్మణులు సిద్ధగిరిశర్మ, రామగిరిశర్మ, రాజేశ్వరశర్మల ఆధ్వర్యంలో భక్తులకు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

మాచారెడ్డిలో..

మాచారెడ్డి: మండలంలోని చుక్కాపూర్ లక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఆలయ కార్యనిర్వాహణాధికారి ప్రభు, అర్చకులు శ్రీనివాసచార్యులు, నర్సింహాచార్యులు, పరంధామ చార్యులు, సంజీవచార్యులు,లక్ష్మణ్, సంతోష్ ఉన్నారు.

కామారెడ్డి మండలంలో..

కామారెడ్డి రూరల్: కామారెడ్డి మండలంలోని ఆయా గ్రామాల్లో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆలయాల్లో భక్తులు పోటెత్తారు. మండలంలోని అడ్లూర్‌లోని సరస్వతి ఆలయం, దేవునిపల్లిలోని శివాలయం, లింగాయిపల్లి హనుమాన్ ఆలయం, ఉగ్రవాయిలో ప్రేమసాయి మందిరంలో భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రభుత్వవిప్ స్వగృహంలో వేడుకలు

సాక్షి, కామారెడ్డి: ప్రభుత్వవిప్ గంప గోవర్ధన్ స్వగృహంలో సోమవారం ఉదయం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కామారెడ్డి డీఎస్పీ ప్రసన్న ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విప్ కేక్ కట్ చేసి పోలీసు అధికారులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న, సీఐలు శ్రీధర్‌కుమార్, భిక్షపతి, కోటేశ్వర్‌రావ్, ఎస్సైలు, రవీందర్, యాదగిరిగౌడ్, మాజిద్, కృష్ణమూర్తి, శోభన్‌బాబు, నరేందర్, వినయ్, రవిగౌడ్ పాల్గొన్నారు. సోమవారం ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. సీఐ ఫణీందర్‌రెడ్డి తదితరులున్నారు.

దోమకొండలో..

దోమకొండ: మండల ప్రజాప్రతినిధులు ప్రభుత్వవిప్ గంపగోవర్ధన్‌కు ఆయన స్వగృహంలో శుభాకాంక్షలు తెలిపారు. జెడ్పీటీసీ మధుసూదన్‌రావు, సర్పంచ్‌లు దీకొండ శారద, గాడిలింగం, వెంకటిగౌడ్, మండలి వెంకటేశ్, శ్రీనివాస్, మనోహర్‌రెడ్డి, శంకర్‌గౌడ్ ఉన్నారు.

కామారెడ్డి రూరల్ నుంచి..

కామారెడ్డి రూరల్: కామారెడ్డి ఎంపీపీ లద్దూరి మంగమ్మ లక్ష్మీపతియాదవ్ సోమవారం ప్రభుత్వవిప్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

మాచారెడ్డి నుంచి..

మాచారెడ్డి: మండల టీఆర్‌ఎస్ నేతలు ప్రభుత్వవిప్ కు శుభాకాంక్షలు తెలిపారు. రైతు సమన్వయ కమిటీ చైర్మన్ బూక్య నర్సింలు, మండలశాఖ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, లక్ష్మీనర్సింహాస్వామి ఆలయ చైర్మన్ రాంరెడ్డి, హంజీనాయక్, రమేశ్‌నాయక్, హేమ్లానాయక్ ఉన్నారు.

ప్రభుత్వవిప్‌కు శుభాకాంక్షలు

భిక్కనూరు: ప్రభుత్వవిప్ గంపగోవర్ధన్‌కు భిక్కనూరు మండల నేతలు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ తొగరి సుదర్శన్, టీఆర్‌ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు వంగేటి దుర్గారెడ్డి, నేతలు మధుసుదన్‌రెడ్డి, బల్‌రాం, సాయిలు, మురళి తదితరులు పాల్గొన్నారు.



కామారెడ్డిటౌన్: పట్టణంలోని రాజీవ్‌పార్క్‌లో పిల్లల ఆట పరికరాలు పూర్తిగా చెడిపోయాయి. అహ్లాదం కోసం ప్రతీ ఆదివారం పిల్లలు పార్క్‌లో ఆడుకోవడానికి వస్తుంటారు. ఆట పరికరా లు చెడిపోవడంతో నిరాశ చెందుతున్నారు. మున్సిపల్ అధికారులు ఆట పరికరాలకు మరమత్తులు చేయించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 94942 60200

న్యూస్ బాక్స్

లైన్‌మన్లకు సన్మానం



భిక్కనూరు: మండలంలోని ర్యాగట్లపల్లిలో ట్రాన్స్‌కో ఏఎల్ఎంగా పనిచేసిన సిద్ధాగౌడ్ పదోన్నతిపై కామారెడ్డికి బదిలీ అయ్యారు. అలాగే కాచాపూర్‌లో ఏఎల్ఎంగా పనిచేస్తున్న జీనీష్ ప్రదోన్నతిపై గర్గుల్‌కు బదిలీపై వెళ్లాడు. వీరికి సోమవారం భిక్కనూరు విద్యుత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఏఈలు భూమయ్య, వెంకటస్వామి, లైన్ ఇన్స్‌పెక్టర్ బాల్‌రాజ్‌గౌడ్, సిబ్బంది, నాగరాజు, ఎల్లయ్య, సురేష్‌లు పాల్గొన్నారు.

జెడ్పీటీసీ సభ్యుడికి..



భిక్కనూరు: దక్షిణకాశీగా పేరొందిన సిద్ధరామేశ్వరాలయ అభివృద్ధికి దోమకొండ జడ్పీటీసీ సభ్యుడు గండ్ర మధుసుదన్ రావు రూ.51,116 అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబీకులను ఆలయ కమిటీ తరపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సింహారెడ్డి, సదాశివమహంత్, ఆలయ కమిటీ ప్రతినిధులు, లింబాద్రి, మహిపాల్‌రెడ్డి, నాగభూషణం, సిద్ధాగౌడ్, సుదర్శన్, ఈవో బూర్ల ప్రభు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వవిప్‌కు సన్మానం



రాజంపేట: మండలంలోని గౌడసంఘం కమ్యూనిటి హాలు నిర్మాణ పనులకు రూ.2 లక్షలు మంజూరు చేసినందుకుగాను రాజంపేట మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వవిప్ గంపగోవర్ధన్‌కు ప్రత్యేకంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు ఈశ్వర్‌గౌడ్, తిరుపతిగౌడ్, బొర్రా రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

ఘనంగా విజయ్‌దివస్



మాచారెడ్డి: మండల కేంద్రంతో పాటు మాచారెడ్డి చౌరస్తాలో సోమవారం అంబేద్కర్ యువజనసంఘం, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం, బహుజనసేన ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా విజయ్‌దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు రాంచంద్రం మాట్లాడారు. అంబేద్కర్ యువజన సంఘం, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం, బహుజన సేన నేతలు నర్సింలు, రవి, రాజేందర్, అస్లాం, దేవరాజు, రవీందర్ ఉన్నారు.

ఉత్తమ కళాకారులకు ఓయూలో అవార్డు

ఆర్మూర్: పట్టణానికి చెందిన నృత్య కళాకారిణులు శికారి తేజశ్రీ, గుజరాతి స్వాతి ఉత్తమ నాట్య కళాకారిణులుగా అవార్డులను కైవసం చేసుకున్నట్లు వారి కుటుంబ సభ్యులు సోమవారం తెలిపారు. హైదరాబాద్‌లోని ఓయూ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో ఆదివారం రాత్రి అంతర్జాతీయ సదస్సును నిర్వహించారన్నారు. ఈ సదస్సులో భాగంగా నిర్వహించిన ఇండియన్, క్లాసికల్ డాన్స్, పాప్ డాన్స్, పంజాబి డాన్స్‌లలో సుమారు 40 మంది కళాకారులు తమ ప్రదర్శననిచ్చారన్నారు. క్లాసికల్ డాన్స్ విభాగంలో ఆర్మూర్‌కు చెందిన వీరిద్దరు ఉత్తమ నృత్య కళాకారిణిలుగా అవార్డులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందుకున్నారన్నారు. చిన్నారులు అవార్డులు సాధించడంపై ఆర్మూర్ సిటిజన్ ఫోరం కోఆర్డినేటర్ నివేదన్ గుజరాతి, గంగామోహన్, డీజే శివదాస్, డీజే వికాస్, సాయినంద్, దొండి తేజశ్రీ హర్షం వ్యక్తం చేసారు.



కళాకారిణులకు అవార్డు అందజేస్తున్న అతిథులు

జాతీయస్థాయికి ఎంపికైన స్విమ్మింగ్ క్రీడాకారులు

నిజామాబాద్‌స్పోర్ట్స్(నిజామాబాద్‌అర్బన్): గత డిసెంబర్‌లో హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ టోర్నీలో ఇందూరు జిల్లా క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ చూపి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులను జిల్లా యువజన క్రీడల అధికారి ముత్తన్న అభినందించారు. ఇందులో స్విమ్మింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గడిల రాములు, కార్యదర్శి మహిపాల్‌రెడ్డి ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు. ఎంపికైనవారిలో అమూల్య, స్వాతికిఅయామిన్, శ్వేత, శ్రావ్య, అక్షర, అమూల్య ఉన్నారు.



ఎంపికైన క్రీడాకారులతో క్రీడల అధికారి ముత్తన్న

క్రికెట్ జట్టు కిట్ల పంపిణీ

ఖేల్

కామారెడ్డి అర్బన్: హెచ్‌సీఏ జి.వెంకటస్వామి స్మారక తెలంగాణ టీ20 క్రికెట్ లీగ్ 2017–18 పోటీల్లో పాల్గొంటున్న కామారెడ్డి జిల్లా అండర్–28 క్రికెట్ టీం క్రీడాకారులకు జిల్లా టీం కోచ్ రామబోయిన రామకృష్ణ రూ.25 విలువ చేసే క్రికెట్ కిట్‌లను విరాళంగా అందజేశారు. ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్త మోజం అలీఖాన్‌లు కూడా పాల్గొన్నారు. గత 15 రోజులుగా క్రీడాకారులు సాధన చేస్తున్నారు. పోటీల్లో కామారెడ్డి, నిజామాబాద్ జట్లు తలపడుతుండగా తదుపరి సిద్దిపేట, మేడ్చల్ జిల్లాల టీంలతో తలపడుతాయని కోచ్ రామక్రిష్ణ పేర్కొన్నారు. టీంలో ఎంకే రియాజ్, నవీన్‌కుమార్, నితీన్, నవాజ్, లక్ష్మణ్, సాయివివేక్, మధు, మహేందర్, అబీబ్‌ఖాన్, నర్సింలు, ప్రశాంత్‌గౌడ్, అరవింద్‌రెడ్డి, బబ్లు, సాయి తదితరులు ఉన్నారు.



క్రీడాకారులకు కిట్లను అందిస్తున్న హెచ్‌సీఏ సభ్యులు

జాతీయస్థాయి కబడ్డీ రిఫరీగా చంద్రశేఖర్

నిజామాబాద్‌స్పోర్ట్స్(నిజామాబాద్‌అర్బన్):

హైదరాబాద్‌లో ఈనెల ఒకటి నుంచి 5 వరకు జరుగనున్న 65వ సీనియర్ జాతీయస్థాయి కబడ్డీ చాంపియన్‌షిప్‌కు రిఫరీగా పీడీ చంద్రశేఖర్ వ్యవహరించనున్నారు. ముప్కాల్ జిల్లా పరిషత్ పీడీగా ఆయన విధులు నిర్వహిస్తున్నారు. గతంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నీలకు సైతం రిఫరీగా వెళ్లారు.



యువతి అదృశ్యం

MISSING

పెర్కిట్(ఆర్మూర్): మండలంలోని గోవింద్‌పేట్ గ్రామానికి చెందిన జోగు మౌనిక పదిహేను రోజులుగా కనపడడం లేదని తండ్రి కృష్ణ సోమవారం సాయంత్రం ఫిర్యాదు చేసినట్లు ఎస్‌హెచ్‌వో సీతారాం తెలిపారు. గత నెల 15న మౌనిక నందిపేట మండలం వెల్మల్‌లో ఉన్న సోదరి దగ్గరకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయలు దేరినట్లు తండ్రి పోలీసులకు తెలిపారు. కాగా వెల్మల్‌కు వెళ్లలేదని పెద్ద కూతురి ద్వారా తెలుసుకున్న కుటుంబ సభ్యులు అన్ని చోట్ల మౌనిక ఆచూకీ కోసం వెతికి చివరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

జలాల్‌పూర్‌కు చెందిన వివాహిత..

వర్ని(బాన్సువాడ): మండలంలోని జలాల్‌పూర్‌కు చెందిన సునీత అనే వివాహిత అదృశ్యమైనట్టు ఎస్‌ఐ చంద్రశేఖర్ తెలిపారు. శనివారం ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి రాలేదన్నారు. వివిధ ప్రాంతాల్లో గాలించినా ఆచూకీ లభించనందున ఆమె భర్త సాయిలు సోమవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ పేర్కొన్నారు.

నగరానికి చెందిన బాలిక..

నిజామాబాద్ క్రైం(నిజామాబాద్‌అర్బన్): నగరంలోని గౌతంనగర్‌కు చెందిన ఓ బాలిక అదృశ్యమైనట్లు సోమవారం ఎస్‌ఐ కృష్ణ తెలిపారు. గౌతంనగర్‌కు చెందిన బండారి వీణ దుబ్బా ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. గత నెల డిసెంబర్ 29న పాఠశాలకు వెళ్లి తిరిగి వచ్చింది. రాత్రి 7.30 గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లిపోయింది. ఇప్పటికీ వీణ ఇంటికి రాకపోవడంతో అప్పటి నుంచి కుటుంబ సభ్యులు ఆమె కోసం పలు ప్రాంతాలలో వెతికారు. బాలిక ఆచూకీ లభ్యం కాకపోవటంతో సోమవారం పోలీసులకు తండ్రి గణేష్ ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఓపెన్ ఎస్సెస్సీ, ఇంటర్ దరఖాస్తుకు 13 చివరి తేదీ

సుభాష్‌నగర్(నిజామాబాద్ అర్బన్): తెలంగాణ స్టేట్ ఓపెన్ స్కూల్ ద్వారా నిర్వహిస్తున్న ఓపెన్ ఎస్సెస్సీ, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకునేందుకు జనవరి 13 చివరి తేదీ అని వివేకానంద ఎన్‌ఐవోఎస్ ఓపెన్ స్కూల్ కేంద్రం కోఆర్డినేటర్ కె. బసంతి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎస్సెస్సీ ప్రవేశానికి టీసీ, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, ఫొటోలు కావాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఒకే ఏడాదిలో ఇంటర్ పూర్తి చేయవచ్చని తెలిపారు. ఇంటర్‌లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీ కోర్సుల్లో చేరవచ్చని సూచించారు. ఎన్‌ఐవోఎస్ దూర విద్య ద్వారా డీఎడ్, బీఎడ్‌కు కూడా అవకాశం ఉందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు, అంగన్‌వాడీ టీచర్లు, సా క్షర భారత్ కోఆర్డినేటర్లు, మెడికల్ సిబ్బంది, నర్సులు, ప్రభుత్వ, ప్రై వేటు ఉద్యోగులు, ఐకేపీ సిబ్బంది, టీచర్లు, పోలీస్ హోంగార్డులు, నా ల్గో తరగతి ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు సెల్ నంబర్లు 7396538600, 7013462677లో సంప్రదించాలని ఆమె కోరారు.

రేపు ఉమ్మడి జిల్లాల వెయిట్‌లిఫ్టింగ్ ఎంపికలు

నిజామాబాద్‌స్పోర్ట్స్(నిజామాబాద్‌అర్బన్): నిజామాబాద్, కామారెడ్డి(ఉమ్మడి) సంబంధించి వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 3న సబ్‌జూనియర్, యూత్ విభాగంలో బాలబాలికలకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు సాయిలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్‌లో గల స్ట్రాంగ్ జిమ్‌లో ఎంపికలు ఉంటాయన్నారు. క్రీడాకారులందరు హాజరుకావలన్నారు. ఇందులో ఎంపికైనవారిని ఈనెల 6 నుంచి 8 వరకు పెద్దపల్లిలో జరుగనున్న రాష్ట్రస్థాయి టోర్నీకి పంపిస్తామని తెలిపారు.

విద్యార్థిని కిడ్నాప్‌నకు విఫల యత్నం!

బాన్సువాడ: పట్టణంలోని తాడ్కోల్ రోడ్డుపై సోమవారం ఓ విద్యార్థిని కిడ్నాప్ చేసేందుకు ముఠా యత్నించింది. ఆ విద్యార్థిని వారి బారి నుంచి తప్పించుకొని పాఠశాలకు చేరింది. స్థానిక కాకతీయ స్కూల్‌లో చదువుతున్న ఆ విద్యార్థిని, సోమవారం డ్యాన్స్ క్లాస్ ఉండడంతో పాఠశాలకు వెళ్లింది. సాయంత్రం వేళ తన ఇంటికి తిరిగి వెళ్తుండగా, ఓ వాహనంలో వచ్చిన కొందరు యువకులు ఆ బాలికను కిడ్నాప్ చేసేందుకు యత్నించారు. అక్కడి నుంచి ఆ విద్యార్థిని చాకచక్యంగా తప్పుకొంది. ఈ విషయమై ఆ విద్యార్థిని పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ తాను పాఠశాల నుంచి వెళ్తుండగా, తాడ్కోల్ రోడ్డుపై ఓ వ్యాన్‌లో వచ్చిన యువకులు తన చేయి పట్టి వాహనంలో ఎక్కించేందుకు ప్రయత్నించినట్లు తెలిపింది. ఆ వ్యాన్‌లో అప్పటికే నలుగురు బాలికలు ఉన్నారని తెలిపింది. విద్యార్థిని ఫిర్యాదు మేరకు విచారణ జరుపుతున్నామని, ఆమె చెబుతున్న మాటల్లో వాస్తవం కనిపించడం లేదని సీఐ శేఖర్‌రెడ్డి తెలిపారు.

ఐదుగురిపై డ్రంకన్ డ్రైవ్ కేసు



నందిపేట(ఆర్మూర్): నూతన సంవత్సర స్వాగత వేడుకోలు సందర్భంగా రోడ్డు ప్రమాదాలు నివారించే క్రమంలో ఆదివారం రాత్రి స్థానిక పోలీసులు డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా మద్యం సేవించి వాహనం నడుపుతున్న ఐదుగురి వ్యక్తులపై డ్రంకన్ డ్రైవ్ కింద కేసులు నమోదు చేసినట్లు ఎస్‌ఐ సంతోష్ కుమార్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

రామారెడ్డి(ఎల్లారెడ్డి): మండలంలోని రెడ్డిపేట గ్రామానికి చెందిన రాజు అనే వ్యక్తికి ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలు అయ్యాయి. రామారెడ్డి గ్రామ శివారులో బైకుపై ప్రయాణిస్తున్న రాజు ఎదురుగా వస్తున్న ఆటోకు ఢీకొట్టడంతో ప్రమాదం జరిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

బయోమెట్రిక్ అంటే భయమే లేదు..

- ప్రభుత్వాసుపత్రుల్లో ఇష్టారాజ్యం..
- పీహెచ్‌సీ, సీహెచ్‌సీలోనూ అంతే..
- ఏరియా ఆసుపత్రుల్లో నామమాత్రం





రాజంపేట్‌లోని పీహెచ్‌సీ

కామారెడ్డిటౌన్(కామారెడ్డి) :

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులో వైద్యులు, వైద్యశాఖ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సమయపాలన పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని రోగులు ఆరోపిస్తున్నారు. వైద్యుల కోసం మండలాల్లోని పీహెచ్‌సీలలో గంటల తరబడి వైద్యుడి కోసం వేచిచూసిన సంఘటనలు ఉన్నాయి. ఇలాంటి చర్యలకు చెక్ పెట్టేందుకు జిల్లాల విభజనకు ముందు ఉన్నతాధికారులు మిని బయోమెట్రిక్ యంత్రాల ద్వారా ఆన్‌లైన్‌లో హాజరు తీసుకున్నారు. కేవలం 3 నెలలు మాత్రం జిల్లాలోని పీహెచ్‌సీలలో గతంలో అమలు చేశారు. జిల్లాల విభజన తర్వాత వాటికి మంగళం పాడారు.

పీహెచ్‌సీలలో ఘోరంగా..

జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో 19 పీహెచ్‌సీలు, రెండు యూఎఫ్‌డబ్ల్యూసీ, ఒకటి అర్బన్ పీహెచ్‌సీలు ఉన్నాయి. జిల్లాల విభజనకు ముందు ఫీల్డ్ స్టాఫ్‌కు మినహాయించి, వైద్యులు, అధికారులు, ఉద్యోగులకు ఆధార్ కార్డు ఆన్‌లింకప్ ద్వారా మిని బయోమెట్రిక్ వేలిముద్రల ద్వారా హాజరును తీసుకున్నారు. జిల్లాల విభజన తర్వాత ఇప్పుడి వరకు ఏ ఒక్క పీహెచ్‌సీలో బయోమెట్రిక్ అమలులో లేదు. ఆరోగ్యశాఖ సమీక్షలోనూ ఈ హాజరుపై చర్చలు జరిగాయి.

బయోమెట్రిక్ ఉంటేనే మెరుగు..

ఇప్పడికై జిల్లాలో పీహెచ్‌సీలలో వైద్య సేవలు అందటం లేదని, వైద్యులు సమయపాలన పాటించడం లేరని తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. వైద్యులతో పాటు, యూడీసీలు, ఫార్మసిస్టులు, హెచ్‌ఈవోలు, సూపర్‌వైజర్‌లు ఇలా ఎవరూ సమయపాలన పాటించడం లేరని తెలుస్తోంది. సబ్ సెంటర్, ఫీల్డ్‌స్టాఫ్ మాత్రం గ్రామాల్లో నేరుగా వెళ్లాల్సి ఉంటుంది కావున వారిని గతంలోనే బయోమెట్రిక్‌కు వేసులబా టు కల్పించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పూర్తి స్థాయిలో బయోమెట్రిక్ అమలైతే మాత్రం డుమ్మా డాక్టర్లకు చెక్‌పెట్టవచ్చు.

జిల్లాలో సిబ్బంది వివరాలివి..

జిల్లావ్యాప్తంగా ఆస్పత్రుల్లో 35మంది వైద్యులు, నాలుగు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అధికారులు ఏఎన్‌ఎంలు, ఇతర సిబ్బంది అంతా కలిపి 2000కు పైగా ఉన్నారు. జిల్లాలోని కామారెడ్డి, బాన్సువాడ ఏరియా ఆసుపత్రుల్లో బయోమెట్రిక్ యంత్రాలను వినియోగిస్తున్నారు. ఉదయం, మధ్యాహ్నం, రాత్రి ఇలా మూడు షిఫ్టింగ్‌లలో విధులు నిర్వహించే వైద్యులు, అధికారులు, స్టాఫ్‌నర్సులు, ఏఎన్‌ఎంలు, సిబ్బందికి బయోమెట్రిక్ ద్వారా హాజరును నమోదు చేస్తున్నారు. కానీ రెండు ఆస్పత్రుల్లో ఆన్‌లైన్ ద్వారా తీసుకోవడం లేదు. ఆన్‌లైన్‌లో నమోదు లేకపోవడంతో వీటిలో మార్పులు చేసే అవకాశాలు ఉన్నాయి.

ఎలాంటి ఆదేశాలు రాలేవు



పీహెచ్‌సీలలో బయోమెట్రిక్ అమలు చేయాలని కమీషనరేట్ నుంచి మాకు ఇంకా ఆదేశాలు రాలేదు. గతంలో ఆదార్‌లింకప్‌తో మిని బయోమెట్రిక్ వేలిముద్రలతో అమలు ఉండేది. ప్రస్తుతం జిల్లాలోని పీహెచ్‌సీలో ఈ విధానం అమలు కావడం లేదు. ఆదేశాలు, యంత్రాలు వస్తే అమలు చేస్తాం. బయోమెట్రిక్ ఉంటే వైద్యులు, సిబ్బంది ప్రతి ఒక్క సమయపాలన పాటిస్తారు. – డాక్టర్ మధుశ్రీ, డీఎంహెచ్‌వో

జిల్లాలో 30 యాక్ట్ అమలు

- సభలు, సమావేశాలకు అనుమతి తప్పనిసరి
- ఎస్పీ శ్వేత

కామారెడ్డి క్రైం(కామారెడ్డి): జనవరి 1 నుంచి 31వ తేదీవరకు జిల్లాలో 30 యాక్ట్ అమల్లో ఉంటుందని సోమవారం ఎస్పీ శ్వేత ఒక ప్రకటనలో తెలిపారు. యాక్ట్ ప్రకారం పోలీస్‌శాఖ అనుమతులు లేనిదే సభలు, సమావేశాలు, ధర్నాలు, ఆందోళనలు చేపట్టరాదన్నారు. నిబంధనలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. అనుమతి లేకుండా ఎలాంటి చర్యలకు దిగినా అదుపులోకి తీసుకుని చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సి వస్తుందన్నారు. 30 యాక్ట్ అమల్లో ఉన్నందున ఆయా కార్యక్రమాలు చేపట్టదల్చినవారు సంబంధిత డివిజనల్ పోలీసు కార్యాలయాల్లో తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు.

✦ స.హ.చట్టం క్యాలెండర్ల ఆవిష్కరణ



కామారెడ్డి క్రైం: జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమాచారహక్కు చట్టం 2018 క్యాలెండర్లను కలెక్టర్ సత్యనారాయణ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో స.హ.చట్టం 2005ను పూర్తిస్థాయిలో అమలు పరిచేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సహచట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు మహమూద్ శరార్, డైరెక్టర్ సలీం, జిలా అధ్యక్షుడు శ్యాంరావు, ప్రతినిధులు రాజలింగం, లింబయ్య, జాఖీర్, అజ్మీర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

✦ ఎంపీటీసీ స్థానానికి రెండు నామినేషన్లు

నిజాంసాగర్(జుక్కల్): మద్నూర్ మండల కేంద్రంలోని ఎంపీటీసీ-2 స్థానానికి సోమవారం రెండు నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నాగరాజు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వడ్ల గోపాల్ నామినేషన్ దాఖలు చేశారు. టీఆర్‌ఎస్ అభ్యర్థిగా బాలన్న రెండోసెట్ నామినేషన్ వేశారు. ఇప్పటివరకు 4 నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు.

✦ సదన్ పిల్లలతో ఇన్‌చార్జి కలెక్టర్ వేడుకలు



మానవత సదన్‌లో కేక్ కట్ చేస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): మానవత సదన్ పిల్లలను సంక్రాంతి సెలవుల్లో బాసర పుణ్యక్షేత్రానికి తీసుకెళ్తామని ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం మానవతసదన్‌ను వచ్చిన ఇన్‌చార్జి కలెక్టర్, ఆయన సతీమణి పిల్లలతో కలిసి నూతన సంవత్సర వేడుకలను జరుపుకొన్నారు. కేక్ కట్ చేసి పిల్లలకు పంచిపెట్టారు. అనంతరం రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. సంక్రాంతి సెలవుల్లో పిల్లలను బాసర పుణ్యక్షేత్రానికి తీసుకెళ్లి సరస్వతి అమ్మవారి దర్శనం చేయిస్తామన్నారు. అనంతరం చిన్నారులు చేసిన నృత్యాలను రవీందర్‌రెడ్డి దంపతులు ఆసక్తిగా తిలకించారు. సదన్ కో-ఆర్డినేటర్ సుధాకర్‌రావు, కేర్ టేకర్ రమేశ్, హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సభ్యులు రమణారెడ్డి, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

✦ కమిటీ సిఫార్సులను వెనక్కి తీసుకోవాలి



కామారెడ్డి అర్బన్: ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీ అరికట్టాలని ప్రభుత్వం ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ సిఫార్సులను అమలు చేయవద్దని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆరోపించింది. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సమాఖ్య జిల్లా కా ర్యదర్శి చీమర్ల సుధీర్‌కుమార్, అధ్యక్షుడు ముదాం ప్రవీన్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్, సహాయ కార్యదర్శి డి.నరేష్ మాట్లాడుతు భూపతిరావు కమిటీ సిఫారసులతో విద్యార్థుల తల్లిదండ్రులకు పెనుభారం పడుతుందన్నారు.

స్వచ్ఛందంగా ఆటోస్టార్టర్ల తొలగింపు



ఆటోస్టార్టర్లను తొలగిస్తున్న రైతులు

మోపాల్(నిజామాబాద్ రూరల్): వ్యవసాయానికి 24 గంటల నిరంతర విద్యుత్‌ను సరఫరా చేస్తుండటంతో మండలం లో నిబోర్గాం(పి) గ్రా మంలో రైతులు సోమవారం ఆటో స్టార్టర్లను స్వచ్ఛందంగా తొలగించారు. 24 గంటల విద్యుత్ సరఫరా వల్ల ఆటో స్టార్టర్లతో పని లేదని, అందుకే వాటిని తొలగిస్తున్నామని రైతులు తెలిపారు. ఎ ప్పుడు నీటి పారకం ఉంటే అప్పుడు బోరు మోటార్లను వినియో గించుకుంటామని, తద్వారా రాత్రి వేళల్లో రైతులు ఇబ్బంది పడాల్సిన అవసరం ఉండదని పేర్కొన్నారు. పలువురు రైతులు ఆటోస్టార్టర్లను తొలగించారు. టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ముత్యంరెడ్డి, సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు ఎర్రన్న, చిట్టి సాయిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు అభిలాశ్, నర్సారెడ్డి పాల్గొన్నారు.

బుగ్గరామలింగేశ్వరుడి ఆలయానికి భక్తుల తాకిడి

రామారెడ్డి(ఎల్లారెడ్డి): ప్రముఖ పుణ్యక్షేత్రం ఆ టవీ పాంత్రంలో కొలువైన బుగ్గరామలింగేశ్వరుడి ఆలయానికి నూతన సంవత్సరం సందర్భంగా భారీగా భక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల రద్దీ విపరీతంగా ఉంది. ఆలయ ఆవరణంలో భక్తులు క్యూలైన్‌లో నిలబడి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజరి గణేష్ పంతులు ఆధ్వర్యంలో కుకుమర్చనలు, అష్టలింగ ప్రదక్షిణలు, ఒడిబియ్యం, అర్చనలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులందరికి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభాకర్ పంతులు, ఆలయ చైర్మన్ లచిచ్చిరెడ్డి, లింగామాచారి తదితరలు పాల్గొన్నారు.

వసతులను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి
- గురుకుల పాఠశాలలో న్యూఇయర్ వేడుకలు
- రాత్రి అక్కడే బస



హాస్టల్‌లో బసచేసిన ఎమ్మెల్యే

ఎల్లారెడ్డి: ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి అన్నారు. ఆదివారంరాత్రి పట్టణంలోని సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి నూతన సంవత్సర వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీఆర్‌ఎస్ ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. విద్యార్థులతో కలిసి డ్యాన్సులు చేశారు. రాత్రి భోజనం చేసి బస చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నక్క గంగాధర్, జెడ్పీటీసీ సామెల్, ఏఎంసీ చైర్మెన్ వెంకట్రాంరెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు విద్యాసాగర్, ఎంపీటీసీలు రాజశేఖర్, శెఖావత్, టీఆర్‌ఎస్ నాయకులు కృష్ణారెడ్డి, శ్రావణ్‌కుమార్, తిరుపతి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కృతమూర్తి తదితరులున్నారు.

రేపు బీడీ కార్మికుల ధర్నా



నిజామాబాద్‌నాగారం(నిజామాబాద్‌అర్బన్): బీడీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షురాలు నూర్జహాన్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సో మవారం సీఐటీయూ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. బీడీ కార్మికులకందరికీ జీవన భృతి ఇస్తానని చెప్పిన సీఎం కేసీఆర్ కొంత మంది మాత్రమే ఇచ్చారని తెలిపారు. బీడీ పరిశ్రమపై ఆధారపడిన ప్రస్తుతం పది రోజులు మాత్రమే పని దొరుకుతుందని, మిగతా రోజుల్లే ఖాళీగా ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే, బీడీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించనున్నట్లు తెలిపారు.


కంఠేశ్వరాలయంలో భక్తుల సందడి


కేక్ కట్ చేస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి దంపతులు


కామారెడ్డిలో కేక్ కట్ చేస్తున్న ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్


రవీందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న రెవెన్యూ ఉద్యోగులు

కొత్త ఉత్సాహం

ఉమ్మడి జిల్లా ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. కొత్త సంవత్సరం అంతా మంచే జరగాలని వేడుకుంటూ అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. మహాశివునికి ప్రీతికరమైన సోమవారం కావడంతో నీలకంఠేశ్వరాలయం, ఉమామహేశ్వరాలయం శంభునిగుడికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. మాధవనగర్ సాయిబాబా ఆలయం, హమాల్‌వాడీలోని శ్రీసంతోషిమాతా సాయిబాబా ఆలయం, నాందేవ్‌వాడలోని విఠలేశ్వరాలయం, గోల్ హనుమాన్, జెండా బాలాజీ, ఖిల్లా రఘునాథ ఆలయాల్లో రద్దీ నెలకొంది. ఉభయ జిల్లాల కలెక్టర్లు రవీందర్‌రెడ్డి, సత్యనారాయణలకు ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. - సాక్షి నెట్‌వర్క్


చిన్నారికి కేక్ తినిపిస్తున్న కామారెడ్డి కలెక్టర్ సత్యనారాయణ


జిల్లా జడ్జికి బొకే అందిస్తున్న సీపీ కార్తికేయ


సీపీకి శుభాకాంక్షలు చెబుతున్న కమాండెంట్


శుభాకాంక్షలు చెబుతున్న రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు


రవీందర్‌రెడ్డితో తాహెర్


యువకులతో సీపీ సెల్ఫీ


సీపీని కలిసిన స్నేహ సొసైటీ సభ్యులు


కామారెడ్డి బాలికల వసతిగృహంలో కేక్ కట్ చేస్తున్న ఎస్పీ శ్వేత



ఎడపల్లి: పర్యాటకులతో అలీసాగర్ సోమవారం సందడిగా మారింది. నూతన సంవత్సరం నేపథ్యంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన సందర్శకులు రోజంతా ఉత్సాహంగా గడిపారు.



ఎలా చేరుకోవచ్చు...

రైలు మార్గం ద్వారా..

కొట్టాయం లేదా చెంగనూర్ రైల్వేస్టేషన్‌లో దిగి రోడ్ మార్గంలో శబరిమల చేరుకోవచ్చు.

రోడ్డు మార్గంలో అయితే..

కేరళలోని కేరళ ఆర్టీసీ ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సుల ద్వారా సన్నిధానం చేరుకోవచ్చు. కోయంబత్తూర్, పళని, తెన్‌కాసి నుంచి పం బ వరకు బస్సులు ఏర్పాటు చేశారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు కూడా సమీప స్టేషన్ల వరకు బస్సులు నడుపుతున్నాయి.

వాయు మార్గం ద్వారా..

తిరువనంతపురం లేదా నేదుమ్‌బెస్సరీ వర కు వాయు మార్గం ద్వారా చేరుకుని అక్కడి నుంచి రైలు లేదా బస్సు ద్వారా సన్నిధానం చేరుకోవచ్చు.

వాహనాల ద్వారా..



తమ సొంత వాహనాలు, బస్సుల ద్వారా వెళ్లే స్వాములు తీర్థయాత్రలు పూర్తి చేసుకుని పెద్దపాదం(వనయాత్ర) ద్వారా స్వామిని దర్శించుకునేందుకే 7 లేక 8న బయలు దేరేలా సన్నాహాలు చేసుకోవాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ 11న ఎరిమేలి చేరి వావరుస్వామిని దర్శించుకుని పేటతుళ్లై ఆడి, అనంతరం పెద్దపాద యాత్ర మొదలు పెట్టాలి. స్వాములను ఎరిమేలిలో దింపిన వాహనదారులు రోడ్‌ద్వారా పంబకు చేరుకోవాలి. చిన్నపాదం ద్వారా వెళ్లే స్వాములను పంబలో దింపిన తర్వాత అక్కడి పోలీసుల సూచనల మేరకు పార్కింగ్ చేసుకోవాలి.

రైలు ద్వారా అయితే..

మకరవిళక్కు దర్శనార్థం రైలులో బయలు దేరే స్వాములు ఈ నెల 10న లేదా 11న బయల్దేరితే యాత్రలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవచ్చు. కొట్టాయంలో దిగి అక్కడ నుంచి 45 కిలోమీటర్ల దూరంలోని ఎరుమేలిని చేరుకోవచ్చు. అక్కడ పేటతుళ్లై(నృత్యాలు) చేసుకుంటూ వెళ్లి వావరుస్వామిని దర్శించుకున్న అనంతరం వనయాత్ర (పెద్ద పాదం) ప్రారంభించాలి. బయలుదేరే ముందు ఎరిమేలిలోని ధర్మశాస్త్రను దర్శించుకుని వావరుస్వామి వద్దకు వెళ్లి అనుమతి పొంది యాత్ర చేపట్టాలి. మార్గ మధ్యలో ఉన్న ఆలయాలను దర్శించుకుంటూ, స్వామి షరణుఘోష చెప్పుకుంటూ వనయాత్ర కొనసాగించాలి.



దూరం...

- కొట్టాయం వయా ఎరుమేలి పంబ సన్నిధానం 136కి.మీ
- ఎరుమేలి నుంచి పంబ 80కి.మీ
- కొట్టాయం నుంచి పంబ వయా తిరువళ్ల(కోజన్‌జెర్రి, వెండిశర్కర) 119కి.మీ
- కొట్టాయం నుంచి పంబ వయా తిరువళ్ల 123కి.మీ
- చెంగనూర్ నుంచి పంబ 93 కి.మీ
- పతనంతిట్ట(జిల్లాకేంద్రం) నుంచి పంబ 65కి.మీ
- ఎర్నాకులం నుంచి ఎరిమేలి 121కి.మీ

సన్నిధానంలో వసతి సౌకర్యం..

వసతి సౌకర్యం కోసం.. అకామిడేషన్ అధికారిని ఫోన్ 04735–202049 నంబర్‌లో సంప్రదించవచ్చు. శబరిమల అకామిడేషన్‌లో ఎంటర్ అయి నేరుగా ఆన్‌లైన్‌లో రూం బుక్ చేసుకోవచ్చు. నెఫ్ట్, చలాన్, డీడీ ద్వారా డబ్బులు చెల్లించవచ్చు. పళజి, సోపానం, మణికంఠన్, చిన్ముద్ర, శివశక్తి, తేజస్విని, శ్రీమాత, ప్రణవం, శయాద్రి, కైలాస్, జీకేడీహాల్, పూర్ణపుష్కలహాల్, శబరిగెస్ట్‌హౌస్, ఫారెస్ట్‌ఐబీ, ఫారెస్ట్ డార్మిటరీ గృహాలు అందుబాటులో ఉన్నాయి.

వర్చువల్ క్యూకూపన్

శబరిమల దర్శనానికి వెళ్లే అయ్యప్ప దీక్షాపరులు, భక్తులకు తొందరగా దర్శనం అయ్యేందుకు కేరళ పోలీసులు ఏర్పాటు చేసిన వర్చువల్ క్యూకూపన్ ఎంతగానో ఉపయోగ పడుతుంది. శబరిమల వర్చువల్ క్యూపోర్టల్ వెబ్‌సైట్‌లోకి వెళ్లి లాగిన్ అయి తమ ఐడెంటిటీ, ఫొటోఎంటర్ చేస్తే ఉచితంగా దర్శనానికి కూపన్ పొందవచ్చు. హెల్ప్‌లైన్ కోసం.. 0471–3243000, 3244000, 3245000 నంబర్లలో సంప్రదించవచ్చు. ఈ నెల 3వ తేదీ మినహాయించి మిగతా రోజుల్లో టికెట్లు బుకింగ్ అయిపోయాయి.

ఆరోగ్య సూచనలు..



- ఆహార అలవాట్లలో జాగ్రత్తలు పాటించాలి
- నూనె పదార్థాలు సాధ్యమైనంత తగ్గించాలి
- పండ్లు, డ్రైఫ్రూట్స్ ఎక్కువగా తీసుకోవాలి
- ఫ్యూరిఫైయిడ్, మినరల్ వాటర్ ఉపయోగించాలి
- సన్నిధానంలో అయ్యప్పసేవా సంఘం వారు అందించే వల్లంకుడ్ నీరు కూడా ఆరోగ్యానికి మంచిది.
- పెద్దపాదంలో సీల్డ్ వాటర్ బాటిళ్లు ఉంటేనే కొనాలి

ముఖ్యమైన టెలిఫోన్ నెంబర్లు

	శబరిమల	పంబ
స్పెషల్ కమిషనర్	04735-202015	
దేవస్థానం కమిషనర్	04735-202004	
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్	04735-202026	
సమాచార అధికారి	04735-202048	202339
అడ్మిస్ట్రేషన్ అధికారి	04735-202049	
అయ్యప్పసేవాసంఘం	04735-202045	203407
రైల్వే ఎంక్వైరీ		203605
కొట్టాయం రైల్వేస్టేషన్ ఎంక్వైరీ	0481-2563535	
చెంగనూర్ రైల్వేస్టేషన్ ఎంక్వైరీ	0479-2542340	
నీలక్కల్ ప్రభుత్వ ఆసుపత్రి	1298	1298
పోలీస్‌కంట్రోల్‌రూం	04735-202014	203412
కార్డియాలజీ అప్పాచిమేడు	04735-202050	
కార్డియాలజీ నీలిమల	04735-208344	



శబరిమల దారిలో..

- గురుస్వామి సూచనలు పాటించాలి
- ఆహారం, ఆరోగ్యం జాగ్రత్త
- ఆన్‌లైన్ క్యూకూపన్ ఉంటే త్వరగా దర్శనం
- గుర్తింపు పత్రం తప్పనిసరి

మానవ జీవనానికి మోక్షం లభించడానికి ఎన్నో మార్గాలు ఉన్నాయి. అందులో నవ విధ భక్తి మార్గాలను ఆచరించడంతో పాటు సప్త వ్యసనాలు, సంసార భోగములు, విలాసవంత జీవనాన్ని వీడి యోగిగా మారిన వారే మోక్షం పొందగలరు. భగవంతుడి కృప పొందడానికి ముఖ్యమైనది మండల దీక్ష. దీక్షల్లో అయ్యప్ప స్వామి దీక్ష చాలా పవిత్రమైనది, ప్రత్యేకమైనది. స్వామి శరణుఘోషతో సాగే ఈ దీక్ష మానవ జీవన సన్మార్గానికి బాటలు వేస్తుంది. మరో వారం, పది రోజుల్లో మండల కాల దీక్ష పూర్తి చేసుకుని శబరిమల యాత్రకు వెళ్లేందుకు అయ్యప్ప స్వాములు సంసిద్ధులవుతున్నారు. ఈ నేపథ్యంలో శబరిమలకు ఎలా వెళ్లాలి.. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. వసతి, దర్శనం కోసం ఎక్కడ సంప్రదించాలి అనే వివరాలపై 'సాక్షి' ప్రత్యేక కథనం.. - సదాశివనగర్

పెద్దపాదం..




టార్చిలైట్, అదనపు బ్యాటరీలు, గ్లూకోజ్‌పౌడర్, మెడికల్‌కిట్, వాటర్‌బాటిళ్లు, వీపున వేసుకునే బ్యాగ్, అల్పాహారం, చేతిలో పట్టుకునేం దుకు చిన్నకర్ర వెంట తీసుకెళ్లాలి. వనయాత్ర ద్వారా పెద్దపాదం నడిచే స్వాములు ముందుగా గురుస్వాములు చెప్పిన సూచనలు యథావిధి గా పాటించాలి. ఎరుమేలి నుంచి కాళికట్టు, అ లుదా, ఇంచిపరా, కరిమల, పంబ నడక ద్వారా 45 కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లి పంబ చేరుకోవాలి. సాధ్యమైనంత వరకు సాయంత్రం నడక ప్రారంభిస్తే మంచిది. వనయాత్ర మధ్యలో ఉన్న దేవాలయాలను దర్శిం చుకుంటూ వెళ్లాలి. అలుదానదిలో స్నానం చేసి అక్కడనుంచి కొండ మార్గం ప్రారంభించాలి. గురుస్వాములు కనీసం ముగ్గురు లేదా నలుగురు స్వాములను వెంట ఉంచుకుని మార్గనిర్ధేశం చేస్తూ ఉండాలి. అలసిపోయే స్వాములు అడవిదారి వెంట ఉండే విరి(డేరాలు)ల్లో ఉండే వస్తువులు కొనుగోలు చేసినా, కొంత మొత్తం చెల్లించినా ఇరుముడి దింపుకుని విశ్రాంతి తీసుకునే అవకాశం కల్పిస్తారు. ఇలా కరిమల చేరుకోవాలి.

కరిమల కఠినం..



వనయాత్రలో ముఖ్యఘట్టం కరిమల కొండ. ఈకొండ నిదానంగా ఎక్కుతూ సేదతీరుకుంటూ ముందుకు సాగాలి. కరిమల కొండ ఎక్కడం ఎంత కష్టమో.. దిగడం కూడా అంతే కష్టం. కొండ దిగే సమయంలో కర్ర ఎంతగానో ఉపకరిస్తుంది. ఏమాత్రం ఏమరుపాటుగా వ్యవహరించినా పక్క న ఉండే లోయలో పడిపోయే ఆస్కా రం ఉంటుంది. స్వామి శరణుఘోష, గురుస్వాముల సూచనలు ఇక్కడ చా లా కీలకం. వర్షం పడితే ఈప్రయాణం గురించి మరోసారి ఆలోచించాలి. అవసరమైతే మానుకోవడం మేలు. కరిమల కొండ దిగిన తర్వాత పెద్దగా కొండలేమీ ఉండవు. పెరియాన వట్టం, సిరియాన వట్టం దాటి పంపానది చేరుకోవాలి. ఇక్కడ చిన్నపాదం స్వాములు అందరూ కలుస్తారు.

చిన్నపాదం..



పంపానది నుంచి సన్నిధానం చేరుకునేందుకు 6 కిలోమీటర్లు కాలినడకన చేరుకోవాలి. పెద్దపాదంలో నడక ఎంత కష్టంగా ఉంటుందో చిన్నపాదం కూడా అలాగే ఉంటుంది. కొండలు నిటారుగా ఎక్కాల్సి ఉంటుంది. గుండె సంబంధ సమస్య ఉన్న స్వాములు విశ్రాంతి తీసుకుంటూ సాగాలి. అవసరమైతే కార్డియాలజీ ఆసుపత్రిలో సంప్రదించాలి. ఇక్కడ కేరళ పోలీసులు ఇచ్చే వర్చువల్ క్యూ కూపన్ ఎంతగానో ఉపయోగపడుతుంది. దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య పెరిగితే క్యూ పంబా నుంచే మొదలవుతుంది. పోలీసులు జారీ చేసే ఆన్‌లైన్ క్యూ కూపన్ ద్వారా వెళ్తే ప్రత్యేక లైన్ ద్వారా కేవలం రెండు నుంచి మూడు గంటల్లో స్వామి వారిని దర్శించుకోవచ్చు. అదే మామూలు క్యూలో వెళ్తే 8–12గంటలు పట్టవచ్చు.

ఓం శ్రీ భూతనాథ సదానంద..
సర్వభూత దయాపర
రక్ష రక్ష మహాబాగో..
శాస్తే తుభ్యం నమో నమః

భక్తులకు సూచనలు..


- శబరిమల యాత్రకు వెళ్తున్న స్వాములు, యాత్రికులు గురుస్వాములను వెంట తీసుకెళ్లాలి.
- భక్తులు ఇరుముడితో పాటు కేవలం ఒక జత దుస్తులను మాత్రమే తీసుకెళ్లాలి. అదనపు సామగ్రి వద్దు.
- ఎత్తైన పర్వతాలు ఎక్కే సమయంలో కొందరికి ఆక్సిజన్ అందకపోవచ్చు. పంబా నుంచి సన్నిధానం వరకు ఉండే ఆక్సిజన్ పార్లర్లను వినియోగించుకోవచ్చు.
- ఎరిమెలి, అలుదా, శబరిమల, పెరియాన మట్టం, పంబ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాలు, అన్నదానం, విచారణ కేంద్రాలను వినియోగించుకోవాలి.
- పెద్ద పాదంలో రాత్రి పూట ప్రయాణించడం, ఎక్కడ పడితే అక్కడ విశ్రాంతి తీసుకోవడం మంచిది కాదు. అత్యవసర షెడ్లలో మాత్రమే విశ్రాంతి తీసుకోవాలి.
- శబరిమలలోనూ సెల్‌ఫోన్లు పనిచేస్తాయి. బృందంలోని సభ్యులందరూ సెల్‌ఫోన్లు కలిగిఉండాలి.
- దేవస్థానం వారు ప్లాస్టిక్‌ను నిషేధించారు. పాలిథిన్ కవర్లను తీసుకెళ్లవద్దు.
- అయ్యప్ప భక్తులు మాల వేసుకున్న చోటే విరమణ చేయాలి. మార్గమధ్యంలో మాల తీయకూడదు.

పదునెట్టాంబడి..



క్యూలైన్ దాటి సన్నిధానం చేరగానే ముందుగా 18 బంగారు మెట్లు దర్శనమిస్తాయి. 18 భూతగణాలను అధిష్టించే ముందు కొబ్బరికాయ కొట్టి వేరే స్వాములకు ఇబ్బంది కలుగకుండా మెట్లు ఎక్కాలి. 40రోజులపాటు దీక్ష చేసి, ఇరుముడి నెత్తిన ఉంచుకుని వచ్చిన స్వాములను మాత్రమే పదునెట్టాంబడి(18మెట్లు) ఎక్కేందుకు అనుమతిస్తారు. లేని పక్షంలో పోలీసులు గుర్తించి వేరే మార్గం ద్వారా స్వామిని దర్శించుకోవాలని సూచిస్తారు.

దివ్యదర్శనం..



నెత్తిన ఇరుముడితో పద్దెనిమిది మెట్లు ఎక్కిన తర్వాత సన్నిధానంలోని క్యూద్వారా శ్రీశబరిమల ధర్మశాస్త్రను దర్శించుకుని గురుస్వామి చెప్పిన ప్రాంతానికి చేరుకోవాలి. అక్కడ గురుస్వామి దగ్గరుండి ఇరుముడి విప్పి ముద్రకాయలో పోసిన నెయ్యి అభిషేకం కోసం.. ఇరుముడిలో ఉన్న బియ్యం వంటకోసం.. జాకెట్‌పీసులు, ఇతరత్రా సామగ్రి మాలికపురత్త మాత దగ్గర పెట్టాలని సూచిస్తారు. మొక్కులు చెల్లించిన తర్వాత జ్యోతి దర్శనం చేసుకుని శబరిమల నుంచి తిరుగు ప్రయాణానికి సిద్ధం కావాలి. తిరుగు ప్రయాణంలో 18మెట్లకు తిరిగి కొబ్బరికాయ కొట్టి పంబ చేరుకోవాలి.

ఇరుముడి



అయ్యప్ప భక్తులు మండల దీక్ష తర్వాత ఇరుముడులను తీసుకొని శబరిమల వెళ్తారు. కొబ్బరికాయలో నీటిని తీసివేసి, ఆవు నెయ్యితో నింపుతారు. శబరి వెళ్లిన తర్వాత ఈ నెయ్యిని తీసి స్వామి వారికి అభిషేకం చేయిస్తారు. నెయ్యి తీసిన కొబ్బరికాయలను గణపతి హోమగుండంలో వేయాలి.

అరవణ పాయసం..



తిరుమల శ్రీవారి లడ్డూ లానే శబరిమల అరవణ పాయసం ఎంతో ప్రసిద్ధి గాంచింది. 250 గ్రాముల బరువు ఉండే ఒక్కో డబ్బా ధర రూ.80. ఏటా డిసెంబర్, జనవరి నెలల్లో సుమారు 80 లక్షల ప్రసాదం డబ్బాలను దేవస్థానం బోర్డు విక్రయిస్తుంది.

తిరుగు ప్రయాణంలో..

సన్నిధానంలో అయ్యప్ప స్వామిని దర్శించుకున్న వారంతా తిరుగు ప్రయాణంలో యాత్రలను చేసుకుంటూ రావచ్చు. శబరిమల నుంచి 240 కిలోమీటర్ల దూరంలో ఉన్న కన్యాకుమారి వెళ్లవచ్చు. ఇక్కడ స్వామి వివేకానందుని ప్రశాంత మందిరం సముద్రంలో నిర్మించి ఉంది. పక్కనే అమ్మవారి ఆలయం ఉంటుంది. స్వాములంతా పడవ ద్వారా వివేకానందుని ప్రశాంత మందిరానికి చేరుకుంటారు. ఇక్కడ రోజూ సూర్యోదయం దృశ్యాలను చూసేందుకు పర్యాటకులు సైతం ఆసక్తి చూపుతారు. సూర్యుడు ఉదయించే సమయంలో సముద్రపు నీరంతా ఎరుపు వర్ణమవుతుంది. ఈ దృశ్యాలు కనువిందు చేస్తుంటాయి. శబరి నుంచి మరికొంత మంది తిరువానంతపురం చేరుకుంటారు. ఇక్కడ కొలువై ఉన్న పద్మనాభ స్వామిని దర్శించుకుంటారు. ఈ ఆలయంలో వెళ్లేవారికి కచ్చితంగా తెలుపురంగు లుంగీలు కట్టుకుంటేనే ప్రవేశానికి అనుమతిస్తారు. ఇటీవల ఇక్కడ దొరికిన నిధితో ప్రపంచంలోనే ఈ ఆల యం పేరుగాంచింది. ప్రస్తుతం ఈ ఆలయం చూసేందుకు అందరూ ఆసక్తి కనబరుస్తున్నారు. కన్యాకుమారి నుంచి 380 కిలోమీటర్ల దూరంలో ఉన్న మధురై చేరుకోవచ్చు. మధురైలో గుట్టపై కొలువైన మీనాక్షి అమ్మవారి క్షేత్రం చూడొచ్చు. అక్కడి నుంచి 100 కిలోమీటర్ల దూరంలో రామేశ్వరం ఉంటుంది. రామేశ్వరం నుంచి మరో 85 కిలో మీటర్ల దూరంలో తిరుచానూరు అక్కడి నుంచి 245 కిలోమీటర్ల దూరంలో విష్ణుకంచి, శివకంచి ఉన్నాయి. శివకంచి దర్శనం చేసుకున్నాక 200 కిలోమీటర్ల దూరంలో తిరుపతి ఉంది. తిరుపతిలో వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న అనంతరం 155 కిలోమీటర్ల దూరంలో ఉన్న మహానంది చేరుకోవచ్చు. మహానంది నుంచి హైదరాబాద్ 200 కిలోమీటర్ల దూరంలో ఉంది.

పంటను ధ్వంసం చేసిన అడవి పందులు



ఇందల్‌వాయి: మండలంలోని నల్లవెల్లి గ్రామంలో దేంబాల్ గంగారెడ్డికి చెందిన మొక్కజొన్న పంటపై అడవి పందులు దాడి చేశాయి. శని, ఆదివారాల్లో రాత్రి పూట సుమారు 10 గుంటల మొక్కజొన్న పంటను ధ్వంసం చేశాయి. సుమారు రూ.13 వేల రూపాయల నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపాడు. నల్లవెల్లి, గౌరారం అటవీ ప్రాంతాల్లో అడవి పందుల సంతతి బాగా పెరిగాయని, మొక్కజొన్న పంటనే కాకుండా కంది, వేరుశనగ, వరి, జొన్న లాంటి పంటలపై కూడా దాడి చేసి తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయని రైతులు తెలిపారు. అటవీశాఖ అధికారులు అడవీ చుట్టూ కందకాలు తవ్విస్తే పందుల బెడద తగ్గుతుందని, ప్రభుత్వం సబ్సిడీపై సోలార్ ఫెన్సింగ్ పరికరాలు అందించాలని రైతులు కోరారు.

వరిలో చీడపీడల యాజమాన్యం

నిజామాబాద్ అగ్రికల్చర్(నిజామాబాద్ అర్బన్): జిల్లాలో యాసంగిలో లక్ష ఎకరాల్లో వరి పంటను సాగు చేస్తారని జిల్లా వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇప్పటివరకు దాదాపు 30శాతం వరకు నాట్లు పూర్తయ్యాయి. 15 రోజులుగా వాతావరణ ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయాయి. దీంతో నారుమడి దశలో ఉన్న వరిపైరు పెరుగుదలపై ప్రభావం చూపుతుంది. ఇదే కారణంగా చాలావరకు వరి నాట్లు ఆలస్యమౌతున్నాయి. రైతులు ముఖ్యమైన జాగ్రత్తలు పాటించాలని ఏరువాక కేంద్రం జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ ఎస్ నవీన్‌కుమార్ సూచించారు.

వరి నారుమడి..

- నారుమడి 10–15 రోజుల దశలో ఉన్నట్లయితే 1 కిలో యూరియాకు 2.5 గ్రాములు (25 శాతం కార్బండజిమ్, 65 శాతం మాంకోజెబ్ మందుల మిశ్రమం) స్ప్రింట్ మందును కలిపి వేసుకోవాలి.
- లేత ఆకులపై ఎర్రని మచ్చలుగా ఏర్పడి జింకులోపం గమనించినట్లతై 2 గ్రాముల జింకు సల్ఫేట్‌ను 1 లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. తగ్గకపోతే వారం రోజులకు మరోసారి పిచికారి చేయాలి.
- నారుమడిలో కాండం తొలుచుపురుగు, రెక్కల పురుగును గమనిస్తే కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలను 800 గ్రాముల నుంచి ఒక కిలో చొప్పున ఎకరాకు సరిపడే నారుమడిలో వేసుకోవాలి.
- నారును 5 నుండి 6 రోజుల ముందు పీకి, ప్రధాన పొలంలో నాట్లు వేస్తామనే దశలో కూడా ఎకరాకు సరిపడే నారుమడిలో కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను 800 గ్రాముల నుండి 1 కిలో వరకు వేసుకోవాలి.
- నారు తేలికగా రావాలంటే నారు పీకే రెండు రోజుల ముందు ఒక ఎకరాకు సరిపడే నారుమడిలో ఒక కిలో సింగిల్ సూపర్ ఫాస్ఫేట్(ఎస్‌ఎస్‌పి) మందును వేసుకోవాలి.
- 12 నుండి 15 రోజులు దాటిన నారుమడిలో పలుచగా నీరు ఉంచాలి. ప్రతిరోజు ఉదయం ఈ నీటిని తీసేసి వెచ్చని నీటిని పెడితే నారు చలిని తట్టుకుని ఆరోగ్యంగా ఎదుగుతుంది.
- ఒక వేళ నారుమడిలోనే అగ్గితెగులు లక్షణాలు గమనించినట్లతై 0.6 గ్రా. ట్రైసైక్లిజోల్ మందును 1 లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

ఊపందుకున్నా వరినాట్లు

జిల్లాలో గత 15 రోజుల నుంచి వరినాట్లు ఊపందుకున్నాయి. కొన్నిప్రాంతాల్లో నెల రోజుల క్రితమే నాట్లు వేశారు. నాట్లు వేసి 15 నుంచి నెలరోజుల వరకు అయితే వరి పొలాల్లో చీడపీడల నివారణకు యాజమాన్య చర్యలు చేపట్టాలి.

కాండం తొలుచు పురుగు/ మొగిపురుగు

- అన్ని వరి రకాల్లో యాసంగిలో ఈ పురుగు ఆశిస్తుంది. వరి నాటుకున్న 18 నుండి 25 రోజుల మధ్య ముందస్తుగానే క్లోరాంట్రనిలోప్రోల్ 4జి గుళికలు 4 కిలోలు/ఎకరాకు లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు 8 కిలోలు/ఎకరాకు లేదా కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు 10 కిలోలు/ఎకరాకు తప్పక వేసుకోవాలి.
- 40 నుంచి 45 రోజుల పంట దశలో ముందస్తుగానే క్లోరాంట్రనిలిప్రోల్ 0.3 మి.లీ/ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- పొలంలో మొగిపురుగు, తల్లిపురుగుల (రెక్కల పురుగు) ఉధృతికి ఎకరానికి 4 చొప్పున లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేయాలి.

వరి ఆకు ముడత(లేదా) నాము తెగులు..

వాతావరణంలో తేమ ఉన్నపుడు, ఎండ తీవ్రత తక్కువగా ఉండి నీడ ప్రదేశాల్లో ఈ పురుగు ఉధృతి ఎక్కువగా కనిపిస్తుంది. నివారణకుకారాటప్ హైడ్రోక్లోరైడ్ మందును 2 గ్రా/ 1 లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలి.

- పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నపుడు సాయంత్రం వేళల్లో పొలంపై ఇరువైపులా తాడుపట్టుకుని లాగితే పురుగులు కిందపడిపోతాయి.

అగ్గితెగులు..

అగ్గి తెగులుకు ఎరువులను వేయకుండా, కలుపును నివారించుకుంటూ గట్లను శుభ్రంగా ఉంచాలి.

- ఈ విధమైన సస్యరక్షణ చర్యలను ముందస్తుగానే గమనించి తగిన సమయంలో చర్యలు చేపట్టాలి.

సంప్రదాయ పద్ధతికి స్వస్తి

- శాస్త్రీయ పద్ధతిలో సాగు
- నూతన విధానంతో అధిక దిగుబడి
- పెట్టుబడి తక్కువ, లాభాలు ఎక్కువ





బెడ్ విధానంలో సాగు అవుతున్న పసుపు(ఇన్‌సెట్లో) బెడ్ విధానంలో లభించిన పసుపు కొమ్ములు



ఉప్లూర్‌లో పసుపు దిగుబడిని పరిశీలిస్తున్న కిషన్‌రెడ్డి

మోర్తాడ్(బాల్కొండ): పసుపు సాగులో సాంప్రదాయ పద్ధతులకు స్వస్తి పలికి శాస్త్రీయ పద్ధతిలో సాగు చేయడం వల్ల దిగుబడులు పెరుగుతున్నాయి. పసుపు పంట సాగుకు రైతులు అధికంగా పెట్టుబడులు పెట్టడం దిగుబడులు తక్కువగా రావడం, ధర లేక పోవడంతో నష్టాలను మూటగట్టుకున్న రైతుల దీనస్థితిని చూసి చలించిపోయారు శాస్త్రవేత్త డాక్టర్ కిషన్‌రెడ్డి. పసుపు సాగులో విప్లవాత్మకమైన మార్పులకు ఆయన శ్రీకారం చుట్టడంతో పసుపు పండిస్తున్న రైతుల జీవితాల్లో వెలుగు నిండటానికి మార్గం ఏర్పడింది. సాంప్రదాయ పద్ధతిలో పసుపు సాగు చేయడం వల్ల రెండేళ్ల కిందట ఎకరానికి 20 క్వింటాళ్లకు మించి దిగుబడి రాలేదు. శాస్త్రీయ విధానంలో పసుపు పంటను సాగు చేయడం వల్ల ఎకరానికి 35 క్వింటాళ్ల వరకు దిగుబడి లభించింది. అంటే మంచి ధర ఉంటే రైతులకు ఎకరానికి రూ.1లక్ష అదనంగా ఆదాయం లభించడానికి అవకాశం ఉంది. కిషన్‌రెడ్డి మార్గ దర్శకంలో నూతన విధానంలో పసుపు పంటను పలువురు రైతులు సాగు చేయగా ఇప్పుడు తవ్వకాలు మొదలయ్యాయి. కొత్త విధానంలో సాగు అయిన పసుపు దిగుబడులను పరిశీలిస్తే రైతులకు ఎన్నో ప్రయోజనాలు కలుగుతున్నాయని వెల్లడైతుంది. సాంప్రదాయ పద్ధతిలో కాకుండా బెడ్ విధానంలో పసుపు సాగు చేయడం వల్ల పెట్టుబడి ఖర్చులు తగ్గడంతో పాటు పసుపుకు ఎలాంటి వ్యాధులు సోకకుండా ఉంటాయని కిషన్‌రెడ్డి రైతులకు వివరించారు. అలాగే ఎన్నో ఏళ్లుగా వినియోగిస్తున్న ఎర్ర గుంటూర్ రకం విత్తనం కాకుండా ఏసీసీ 79 రకం వంగడాన్ని వినియోగించడం వల్ల రెండు నెలల ముందుగానే పసుపు పంట చేతికి వస్తుందని కిషన్‌రెడ్డి నిరూపించారు. సాధారణంగా పసుపు పంట సాగుకు కాల పరిమితి తొమ్మిది నెలలు ఉంటుంది. ఏసీసీ 79 రకం విత్తనం నాటడం వల్ల పంట సాగు కాల పరిమితి ఏడు నెలలు సరిపోతుంది. రెండు నెలల కాల పరిమితి తగ్గిపోవడం వల్ల రైతులకు శ్రమ తగ్గుతుంది. అంతేకాక సజ్జ, నువ్వు పంటను సాగు చేయడానికి అవకాశం ఏర్పడింది. అలాగే ఎర్ర గుంటూర్ రకం సాగు చేయడం వల్ల దుంపాకు కుళ్లు, మర్రాకు తెగుళ్ల ఎక్కువగా సోకుతాయి. ఏసీసీ 79 రకం సాగు చేయడం వల్ల ఎలాంటి వ్యాధుల బెడద లేకుండా పోయింది.

కర్కుమిన్ శాతంలో వృద్ధి

పసుపు కొమ్ములను కొనుగోలు చేసే సమయంలో వ్యాపారులు కర్కుమిన్ శాతంను పరిగణలోకి తీసుకుని ధర నిర్ణయిస్తారు. కర్కుమిన్ శాతం ఎక్కువ ఉంటేనే ఎక్కువ ధర చెల్లించడానికి వ్యాపారులు ముందుకు వస్తారు. ఎర్ర గుంటూర్ రకంలో 2.3 శాతం కర్కుమిన్ ఉంటే ఏసీసీ 79 రకంలో 4.3 శాతం కర్కుమిన్ ఉంది. దీనివల్ల క్వింటాళుకు రూ.1వెయ్యి అదనంగా ధర లభిస్తుంది. ఏసీసీ 79 రకం పసుపుకు వ్యాపారులు క్వింటాళుకు రూ.8,500ల వరకు ధర చెల్లిస్తుండటం విశేషం. ఏసీసీ 79 రకం సాగు చేయడం వల్ల ఎన్నో విధాలైన ప్రయోజనాలు కలుగుతున్నాయని రైతులు చెబుతున్నారు. మోర్తాడ్, ఉప్లూర్, అంకాపూర్, గడ్కోల్, నందిపేట్, మెండోరా, బుస్సాపూర్‌లలో దాదాపు 250 ఎకరాల్లో రైతులు కిషన్‌రెడ్డి మార్గదర్శకంలో పసుపు పంటను సాగు చేసి లబ్ధిపొందుతున్నారు. సాంప్రదాయ పద్దతుల నుంచి బయటకు వచ్చి శాస్త్రీయ విధానంలో పసుపు సాగు చేస్తే ప్రయోజనాలు ఉన్నాయని శాస్త్రవేత్త కిషన్‌రెడ్డి తెలిపారు. వచ్చే ఖరీఫ్ సీజను వరకు రైతుల్లో చైతన్యం తీసుకవచ్చి కొత్త విధానంలో పసుపు సాగుకు సన్నాహాలు చేస్తామని ఆయన వివరించారు.

మొరాయిస్తున్న మోటార్లు

- ఎత్తిపోతల పథకం నిర్వహణలో లోపం
- పట్టించుకోని కాంట్రాక్టర్
- యాసంగిలో సాగునీటికి సమస్య



పోచారం ఎత్తిపోతల పథకం



చెడిపోయిన మోటార్

బీర్కూర్:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారి మంజూరైన చించోలిలోని ఎత్తిపోతల పథకం నిర్వాహణ లోపంతో అబాసుపాలవుతోంది. గత కొన్ని నెలలుగా మోటార్లు పాడైపోయి ఆశించిన స్థాయిలో నీళ్లను ఎత్తిపోయడం లేదు. వర్షాకాలంలో వర్షాలు ఆశించిన స్థాయిలో కురవడం, నిజాంసాగర్ ప్రధాన కాలువ ద్వారా నీటిని విడుదల చేయడంతో ఎలాంటి ఇబ్బందులు కలుగలేదు. ప్రస్తుతం యాసంగిలో ప్రధాన కాలువ ద్వారా విడతల వారిగా నీటివిడుదల ఆలస్యమైతే సాగునీటికి సమస్యలు ఏర్పడుతాయని రైతులు ఆందోళనకు గురవుతున్నారు.

మంత్రి పోచారం చొరవతో...

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక చొరవతో సుమారు 440 ఎకరాలను సాగులోకి తేవడానికి మంజీరా నదిలో చించోలి వద్ద ఎత్తిపోతల పథకానికి రూ.4.98కోట్లు మంజూరు చేయించారు. 2016 మే 5న రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్‌రావుతో కలిసి పథకాన్ని ప్రారంభించారు. నిర్వాహణ బాధ్యతను ఎత్తిపోతల పథకం పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌కే అప్పగించారు. రైతులు ఇప్పిటి వరకు 3 పంటలు పండించుకున్నారు. మొదట్లో తరచూ పలుచోట్ల పైప్‌లైన్ పగలడంతో రైతులు ఇబ్బంది పడ్డారు. ప్రస్తుతం ఆ ఇబ్బందులు దూరమయ్యాయి. కాని ఏర్పాటు చేసిన 8 మోటార్లలో ప్రస్తుతం 4మోటార్లు మోరాయిస్తున్నాయి. మోటర్లకు మరమ్మత్తు చేయించాల్సిన నిర్వాహణ కాంట్రాక్టర్ కేబుల్ చెడిపోవడంతోనే ఇబ్బందులు వస్తున్నాయని, మంజీరా నదిపారడంతో మరమ్మతు చేయలేకపోతున్నామని దాటవేస్తున్నారు. మార్చి2018తో కాంట్రాక్టర్ నిర్వాహణ గడువు ముగుస్తుందని అందుకే అప్పటి లోగా ఇలా సాకులు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నట్లు రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ 4మోటార్లకు మరమ్మత్తు చేయించి 8మోటార్లను ఒకే సారి నడిపిస్తే పైపులు పగులుతాయని నిర్వాహణ భారమవుతుందని కూడా కాంట్రాక్టర్ భయపడ్తున్నట్లు ఆరోపణలున్నాయి.

మోటర్లన్నింటిని మార్చేస్తేనే ప్రయోజనం

పోచారం శ్రీనివాస్‌రెడ్డి పేరుతో కొనసాగుతున్న ఎత్తిపోతల పథకం నిర్వాహణ సమస్యను ఇటీవల రైతులు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం దృష్టికి తీసుకెళ్లారు. ఎత్తిపోతల పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మంత్రి 8మోటార్లను మార్చేసి కొత్త మోటార్లను ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు మోటార్లను మార్చేసి భవిష్యత్తులో సాగునీటి సమస్యలు లేకుండా చూడాలని రైతులు వేడుకుంటున్నారు.

కాంట్రాక్టర్ పట్టించుకోవడం లేదు



ఎత్తిపోతల పథకం నిర్వాహణ సమస్యలను కాంట్రాక్టర్ దృష్టికి చాలాసార్లు తీసుకెళ్లాం కాని పట్టించుకోవడం లేదు. కాంట్రాక్టర్ గడువు ముగిసిన తర్వాత రైతులే నిర్వహించుకోవాల్సి వస్తుంది. ఆలోపే మోటార్లకు మరమ్మతులు చేయించడమో, కొత్త మోటార్లను ఏర్పాటు చేయడమో చేయాలి.

గంగప్ప, రైతు, చించోలి

సాగునీటికి సమస్య ఏర్పడుతుంది



ప్రస్తుతం నిజాంసాగర్ ప్రధాన కాలువ ద్వారా వస్తున్న నీటితో నాట్లేసుకుంటున్నాం. ఒకవేళ నీటి విడుదల ఆగిపోతే యాసంగిలో సాగునీటికి సమస్య కల్గుతుంది. ఎలాంటి సమస్యలు లేకుండా 8మోటార్లు ఒకేసారి నడిచేలా మరమ్మత్తు చేయించి అందుబాటులో ఉంచాలి.

సాయన్న, రైతు, చించోలి



సీసీఎంబీ ఏమైంది?

రూ.1200కోట్ల ప్రాజెక్టు.. 180 ఎకరాల స్థలం.. తెలంగాణకు ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు.

కొలిక్కిరాని స్థల వివాదం.. ఏళ్లుగా సాగుతున్న వ్యవహారం

మానవ మూలకణాలతోపాటు పలు అంశాలపై నిరంతర పరిశోధనలు చేసే అవకాశం.. వందలాది మందికి ఉపాధి కల్పన. 11వ పంచవర్ష ప్రణాళిక కాలంలో మంజూరైనా సీసీఎంబీ ఈ రోజు వరకు ముందుకు సాగడం లేదు. భూమి కేటాయింపు వివాదం కోర్టులో కొనసాగుతున్నా.. దాన్ని పట్టించుకుని పరిష్కరించడంలో అధికారులకు తీరిక లేకుండాపోయింది. చివరకు అందులో భాగమైన రూ.300 కోట్ల ప్రాజెక్టు మన రాష్ట్రం నుంచి బెంగాల్‌కు తరలిపోయింది. ప్రస్తుతం మిగిలిఉన్న ప్రాజెక్టును ప్రారంభించడానికి తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



యాదాద్రి నుంచి యంబ నర్సింహులు:

సీసీఎంబీ (సెంటర్ ఫర్ సెల్యూలర్ అండ్ మాలిక్యులార్ బయోలజీ) పరిశోధన కేంద్రం ఏర్పాటులో తీవ్ర జాప్యం జరుగుతోంది. తెలంగాణకు అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుగా భావిస్తున్న సీసీఎంబీ ఏర్పాటుపై ఆరు నెలల క్రితం మరోమారు చర్చ ప్రారంభమైనా పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. భువనగిరి ఎంపీ బూర నర్సయ్యగౌడ్ సంబంధిత కేంద్ర మంత్రి హర్షవర్ధన్‌కు సీసీఎంబీ ప్రారంభించాలని విజ్ఞప్తి చేయడంతో ఈ ప్రక్రియలో కాస్త కదలిక వచ్చింది.



సీసీఎంబీకి కేటాయించిన స్థలం

సీసీఎంబీలో ఏం చేస్తారంటే..



ప్రధానంగా మానవుల మూల కణాలపై పరిశోధనలు చేస్తారు. వివిధ రుగ్మతల గురించే కాకుండా క్యాన్సర్ వచ్చే అవకాశాలను ముందుగానే గమనించి జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఇక్కడ జరిగే రీసెర్చ్‌ద్వారా ఉంటుంది.

ఇవీ ప్రధాన అడ్డంకులు..

సీసీఎంబీ కోసం 2008లో కేటాయించిన భూమిలో 35 ఎకరాల ప్రభుత్వ భూమి 115 ఎకరాల భూదాన్ భూమి ఉందనేది వివాదం. ఈ స్థలాన్ని 26 ఏళ్ల కిందటే ఒకరు కబ్జా చేసి ప్లాట్లు విక్రయించారని రెవెన్యూ సర్వేలో వెల్లడైంది. ఆ రియల్టర్ హైకోర్టులో కేసు వేయించి స్టే తీసుకురావడంతో ఈ ప్రాజెక్టు ఆగిపోయింది. దీంతో జిల్లా రెవెన్యూ శాఖ తిరిగి హైకోర్టులో పిటిషన్ వేసింది. సీసీఎంబీ కోసం 35 ఎకరాల ప్రభుత్వ స్థలంపోను మిగతా భూమిని కొనుగోలు చేయడానికి సీసీఎంబీ సుమారు రూ.10 కోట్లు ప్రభుత్వానికి చెల్లించింది.

అత్యంత ప్రతిష్టాత్మకం.. అయినా జాప్యం

- నల్లగొండ జిల్లాలోని బీబీనగర్ వద్ద ఈప్రాజెక్టు నిర్మాణం కోసం కేటాయించిన స్థలం స్వాధీనం వ్యవహారం కొలిక్కి రావడం లేదు. దీంతో భువనగిరి మండలం పగిడిపల్లి వద్ద మరో స్థలాన్ని సీసీఎంబీ కోసం పరిశీలించారు.
- 11వ పంచవర్ష ప్రణాళికలో చేపట్టిన ఈ ప్రాజెక్టు మరో ప్రణాళిక వరకైనా ప్రారంభమయ్యే పరిస్థితి కన్పించడం లేదు. బీబీనగర్ పక్కనే రంగాపురంలో 180 ఎకరాల్లో సీసీఎంబీని ఏర్పాటు చేయడానికి కేంద్రం అనుమతినిచ్చింది.
- 2005–09 ప్రణాళికలో ఈ మంజూరు జరిగింది. రంగాపురం వద్ద భూములపై ఆశలు పెట్టుకున్న సీసీఎంబీకి ఏళ్లుగా అవాంతరాలు ఎదురవుతూనే ఉన్నాయి.
- ప్రభుత్వం అంగీకరించడంతో రూ.1200కోట్లుతో దీన్ని నిర్మించాలనుకున్నారు. ఈ నిధులకు ప్రణాళిక సంఘం, ఆర్థిక సంఘం ఆమోదమూ లభించింది.
- 2008లో స్థలం కూడా ఎంపిక చేశారు. కానీ స్థలం విషయంలో తలెత్తిన ఇబ్బందులతో కథ మొదటికొచ్చింది. స్థలం విషయంలో ఏర్పడుతున్న అడ్డంకిని అధిగమించేందుకు భువనగిరి మండలం పగిడిపల్లి వద్ద మరో స్థలాన్ని భువనగిరి ఎంపీ బూర నర్సయ్యగౌడ్, సీసీఎంబీ డైరెక్టర్ రాకేశ్‌మిశ్రా, కలెక్టర్ అనితా రామచంద్రన్, ఆర్డీఓ ఎంవీ భూపాల్‌రెడ్డి తదితరులు పరిశీలించారు.



నిర్మల్‌లో 'తేనెశుద్ధి'

గిరిజనులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యం

నిర్మల్ నుంచి వారల్ పవన్‌కుమార్ :

మార్కెట్‌లో ఏ వస్తువునైనా కల్తీ చేసేస్తున్నారు.. ఇక తేనె విషయంలో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ రోజుల్లో నాణ్యమైన తేనె పొందాలంటే చాలా కష్టం. ఈ క్రమంలో నాణ్యమైన తేనెకు మంచి మార్కెట్ కల్పిస్తోంది జీసీసీ (గిరిజన సహకార సంస్థ). ఈ సంస్థ ఆధ్వర్యంలో నిర్మల్‌లోని సోఫినగర్‌లో తేనెశుద్ధి కర్మాగారం ఏర్పాటు చేశారు. దాదాపు రూ.రెండు కోట్లతో గతేడాది అక్టోబర్‌లో తేనెశుద్ధి కర్మాగారాన్ని ప్రారంభించారు. రోజుకు 750 కిలోల తేనెను శుద్ధిచేసే సామర్థ్యంతో ఈ కర్మాగారం ఏర్పడింది. నిర్మల్ చుట్టుపక్కల అడవుల నుంచి తేనెను సేకరిస్తున్న గిరిజనులకు ఇక్కడ దాన్ని సులువుగా విక్రయించుకునే వెసులుబాటు కలిగింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అటవీ ప్రాంతం అధికంగా ఉండడంతో నిర్మల్‌లో తేనెశుద్ధి కర్మాగారాన్ని ఏర్పాటు చేశారు.



> *“ శుద్ధి చేసిన తేనె కేజీ బాటిల్ ధర రూ.330, అరకేజీ రూ.175, పావుకేజీ రూ.100గా ధరలను నిర్ణయించారు. తేనెను విక్రయించేందుకు డిస్ట్రిబ్యూటర్లను ఏర్పాటు చేస్తున్నారు. వీటితోపాటు సొసైటీల ద్వారా విక్రయిస్తున్నారు. హైదరాబాద్‌లో దామోదరం సంజీవయ్య భవన్‌లో అందుబాటులో ఉంది. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, ఉట్నూర్, ఇచ్చోడ, జన్నారంలలో కౌంటర్లు ఉన్నాయి.*



తెలంగాణలోనే తొలి కర్మాగారం..

ఉమ్మడి రాష్ట్రంలో చిత్తూరు, రాజమండ్రిలో తేనెశుద్ధి కర్మాగారాలు ఉండగా, తెలంగాణ ఏర్పాటు తర్వాత నిర్మల్‌లో తొలి కర్మాగారాన్ని ఏర్పాటు చేశారు. అడవుల ఖిల్లాగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పేరొందడంతో పాటు నిర్మల్‌లోనూ అడవుల విస్తీర్ణం ఎక్కువగా ఉండడంతో కర్మాగారాన్ని ఇక్కడ ఏర్పాటు చేశారు. దీంతో గిరిజనులకు ఉపాధి లభించడంతోపాటు, వినియోగదారులకు నాణ్యమైన తేనె లభిస్తోంది. బహిరంగ మార్కెట్‌లో దొరికే తేనె కంటే తక్కువ ధరకే విక్రయిస్తున్నారు. దాదాపు రూ.2 కోట్లతో ఈ కర్మాగారాన్ని నిర్మించారు. ప్రస్తుతం ఇది తాత్కాలిక భవనంలో నడుస్తోంది.

గిరిజనుల నుంచి కేజీ రూ. 140 చొప్పున ముడితేనెను జీసీసీ సేకరిస్తుంది. ఇలా సేకరించిన తేనెను వివిధ దశల్లో శుద్ధి చేసి వాటిని బాటిళ్లలో నింపి విక్రయిస్తారు. బాటిళ్లలో నింపి విక్రయించేందుకు ఇప్పటికే 600 క్వింటాళ్ల తేనె సిద్ధంగా ఉందని అధికారులు చెబుతున్నారు. పూర్తిసామర్థ్యం మేరకు తేనెశుద్ధి కర్మాగారం పనిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వారు పేర్కొంటున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో స్టాళ్లను ఏర్పాటుచేసే అవకాశాన్ని పరిశీలిస్తున్నామని యూనిట్ మేనేజర్ సదానంద్ వెల్లడించారు.

గిరిజనులకు కిలోకు రూ.140



వెండితెర



ఎస్పీసీ
ప్రియా ఏసియన్ (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15
హలో
దర్శన్ (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

బోరుమోటార్ ప్రారంభం



భిక్కనూరు: మండలంలోని రామేశ్వర్‌పల్లిలో బీసీ సంక్షేమ సంఘం భవనం వద్ద వేసిన బోరుకు మోటార్ పంపును సోమవారం బిగించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నందరమేశ్, మార్కెట్ కమిటీ చైర్మన్ అమృత్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు లలితరాజలింగం, డీసీసీబీ మాజీ చైర్మన్ ఎడ్లరాజిరెడ్డి, నేతలు ఇంద్రకరణ్‌రెడ్డి, చంద్రకాంత్‌రెడ్డి, బాపురెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సిద్ధిరాములు, రాజలింగం, పెంటయ్య, మైసయ్య, బాల్‌చంద్రం తదితరులు పాల్గొన్నారు.

వైద్యుని కుటుంబానికి పరామర్శ



కామారెడ్డి క్రైం: పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు ఈశ్వర్‌దాస్ సతీమణి సరస్వతి ఆదివారం మృతిచెందగా వారి కుటుంబాన్ని ప్రభుత్వవిప్ గంపగోవర్ధన్ సోమవారం పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని ఓదార్చారు. డీసీఎంఎస్ చైర్మన్ ముజీబొద్దీన్, టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నిట్టువేణుగోపాల్‌రావు, స్థానిక నాయకులు పిప్పిరి ఆంజనేయులు, పిప్పిరి వెంకటి, గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి, గెరిగంటి లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

పూలే జయంతిని మహిళా దినోత్సవంగా నిర్వహించాలి

కామారెడ్డి అర్బన్: దేశంలో తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి జనవరి 3వ తేదీ జాతీయ మహిళా దినోత్సవంగా నిర్వహించాలని రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) జిల్లా అధ్యక్షుడు కే.రాజవర్ధన్ ప్రకటనలో పేర్కొన్నారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వవిప్



కలెక్టర్‌కు నోట్‌పుస్తకాలు అందజేస్తున్న ప్రభుత్వవిప్

సాక్షి, కామారెడ్డి: నూతన సంవత్సర శుభాకంక్షలు తెలపడానికి సోమవారం ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ కలెక్టర్ సత్యనారాయణను కలిశారు. ఈ సందర్భంగా నోటుపుస్తకాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో దోమకొండ జడ్పీటీసీ సభ్యుడు గండ్ర మధు, నాయకులు పిప్పిరి ఆంజనేయులు, వెంకట్‌గౌడ్, గాడి లింగం తదితరులున్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

కామారెడ్డిటౌన్: వ్యవసాయానికి 24 గంటలు నిరంతరంగా ఉచిత విద్యుత్ సరఫరా చేయడంలో కామారెడ్డిలో టీఆర్‌ఎస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతగా జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరాస్తా తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంగమ్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ పిప్పిరి సుష్మ, టీఆర్‌ఎస్ నాయకులు మామిండ్ల రమేశ్, పిప్పిరి ఆంజనేయులు, వెంకటి, గోపిగౌడ్, బల్వంత్‌రావు, మట్టమల్లలింగం, చంద్రశేకర్‌రెడ్డి, మాసుల లక్ష్మీనారాయణ, లింగారావు, జూకంటిప్రభాకర్ తదితరులున్నారు.

రాజంపేటలో..

రాజంపేట: మండల కేంద్రంలో టీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు లింగాల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సీడీసీ చైర్మన్ బల్వంత్‌రావు, టీఆర్‌ఎస్ ప్రచార కార్యదర్శి గంగాకిషన్, జూ కంటి మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ రవికుమార్, సర్పంచ్ పుష్పాదుర్గారెడ్డి తదితరులున్నారు.

భిక్కనూరులో..

భిక్కనూరు: మండలంలో కేసీఆర్ చిత్రపటానికి టీఆర్‌ఎస్ నేతలు క్షీరాభిషేకం చేశారు. జెడ్పీటీసీ నందరమేశ్, ఎంపీపీ తొగరి సుదర్శన్, మార్కెట్ కమిటీ చైర్మన్ అమృత్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అమృత్‌రెడ్డి, రైతు మండల సమన్వయకర్త మహేందర్‌రెడ్డి, నేతలు వంగేటి నర్సారెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

దోమకొండలో..

దోమకొండ: మండలంలో టీఆర్‌ఎస్ పార్టీ నాయకులు కేసీఆర్ చిత్రపటానికి పాలతో అభిషేకం చేశారు. జెడ్పీటీసీ మధుసూదన్‌రావు, ఎంపీపీ గంగుబాల్‌రాజవ్వ, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు కుంచాల శేఖర్, సింగిల్‌విండో చైర్మన్ నర్సారెడ్డి, సర్పంచ్ దీకొండ శారద తదితరులున్నారు.

మాచారెడ్డిలో..

మాచారెడ్డి: ఎంపీ కవిత చిత్రపటానికి సోమవారం మాచారెడ్డిలో తెలంగాణ ఎరుకల ఐక్య పోరాట సాధన సమితి నేతలు క్షీరాభిషేకం చేశారు. సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు సాయికుమార్, రాములు, రాజు, కిషన్, ఎల్లయ్య తదితరులు ఉన్నారు. రైతులకు 24 గంటలు విద్యుత్ ఇచ్చిన సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, రైతు సమన్వయ కమిటీ చైర్మన్ బూక్య నర్సింలు, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ముస్తాక్ హుస్సేన్, లక్ష్మీనర్సింహాస్వామి ఆలయ కమిటీ చైర్మన్ మిన్కూరి రాంరెడ్డి ఉన్నారు.

బీబీపేటలో

బీబీపేట: మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, టీఆర్‌ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మండలంలోని గ్రామాల సర్పంచ్‌లు గాడి లింగం, వెంకటేశం, శంకర్‌గౌడ్, వెంకట్‌గౌడ్,బాల్‌రాజగౌడ్, వెంకటరమణాగౌడ్, స్వరుపశ్రీనివాస్, డీసీసీబీ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్‌కుమార్ తదితరులున్నారు.

నూతన కార్యవర్గం



కామారెడ్డి రూరల్: మండలంలోని లింగాపూర్ ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కోడూరి పెద్ద నర్సింలు, ఉపాధ్యక్షులుగా ఇమ్మడి నర్సింలు, సెక్రటరీగా కోడూరి సిద్ధిరాములు, జాయింట్ సెక్రటరీగా చిట్టబోయిన ప్రతాప్, కోశాధికారిగా చిట్టబోయిన ప్రభాకర్, జాయింట్ కోశాధికారిగా ఇమ్మడి బాల్‌నర్సు, సలహాదారులుగా కోడూరి కృష్ణ, సమావేశం కార్యదర్శులుగా నర్సింలు, మల్లయ్య, సలహాదారులుగా రాములు ఉన్నారు.

ప్రజాసంఘాల ఐక్యవేదిక ఏర్పాటు



దోమకొండ: తెలంగాణ ప్రజా సామాజిక సంఘాల ఐక్యవేదిక (టీమాస్) మండల నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. సంఘం జిల్లా కమిటీ సభ్యులు సిద్ధరాములు కమిటీని ఏర్పాటు చేసి మాట్లాడారు. దోమకొండ మండల కమిటీ కన్వీనర్‌గా నాగారపు ఎల్లయ్య, కోకన్వీనర్‌గా ఇమ్మడి రమేశ్, కొత్తరాజు, కార్యవర్గ సభ్యులుగా జబ్బార్, దావూద్, అనిల్, చింతల రాములు, పోశయ్య, రాజు, గోసానిపల్లి భూమేశ్, రాంచంద్రం, యాదయ్య, రవి, నర్సింగ్, చంద్రమౌళి దదితరులను ఎన్నుకున్నారు.

నేడు టీమాస్ ఫోరం సమావేశం

బీబీపేట: బీబీపేట మండల కేంద్రంలోని నేడు ఉదయం 10గంటలకు వాణి విద్యాలయం స్కూలులో టీమాస్ ఫోరం సమావేశం ఉందని ఫోరం జిల్లా నాయకులు సిద్ధరాలు సోమవారం విలేకరుల సమావేశంలో తెలిపారు.

రైతు సంఘం ఎన్నిక



కామారెడ్డి రూరల్: కామారెడ్డి మండలం గర్గుల్ కొలిమి నిమ్మవారి రైతు సంఘాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా కొలిమి రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా కొలిమి సురేందర్‌రెడ్డి, కోశాధికారిగా నవీన్‌రెడ్డి, కార్యదర్శిగా నర్సారెడ్డి, సలహాదారులుగా నిమ్మదేవారెడ్డి, కొలిమి భీంరెడ్డి, ప్రతాప్‌రెడ్డి తదితరులున్నారు.

Zone Guide

లలితరైస్ ఏజెన్సీ ప్రారంభం



కామారెడ్డి క్రైం: కామారెడ్డి గాంధీగంజ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన లలిత రైస్ ఏజన్సీస్‌ను జాయింట్ కలెక్టర్ సత్తయ్య సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ సామాన్యులకు అందుబాటులో ఉండే ధరలతో బియ్యం విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు ఎల్లంకి శ్రీనివాస్, గంగరాజు, పి.శ్రీనివాస్, సంతోష్, లలిత, బ్రాండ్ మార్కెటింగ్ ప్రతినిధులు పీఎస్సీ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

మాచారెడ్డి: కామారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ అజీజ్ ముద్రించిన టీఆర్‌ఎస్–2018 క్యాలెండర్లను సోమవారం ప్రభుత్వవిప్ గంపగోవర్ధన్ ఆయన నివాసంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ చైర్మన్ బూక్య నర్సింలు, మండలశాఖ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, లక్ష్మీనర్సింహాస్వామి ఆలయ చైర్మన్ మిన్కూరి రాంరెడ్డి, నేతలు హంజీనాయక్, రమేశ్‌నాయక్, హేమ్లానాయక్, బాబు ఉన్నారు.

శ్రీరాంనగర్‌కాలనీ ఆర్యవైశ్య కమిటీ ఎన్నిక



కామారెడ్డిటౌన్: కామారెడ్డి పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీ ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా యెల్లంకి మురళయ్య, ప్రధాన కార్యదర్శిగా కోశాధికారిగా ఎర్రం నాగరాజు, ఉపాధ్యక్షుడిగా గంగాప్రసాద్, రాఘవులు, సహాయ కార్యదర్శులుగా రాములు, సత్యం, గౌరవ అధ్యక్షుడిగా పోకల శంకరయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

ఇంటర్వ్యూ



నాగరాజు
ఐసీటీసీ కౌన్సెలర్
అంశం : హెచ్‌ఐవీ- వైద్యసేవలు

కామారెడ్డిటౌన్:

- ఐసీటీసీ సెంటర్‌లో హెచ్ఐవి నివారణకు బాధితులకు ఎలాంటి సేవలు అందిస్తున్నారు.
- ఐసీటీసీ కేంద్రం ద్వారా హెచ్ఐవి నివారణకు బాధితులకు కౌన్సెలింగ్ ఇస్తాం. వారి పేర్లను గోప్యంగా ఉంచుతాం. వారికి మనోధైర్యాన్ని ఇస్తాం. వ్యాధి పట్ల అవగాహన, ఆరోగ్య సలహాలు, జాగ్రత్తలను వివరిస్తాం. అంగీకార పత్రం తర్వాత చికిత్సలను ప్రారంభిస్తాం.
- ఐసీటీసీ సెంటర్‌లో హెచ్‌ఐవీ పరీక్షలు సక్రమంగా నిర్వహిస్తున్నారా?
- ఏరియాఆస్పత్రుల్లో ఐసీటీసీ సెంటర్‌లో ప్రతీ నెల గర్భిణీలు 700 నుంచి 800 మందికి, సాధరణ వ్యక్తులకు 500–800 మంది వరకు వైద్యుల సిఫారసు మేరకు హెచ్‌ఐవీ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నాం.
- ప్రతీనెల వ్యాధి పాజిటివ్ కేసులు ఎన్ని గుర్తిస్తున్నారు...? అధికారి: ఇప్పటికే 80 శాతం ప్రజలకు పూర్తిగా ఈ వ్యాధిపట్ల అవగాహన వచ్చింది. యేటా కేసులు తగ్గుముఖం పడుతున్నాయి. ఏరియాస్పత్రిలో నెలకు 0.02 శాతం కేసులు 10 నుంచి 12 మంది కేసులు నమోదవుతున్నాయి.
- మందులు అందుబాటులో ఉన్నాయా...?
- ఐసీటీసీ సెంటర్‌లో వ్యాధి నిర్ధారణ తర్వాత ఏఆర్‌టీ సెంటర్‌లో వారికి పూర్తిగా ఉచితంగా మందులు అందిస్తున్నాం. అవసరమైన మందులు అన్ని ఉన్నాయి.

Why is the right kidney lower than..



P. Neelakantaiah
School Assistant.

Excretion - The wastage disposing system

Chemical reactions occur in the cells of living organisms all the time to carry out the life process. The sum of these reactions is called 'Metabolism'. Metabolism produces useful products as well as toxic by-products. These toxic substances have to be removed as they are harmful if allowed to accumulate. The removal of metabolic waste products from the body of an organism is known as 'Excretion'.

The major excretion products are CO_2, excess water and Nitrogen compounds like ammonia, urea, uric acid etc.

Keywords

Afferent arteriole: After entering the kidney, the renal artery divides and enters into each nephron as afferent arteriole and forms glomerulus.

Anticoagulant: The biochemical substance which prevents blood clotting is called 'anticoagulant'.

Alkaloid: These are nitrogenous by products and poisonous biochemicals stored in different parts of the plants.

Creatinine: This is one of the organic substances present in the urine along with other substances.

Calyces: In the medulla of kidney there are inverted pyramids. The broad end of each pyramid is branched. It appears like sepals of a flower and is called 'calyces'.

Dialyser: The apparatus through which blood is purified undercontrolled conditions. This is used for the patients who suffer from kidney damage.

Efferent arteriole: The arteriole of renal artery which is coming out of glomerulus is called 'efferent arteriole'.

Haemodialysis: The process of purifying the blood of a person with damaged kidneys by a dialysis machine is called 'haemodialysis'.

Micturition: Elimination or excretion of urine from urinary bladder is called 'micturition'. This is due to action of sphincter muscles in the bladder.

Podocyte cells: A single layer of squamous epithelial cells lining the glomerulus in Bowman's capsule.

Urochrome: The coloured pigment which gives amber colour to the urine.

Dializing fluid: The fluid present in the dialyzer apparatus of dialysis process. Nitrogenous wastes are absent in dialyzing fluids. So it can help to remove nitrogenous wastes from the blood easily there by purifying the blood.

Hilus: The concaved structure or a fissure present in the inner side of the kidney is know as Hilus. It is the point for the entry of a renal artery and exit of renal vein and ureter.

Hypertonic urine: The primary urine from which 75% of water content is removed in the PCT is called 'hypertonic urine'. In the presence of vasopressin the reabsorption of water takes place.

Metabolic activities: Anabolic and Catabolic activities are collectively called as metabolic activities.

Malpighian body: It is the main part of nephron. It comprises of Bowman's capsule and Glomerulus.

Primary urine: Filtrate from the glomerulus is called 'primary urine' which is almost equal to blood in chemical composition except the presence of blood cells.

Renal vein: It carries deoxygenated blood.

Tubular reabsorption: The peritubular capillaries around PCT reabsord the useful components of primary urine such as Glucose, Amino acids, Vitamin C, Potassium, Calcium, Sodium chlorides and 75% of water.

Urinary bladder: It is a median, pear shaped and distensible sac present in the pelvic part of the abdomen, It stores 300-800 ml of urine temporarily.

Vasopressin: It is the hormone (hormone secreted by pituitary). It is secreted only when concentrated urine is to be passed out.

Important Questions&Answers

1. Why is the right kidney lower than the left kidney?

A. The right kidney is lower than the left kidney due to the presence of the largest digestive gland liver on the right side.

2. Write the excretory organs for the following animals.
a) Annelida b) Echinodermata
c) Protozoa d) Arthropoda

A. a) Annelida-Nephridia
b) Echinodermata-Water vascular system.
c) Protozoa-Simple diffusion
d) Arthropoda - Green glands, Malphighian tubules

3. Distinguish between primary and secondary metabolites.

Primary metabolites

i) The bio-chemical substances which are required for normal growth and development are called 'primary metabolites'.
ii) Carbohydrates, fats and proteins are the example of primary metabolites.

Secondary metabolites

i) The biochemical substances which are not required for growth and development are called 'secondary metabolites'.
ii) Alkaloids, tannins, resins, gums, latex



etc., are the examples of secondary metabolites.

4. Name different excretory organs in human body and excretory material generated by them.

A. Excretory organs in human body and excretory materials generated by them are:


Excretory organs	Excretory material, generated
Kidneys	Urine
Skin	Sweat
Lungs	CO_2 and water
Liver	Bile pigments (Bilirubin and Biliverdin)
Intestine	Excess salts of calcium, magnesium and iron
Mouth	Small amount of nitrogenous wastes through saliva
Eyes	Small amounts of nitrogenous wastes

5. In winter season excessive repeated urination occurs. Why does it happen?

A. i) In winter season the muscles contract to cope up with cold.
ii) As a result the body produces more that heat to regulated the body temperature.
iii) That means the rate of metabolic activities increases and more urine is produced.
iv) Due to cool atmosphere, the sweat production is also reduced.
v) Therefore as it is the only way to excrete excess water salt in winter season excessive repeated urination occurs.

6. Observe the diagram and describe the process of dialysis.

A. i) Dialysis machine is used to filter the blood of a person when both kidneys are damaged. The process is called 'haemodialysis'.
ii) In this process blood is taken out from the main artery, mixed with an anticoagulant, such as heparin, and then pumped into the apparatus called dialyzer.



iii) In this apparatus blood flows through channels or tubes.
iv) These tubes are embedded in the dialyzing fluid.
v) The membrane separates the blood flowing inside the tube and dialyzing, which has the same composition as that of plasma, except the nitrogenous wastes.
vi) As nitrogenous wastes are absent in dialyzing fluids, these substances from the blood move out freely, there by cleaning the blood of its wastes.
vii) This process is called 'dialysis'.

7. Analyse the following information and answer the questions.

Alkaloids	Part of plant	Uses
Quinine	Bark	Anti malarial drug
Nicotine	Leaves	Insecticide
Morphine	Fruits	Pain killer, sedative
Caffeine	Seeds	Central Nervous System stimulant
Pyrethroids	Flowers	Insecticides
Scopolamine	Fruits, flowers	Sedative

i) Which parts of the plants are used as alkaloids?
A. Bark, leaves, flowers, seeds, stem etc.
ii) What are the alkaloids which are used to control the diseases that occur in plants?
A. Nicotine and Pyrethroids.
iii) Name the parts of the plant from which we get alkaloids used as sedative
A. Fruits and flowers
iv) Name the alkaloid which is used to prevent malaria.
A. Quinine

How is the girl related to the boy?

BLOOD RELATIONS

In this chapter a relationship between two persons is to be established based on a single statement or relationship within the whole family based on a group of statements.

First let us look at the relations:

» Father's or mother's son: Brother
» Father's or mother's daughter: Sister
» Father's or mother's father: Grandfather
» Father's or mother's mother: Grandmother
» Father's or mother's brother: Uncle
» Father's or mother's sister: Aunt
» Uncle's or aunt's son or daughter: Cousin
» Brother's or sister's son: Nephew
» Brother's or sister's daughter: Niece
» Brother's wife: Sister-in-law
» Sister's husband: Brother-in-law
» Son's or daughter's son: Grandson
» Son's or daughter's daughter: Granddaughter
» Son's wife: Daughter-in-law
» Daughter's husband: Son-in-law

Family Tree:

The relations among the members of a family can be represented in a family tree. The following method is used to represent the relations.

1) A male member is represented by a (+) sign and a female is represented by a (–) sign.
2) A parent-child relationship is denoted by a vertical or diagonal line where parent is at the top and child is at the bottom.
Parent | Child (or) Parent / Child
3) A wife and husband relation is denoted by a double arrow between them. (husband ⇔ wife)
4) A sibling relation (brother - brother / brother - sister / sister - sister) relation is represented by a horizontal line between them. (brother —— sister)
5) If data is insufficient to draw a conclusion, then it is denoted by a question mark (?).

MODEL PROBLEMS

1. Introducing a girl, a boy says, "She is the daughter of my father's only brother-in-law". How is the girl related to the boy?
1) Sister-in-law
2) Granddaughter
3) Cousin 4) Daughter
5) None of these

2. Pointing to Sam in a photograph Samridhi said, "His brother's father is the only son of my grandfather." How is Samridhi related to the Sam in the photograph?
A) Mother B) Aunt





C) Sister D) Daughter
1) D 2) B 3) A
4) C 5) None of these

3. Rahul said, "The boy in that picture is the brother of the daughter of my paternal grand- father's only son". How is the boy in the picture related to Rahul?
1) Cousin 2) Father
3) Nephew 4) Brother
5) None of these

4. Pointing to the photograph of a woman, Rohit said, "The woman in the photograph is the mother of the only daughter-in-law of my mother." How is the woman related to Rohit?
1) Aunt 2) Wife
3) Daughter 4) Mother-in-law
5) Daughter-in-law

Directions (5-6): Study the following information carefully and answer the questions given below:

U is the sister of S. S is the son of Y. Y is the only child of D. D is married to X. D is the sister of P.

5. If T is the daughter-in-law of X, how T is related to S?
1) Father 2) Sister
3) Mother 4) Cousin
5) Cannot be determined

6. How is D related to U?
1) Cannot be determined
2) Grandfather 3) Uncle
4) Grandmother 5) Aunt

Directions (7-11): Study the following information carefully and answer the questions given below:

Seven people - P, Q, R, S, T, U and V - are related to each other in some or the other way. Each person is different age, but not necessarily in the same order.

(Note : It is assumed that the husband is older than the wife.)

T is older than V but younger than U. P is the mother of Q. R is the sister-in-law of P. R is unmarried. T is the daughter-in-law of S. S is the eldest member of the family. U is the father of only R and V. U does not have any sibling. V does not have any son. R is older than V. The third eldest member of the family is 54 years old. The youngest member of the family is 4 years old.

7. If in the given arrangement, Q + V = 31, then what is the possible age of R?
1) 27 2) 56 3) 23
4) 59 5) 30

8. If P is 24 years old, what will be the sum of ages of P and T?
1) 28 2) 78 3) 64
4) 49 5) 75

9. How is T related to Q?
1) Grandmother 2) Granddaughter
3) Aunt 4) Mother-in-law
5) Mother

10. If M is married to S, then how is S related to R?
1) Grandmother 2) Granddaughter
3) Grandfather 4) Uncle
5) Cannot be determined

11. Who amongst the following is/are younger than V?
1) Both P and U
2) Only Q 3) Only P
4) Both P and Q 5) No one

Prepared By:
N. Nagireddy, *Subject Expert*

Key & Explanation


1) My father's only brother-in-law ⇒ My only uncle
∴ Daughter of ***my father's only brother-in-law*** ⇒ daughter of ***my only uncle***
Daughter of my only uncle ⇒ My cousin
Therefore the boy says the girl is his cousin. ***Ans:*** 3

2) His brother's father ⇒ his father
Only son of my grandfather ⇒ my father
∴ "His brother's father is the ***only son of my grandfather***" ⇒ "His father is ***my father***"
⇒ Both Sam and Samridhi have same father.
∴ Sam and Samridhi are siblings in which Sam is male and Samridhi is female.
⇒ Samridhi is Sam's sister. ***Ans:*** 4


3) My paternal grandfather's only son ⇒ my father
Daughter of ***my paternal grandfather's only son*** ⇒ daughter of ***my father***
∴ Daughter of my father ⇒ My sister
Brother of my sister ⇒ My brother ***Ans:*** 4

4) Only daughter-in-law of my mother ⇒ My wife (∵ statement is given by a male)
∴ Mother of **only daughter-in-law of my mother** ⇒ Mother of **my wife**
Mother of my wife ⇒ My mother-in-law
∴ The woman in photograph is Rohit's mother-in-law. ***Ans:*** 4


(5-6):
U is the sister of S ⇒ U —— S
S is the son of Y ⇒ Y / S+
∴ U is the daughter of Y ⇒



Y is the only child of D and D is married to X ⇒




D is the sister of P ⇒ D —— P
∴ X is a male
Now combining the relations




5) If 'T' is daughter-in-law of X, then 'T' should be the wife of Y and hence the mother of S. ***Ans:*** 3

6) 'D' is the mother of parent of 'U'. Therefore D is the grandmother of U. ***Ans:*** 4


(7-11):
T is older than V but younger than U
⇒ T > V and U > T
∴ U > T > V
P is mother of Q and R is sister-in-law of P.




⇒ P, R > Q
T is the daughter-in-law of S and S is eldest member of family.



U is the father of only R and V. Therefore V got married to P.



U doesn't have any sibling means U should get married to T.



R is older than V
⇒ S > U > T > R > V > P > Q
∴ T = 54 Q = 4

7) If Q + V = 31 ⇒ V = 31 – 4 = 27
S > R > V
⇒ 54 > R > 27
The possible value of 'R' from the options is 30 ***Ans:*** 5

8) T = 54 P = 24
∴ P + T = 78 ***Ans:*** 2


9) T is the grandmother of Q. ***Ans:*** 1

10) If M is married to S, S is the husband (As S is eldest in the family) and M is the wife. Hence S is the grandfather of R ***Ans:*** 3

11) Both P and Q are younger than V ***Ans:*** 4

నాన్నా చెప్పవా

తేనెటీగలు ఎంత దూరం ప్రయాణిస్తాయి?



సృష్టిలో....తమకు కావలసిన వాటి కోసం బాగా శ్రమపడే జీవుల్లో తేనెటీగ కూడా ఒకటి. కొన్ని భౌతిక మరియు రసాయనిక చర్యల సాయంతో తేనెగా మారే పూల మకరందం కోసం ఇవి ప్రతిరోజూ అనేక మైళ్ళ దూరం ప్రయాణిస్తాయి.

తేనెటీగల శరీరంలో 'హనీస్టమక్' అనబడే ఒక ప్రత్యేకమైన ఉదరం ఉంటుంది. తాము సేకరించే మకరం దాన్ని తేనెటీగలు ఈ భాగంలోనే నిల్వ ఉంచుతాయి. అయితే ఇందులో కేవలం 60–70 మిల్లీగ్రాముల మకరందాన్ని మాత్రమే ఇవి ఉంచుకోగల్గుతాయి. ఈ కొద్దిపాటి మకరందం కోసం ఒక తేనెటీగ 1500 నుంచి 2000 దాకా పూలను సందర్శించాల్సి వస్తుంది. మొత్తానికి ఒక చెంచాడు తేనెను ఉత్పత్తి చేయడం కోసం ఒక తేనెటీగ 4000కు పైగా పూల నుంచి మకరందాన్ని సేకరించాలి. అంటే ఒక కిలో తేనెను ఉత్పత్తి చేసేందుకై తేనెటీగలు ఒక లక్షన్నరకు పైగా పూలను సందర్శించాల్సి ఉంటుంది.

పూల నుంచి మకరందాన్ని సేకరించడం కోసం సాధారణ తేనెటీగలు 2 మైళ్ల దాకాపోతే, పెద్ద తేనెటీగలు 3 మైళ్ల దూరం దాకా పోతాయి. తమ నివాస ప్రాంతం నుండి దశల వారీగా ఇంత దూరం దాకా పోవడం ఒక ఎత్తైతే, ఈ పరిధిలో ఒక పువ్వు నుంచి మరో పువ్వుకి పోవడం ఇంకో ఎత్తు.

కూలీ తేనెటీగలు (సంచార రకాలని) పొద్దున్నే తమ గూటిని వదిలిపెట్టి, సూర్యాస్తమయం అయ్యేదాకా మకరం దాన్ని సేకరిస్తూనే ఉంటాయి. ఈ పద్ధతిలో ఒక్కో తేనెటీగ తన జీవితకాలంలో ఒక టేబుల్‌స్పూన్ అంత తేనెను ఉత్పత్తి చేయగల్గుతుంది.

ఒక్కో తేనెపట్టులో 10వేల నుంచి 90 వేల దాకా తేనెటీగలు వుంటాయి. వీటిలో కూలీ తేనెటీగలు ఒక కిలోగ్రాము తేనె ఉత్పత్తి కోసం తమ జీవిత కాలంలో సుమారు 6.66 లక్షల మైళ్ల దూరం ప్రయాణిస్తాయి. అంటే సుమారు 11లక్షల కిలోమీటర్ల దూరమన్న మాట! అంటే ఈ భూగోళాన్ని భూమధ్యరేఖ మీదుగా సుమారు 25 సార్లు చుట్టి వచ్చినంత దూరమన్న మాట!

అన్నట్లు సాధారణంగా తేనెటీగలు గంటకు 11.6 కి.మీ.ల వేగంతో ప్రయాణించగల్గుతాయి. వేగంగా ప్రయాణించగలిగే కీటకాలలో వీటిది 10వ స్థానం.




అంకెలు కలపండి రంగులు వేయండి








ఈ రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.



చుట్టూ ఉన్న బొమ్మలతో మధ్యలో ఉన్న పజిల్‌ను పూరించండి.



W	I	H	V	V	A	X	R	N	R	Z	G	O	A	L	S	A	Z	Y	F
G	R	B	K	G	Z	T	Y	Z	I	Z	Z	J	Q	C	O	M	P	X	B
M	D	M	B	T	B	K	T	P	X	N	S	L	T	K	C	X	X	W	T
M	I	Q	C	R	A	E	Y	W	E	N	O	Z	J	K	S	K	R	N	H
L	P	D	M	V	X	P	N	Z	J	L	O	V	Z	V	Y	D	Z	Q	G
G	P	E	X	A	X	K	O	Q	N	C	O	U	N	T	D	O	W	N	I
F	V	Z	N	D	S	S	M	B	P	C	Y	W	V	F	T	W	F	B	N
T	R	S	P	S	P	A	R	K	L	E	R	S	H	Q	T	O	J	A	D
P	J	O	L	B	Y	V	M	S	Y	L	N	N	N	R	C	A	F	L	I
Y	L	P	E	N	S	K	R	O	W	E	R	I	F	Z	N	Y	C	L	M
X	J	K	E	B	D	P	P	G	W	B	K	N	J	U	G	J	W	O	J
W	I	S	C	F	S	F	L	D	B	R	G	P	A	J	E	X	A	O	K
Q	S	C	A	O	W	D	J	R	M	A	W	R	T	J	H	Q	H	N	C
F	R	Q	K	J	N	W	P	A	R	T	Y	P	O	P	P	E	R	S	O
K	E	P	A	U	J	F	G	X	M	I	Z	X	R	T	S	X	K	Q	L
V	E	N	R	I	Y	E	E	B	G	O	Q	Y	I	U	P	H	K	Y	C
Y	H	I	S	I	R	E	O	T	J	N	O	I	T	U	L	O	S	E	R
Q	C	S	H	A	P	P	Y	G	T	B	O	U	V	C	D	L	R	Z	G
R	M	Q	G	Q	X	Y	B	N	O	I	S	E	M	A	K	E	R	G	F
N	A	E	N	K	V	K	T	Y	F	H	R	R	A	Y	R	Y	I	A	V

Countdown	Celebration	New Year	Party Poppers
Confetti	Fireworks	Clock	Noisemaker
Midnight	January	Cheers	Resolution
Balloons	Happy	Goals	Sparklers

కింద కొన్ని పదాలు ఉన్నాయి. ఈ పజిల్‌లో ఆ పదాలు ఎక్కడ ఉన్నాయో కనిపెట్టండి చూద్దాం!




సీఎం కేసీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి


గ్రూప్‌-1 అధికారుల సంఘం అధ్యక్షుడు మామిడి చంద్రశేఖర్‌గౌడ్


శుభాకాంక్షలు తెలుపుతున్న బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి పోచారం



ఎంపీ కవితకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా

సీఎంకు జిల్లా నేతల శుభాకాంక్షలు

నిజామాబాద్‌అర్బన్/ఆర్మూర్/బాన్సువాడ: రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావును సోమవారం క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి వెంట దేశాయిపేట పీఏసీఎస్ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎంలు కడియం శ్రీహరి, మహమూద్ అలీలను సైతం మంత్రి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మిషన్ భగీరథ వైస్ చైర్మన్, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, గ్రూప్‌-1 అధికారుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి చంద్రశేఖర్‌గౌడ్‌లు సీఎం కేసీఆర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

పింఛన్ల కోసం పడిగాపులు



బ్యాంకుల్లో నగదు కొరతతో పోస్టాఫీసుల వద్ద పింఛన్ లబ్ధిదారులకు గంటల తరబడి పడిగాపులు తప్పడం లేదు. బాల్కొండ మండల కేంద్రంలో సోమవారం నూతన సంవత్సరం రోజు లబ్ధిదారులు గంటల తరబడి వేచి చూశారు. నగదు పూర్తిస్థాయిలో బ్యాంకుల నుంచి అందకపోవడంతో కొద్ది మందికే పింఛన్లు అందించారు. నగదు కొరతను తీర్చాలని లబ్ధిదారులు వేడుకుంటున్నారు. - బాల్కొండ

విద్యార్థులతో సహపంక్తి భోజనం


సహపంక్తి భోజనం చేస్తున్న కలెక్టర్, జేసీ

కామారెడ్డి కలెక్టర్ సత్యనారాయణ సోమవారం కామారెడ్డి పట్టణంలోని ఎస్సీ హాస్టల్‌కు వెళ్లి విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో జిల్లా బీసీ, ఎస్సీ సంక్షేమ అధికారులు దేవిదాస్, అంజయ్య, ఏఎస్ డబ్ల్యూవో శంకరయ్య, సంక్షేమాధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. - సాక్షి, కామారెడ్డి

ఆస్పత్రి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

- మృతశిశువు జననానికి మోస్రా ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యమే కారణం
- బాధితుల ఆందోళన
- విచారణ చేపట్టిన డిప్యూటీ డీఎంహెచ్‌వో


మోస్రా ఆస్పత్రి వద్ద ఆందోళన చేస్తున్న బాధితులు

శిశువు మృతదేహం

వర్ని(బాన్సువాడ): వర్ని మండలంలోని మోస్రా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యం వల్ల మృతశిశువు జన్మించిందని ఆరోపిస్తూ సోమవారం బాధితులు ఆందోళన చేశారు. ప్రసవం చేయడంలో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మోస్రా గ్రామానికి చెందిన మేకల పద్మ గర్భిణిగా ఉన్నప్పటి నుంచి స్థానిక ఆస్పత్రిలోనే పరీక్షలు చేయించుకుంది. ఈ నేపథ్యంలో శనివారం పద్మకు నొప్పులు వచ్చే పరిస్థితి ఉండడంతో హెల్త్ అసిస్టెంట్‌కు ఫోన్ చేసి తాము కూనిపూర్‌లో ఉన్నామని, ఇక్కడి నుంచి వర్ని ఆస్పత్రి దగ్గరగా ఉంటుందని అక్కడికి వెళతామని చెప్పారు. ఐతే మోస్రాలోనే ప్రసవం చేస్తాం. ఇక్కడికే రావాల్సిందిగా చెప్పడంతో మోస్రా ఆస్పత్రికి ఉదయం 11 గంటలకు చేరుకున్నారు. ఇక్కడ అవసరమైన ఇంజక్షన్లు లేవని చెప్పడంతో పద్మ భర్త నరేశ్ ప్రైవేటు మెడికల్ నుంచి ఆరు ఇంజక్షన్లు కొనుగోలు చేసి తెచ్చి ఇచ్చాడు. సుమారు మూడు గంటల పాటు ప్రసవం కోసం ప్రయత్నించారు. సిబ్బంది ఇష్టంవచ్చినట్లు వ్యవహరించారని బాధితురాలు వాపోయింది. అలాగే నొప్పులతో ఇబ్బంది పడుతున్న గర్భిణిని అలాగే వదిలేసి ఆస్పత్రి సిబ్బంది మధ్యాహ్నం భోజనాలు చేశారని, అనంతరం తమతో డెలివరీ చేయడం కాదని, నిజామాబాద్ తీసుకెళ్లాల్సిందిగా సూచించారు. 108 అంబులెన్స్‌లో ఆస్పత్రికి వచ్చినప్పటికీ ఆస్పత్రి ముందు అడ్డంగా ఉన్న కారును తీయడానికి తీవ్రజాప్యం చేశారని వారు ఆరోపించారు. నిజామాబాద్ ఆస్పత్రిలో పరీక్షలు నిర్వహించి సాధారణ ప్రసవం చేశారని, మృతశిశువు అప్పగించారని వాపోయారు. మోస్రా ఆస్పత్రిలో ప్రసవం చేయడంలో నిర్లక్ష్యం, తీవ్రజాప్యం వల్ల బిడ్డ కడుపులోనే మృతి చెందాడని వారు ఆరోపించారు. సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితులకు బీజేపీ, సీపీఎం నాయకులు మద్దతు పలికారు. విషయాన్ని ఫోన్‌లో డిప్యూటీ డీఎంహెచ్‌వోకు సమాచారం అందించారు.

డిప్యూటీ డీఎంహెచ్‌వో విచారణ

మోస్రా పీహెచ్‌సీ ఆస్పత్రి సిబ్బందిపై ఆరోపణల నేపథ్యంలో సోమవారం డిప్యూటీ డీఎంహెచ్‌వో విద్య ఆస్పత్రికి వచ్చి విచారణ చేపట్టారు. బాధితులతో మాట్లాడి వివరాలు సేకరించారు. ప్రసవం కోసం ఆస్పత్రికి వచ్చిన సమయంలో సిబ్బంది ఎవరెవరు ఉన్నారని ప్రశ్నించారు. వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై నివేదిక తయారు చేసి చర్యల నిమిత్తం జిల్లా వైద్యాధికారికి అందజేస్తామని ఆమె తెలిపారు.

ఇలాంటి ఘటనలు పునరావృతం కావద్దు

ప్రభుత్వం మంచి లక్ష్యంతో ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాలు ప్రోత్సహిస్తుంటే మోస్రా ఆస్పత్రి సిబ్బంది సేవలు అందించడంలో తీవ్రనిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని బీజేపీ నాయకులు ఆరోపించారు. ఈ మేరకు డిప్యూటీ డీఎంహెచ్‌వోకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బాధ్యుతలపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

ఘనంగా 'పోచారం' శతాబ్ది ఉత్సవాలు

- ప్రాజెక్టు వద్ద ప్రత్యేకపూజలు చేసిన పార్టీల నాయకులు


పోచారంప్రాజెక్టు వద్ద గంగమ్మతల్లికి పూజలు చేస్తున్న అఖిలపక్షం నాయకులు

నాగిరెడ్డిపేట: నాగిరెడ్డిపేట, ఎల్లారెడ్డి మండలాల వరప్రదాయిని అయిన పోచారం ప్రాజెక్టు నిర్మించి వందేళ్లు పూర్తయిన నేపథ్యంలో సోమవారం వివిధ పార్టీల ఆధ్వర్యంలో ప్రాజెక్టు శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డిపేట కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ నాయకులు మండల కేంద్రం నుంచి బైక్ ర్యాలీతో పోచారం ప్రాజెక్టుకు చేరుకున్నారు. ప్రాజెక్టు ఒడ్డున గంగమ్మతల్లికి ప్రత్యేకపూజలు చేశారు. దీంతోపాటు ఆయకట్టు రైతులకు గంగమ్మతల్లి ఆశీస్సులు ఉండాలని కోరుతూ ప్రాజెక్టు వద్ద సర్వమత ప్రార్థనలు చేశారు. అనంతరం ప్రాజెక్టు వద్ద ఉన్న అథితిగృహంఎదుట కేకును కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం బస్టాండ్ వద్ద సైతం కేక్ కట్‌చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లమడుగు సురేందర్, నాయకులు ఒడ్డేపల్లి సుభాష్ రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నాగిరెడ్డిపేట, ఎల్లారెడ్డి మండలాల మాజీ జెడ్పీటీసీ సభ్యులు సయరాజ్, గయాజొద్దీన్, ఇరుమండలాల అఖిలపక్ష నేతలు నర్సింలు, మనోహార్‌రెడ్డి, విఠల్‌గౌడ్, రవిగౌడ్, ధనుంజయ్, కుడుముల సత్యం, చెన్న లక్ష్మణ్, జనార్దన్‌రెడ్డి, వాసిరెడ్డి, మల్లారెడ్డి, ఫారూక్, మల్లేశం పాల్గొన్నారు.





పిట్లం: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో సెప్టిక్ ట్యాంక్ నిండి పోయి మరుగుదొడ్డు నిరుపయోగంగా మారాయి. దీంతో ప్రయాణికులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి మరుగుదొడ్ల సమస్య పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు. –ఫొటో పంపినవారు: షబ్బీర్, పిట్లం

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 9951907862
9705346578

జోరుగా.. హుషారుగా..!

- మిన్నంటిన 'కొత్త' సంబురాలు
- కిటకిటలాడిన ఆలయాలు
- భారీగా తరలిన భక్తులు







పోలీస్ స్టేషన్లో కేక్ కట్ చేస్తున్న సీఐ శేఖర్‌రెడ్డి, బాలసదన్‌లో సంస్థ సభ్యులు.. సాయి ఆలయంలో భక్తుల సందడి

బాన్సువాడ: కొత్త సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా ఆది, సోమవారాల్లో ప్రజలు వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. బాన్సువాడతో పాటు బీర్కూర్, నస్రుల్లాబాద్, కోటగిరి, వర్ని, రుద్రూర్ మండలాల్లో వేడుకలు మిన్నంటాయి. రాత్రి 12 గంటలు దాటిన వెంటనే ట్రాన్స్‌కో వారు విద్యుత్ సరఫరాను నిలిపివేసారు. సుమారు నిమిషం పాటు విద్యుత్ సరఫరాను నిలిపి ఆ తర్వాత ప్రారంభించడంతో అందరూ కేరింతలు వేశారు. పట్టణంలోని బేకరీలు, హోటళ్లు యువకులతో నిండిపోయాయి. మిఠాయి దుకాణాలకు భలే గిరాకీ అయింది. గ్రీటింగ్ కార్డులు పంచి పెట్టారు. రెండు రోజులు సెలవు కావడంతో విద్యార్థులు, వ్యాపారులు ఉత్సాహంగా కొత్త సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. తమ ఇండ్ల వద్ద మహిళలు రంగురంగుల ముగ్గులు వేసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. చర్చిలు, మందిరాల్లోనూ ప్రత్యేక పూజలు చేశారు. కొత్త సంవత్సరంలో అన్నీ సవ్యంగా జరగాలని వారు వేడుకొన్నారు. వైన్స్ షాపులు మందు ప్రియులతో నిండిపోయాయి. బాన్సువాడ పోలీస్ స్టేషన్లో సీఐ శేఖర్‌రెడ్డి కేక్ కట్ చేసి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.

ఆలయాలకు భక్తుల తాకిడి

నస్రుల్లాబాద్: మండలంలోని పలు ఆలయాల్లో భక్తులు పోటెత్తారు. మండలంలో ని నెమ్లి శ్రీషిర్డిసాయి మందిరంలో నూతన సంవత్సరం సందర్భంగా ఉమ్మడి జిల్లా ప్రజలు సాయినాథుడిని దర్శించుకున్నారు. దుర్కిలోని అతి ప్రాచీనమైన సోమలింగాల ఆలయాన్ని భక్తులు సందడి చేశారు. ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా సాయినాథుడిని వేల సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు భజనలు, భక్తి గీతాలు పాడుతూ, భగవంతుడిని ప్రార్థించుకున్నారు.

బాలసదన్‌లో నూతన వేడుకలు..

బాన్సువాడ టౌన్: సామాజిక ఆశయ సాధన సేవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం బాలసదన్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక ఆశయ సాధన సేవ సంఘం అధ్యక్షుడు సందుల గంగారాం మాట్లాడారు. 2018లో విద్యార్థులందరు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. బాగా చదివి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థులు లక్ష్యంతో చదవాలన్నారు. ప్రిన్సిపాల్ లక్ష్మీబాయి ఉన్నారు.

ఆలయాలు, చర్చిల్లో భక్తుల పూజలు



ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

పిట్లం: మండల కేంద్రంలోని సీఎస్ఐ చర్చిలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. 31 రాత్రి 12 గంటలకు పాస్టర్ రవి చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ తినిపించారు. సోమవారం నూతన సంవత్సరం ప్రార్థనలు చేసి క్రైస్తవులకు సందేశాన్ని వినిపించారు. మండల కేంద్రంలోని సాయిబాబా, అయ్యప్ప, వేంకటేశ్వరస్వామి ఆలయాలు సోమవారం భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో యువకులు 31 రాత్రి సౌండ్ బాక్సులు ఏర్పాటు చేసుకుని నృత్యాలు చేస్తూ కేరింతలు కొట్టారు. అర్ధరాత్రి కేక్ కట్ చేసి పంచుకుంటూ యువకులు, ప్రజాప్రతినిధులు ఒకరికొకరు కొత్తసంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

శ్రీవారి చెంత బారులు తీరిన భక్తులు



బీర్కూర్: మండలంలోని తిమ్మాపూర్‌లో గల శ్రీవేంకటేశ్వర ఆలయంలో భక్తులు బారులు తీరారు. ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరించు కొని ఉదయం నుంచి భక్తులు స్వామిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో మొత్తం స్వామి నామ స్మరణ చేస్తూ భజనలు చేశారు. చిన్న తిరుపతిగా పేరొందిన తిమ్మాపూర్ శ్రీవేంకటేశ్వరాలయానికి జిల్లా నలుమూలల నుంచి భక్తులు తరలి వచ్చారు. ఈ ఏడాదంతా సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి సన్నిధిలో గడిపారు.

న్యూస్ బాక్స్

శబరిమలలో అన్నదానానికి బియ్యం సరఫరా



బిచ్కుంద: అయ్యప్ప స్వామి కొలువై ఉన్న శబరిమలలో మహా అన్నదాన కార్యక్రమానికి బిచ్కుంద మండలం నుంచి అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం కేరళకు బియ్యం పంపించారు. దీక్ష స్వాములు భక్తుల నుంచి 50 క్వింటాలు బియ్యం సేకరించి లారీలో తరలించారు. ఈనెల 7 నుంచి 14వరకు వారంపాటు పెద్దపాదం వద్ద స్వాములు, భక్తులకు మహా అన్నదానం నిర్వహిస్తారని సేవా దృక్పథంతో బియ్యం సేకరించామన్నారు. రామ మందిరం చైర్మన్ స్వామి బొమ్మల లక్ష్మణ్, దీక్ష స్వాములు నాగరాజ్, ప్రేమ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వావర్‌స్వామిని దర్శించుకున్న జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే



దర్గా వద్ద రాజు, సిందే

నిజాంసాగర్: శబరిమల అయ్యప్పస్వామి సన్నిధిలోని వావర్‌స్వామిని సోమవారం జెడ్పీ చైర్మన్ దఫేదార్ రాజు, జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ సింధే నూతన సంవత్సరం సందర్భంగా శబరిమలలోని అయ్యప్పస్వామి దర్శనంలో భాగంగా ముందుగా వావర్ స్వామిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. మణికంఠుడైన అయ్యప్ప దివ్యాశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండేలా అయ్యప్ప ఆశీస్సులు ఉండాలని కోరామన్నారు. తాము అయ్యప్పస్వామిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. వారి వెంట టీఆర్ఎస్ నాయకులు సాయాగౌడ్, సురేష్‌గౌడ్, ప్రతాప్‌రెడ్డి, రజనీకాంత్‌రెడ్డి ఉన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రం



జుక్కల్‌లో పాలాభిషేకం చేస్తున్న నాయకులు

నిజాంసాగర్: వ్యవసాయానికి 24 గంటలపాటు కరెంటును సరఫరా చేస్తున్న ఘనత దేశంలోనే తెలంగాణ రాష్ట్రానికి దక్కిందని టీఆర్ఎస్ నాయకులు వినయ్‌కుమార్, గంగారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ ఆవరణలో సీఎం చిత్రపటానికి టీఆర్ఎస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. వ్యవసాయ రంగంతో పాటు పరిశ్రమలకు 24 గంటలపాటు కరెంటు సరఫరా చేయడంపై సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వారు మాట్లాడుతూ వ్యవసాయం దండగన్న రోజులు పోయి పండుగ వాతావరణం నెలకొందన్నారు. సమైక్య రాష్ట్రంలో సీమాంధ్ర నాయకుల పాలనలో వ్యవసాయానికి కరెంటు మూడు గంటలు కూడా ఇచ్చేవారు కాదన్నారు. అందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. టీఆర్ఎస్ నాయకులు దుర్గారెడ్డి, గడ్డం గంగారెడ్డి, విజయ్, వాజిద్, విఠల్, బేగరి రాజు, రమేష్‌గౌడ్ ఉన్నారు.


కేసీఆర్, పోచారం చిత్ర పటాలకు పాలాభిషేకం

నస్రుల్లాబాద్: మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద సోమవారం రాష్ట్ర సీఎం కేసీఆర్, రాష్ట్ర మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి చిత్ర పటాలకు మండల టీఆర్ఎస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల ఏఎంసీ చైర్మన్ పెరిక శ్రీనివాస్ మాట్లాడారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రం బంగారు తెలంగాణ దిశగా పయనిస్తుందన్నారు. జెడ్పీటీసీ కిషన్ నాయక్, మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కంది మల్లేష్, సర్పంచ్ అరిగె సాయిలు, నారాయణ, చించు సాయిలు, రైతు సమన్వయ కమిటీ సభ్యులు, రవి, పార్టీ నాయకులు ఉన్నారు.


పిట్లం/జుక్కల్: మండల కేంద్రంలో సోమవారం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడంపై ఆనందం వ్యక్తం చేశారు. అంబేద్కర్ చౌరస్తాలో టపాసులు పేల్చారు. ఏఎంసీ వైస్ చైర్మన్ వెంకట్రామారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు వాసరి రమేష్, నర్సాగౌడ్, జగదీష్, రాములు నాయక్ ఉన్నారు. జుక్కల్‌లో పార్టీ మండల అధ్యక్షుడు నీలుపటేల్, సర్పంచ్ బొల్లి గంగాధర్, గంగూనాయక్, వెంకట్‌గౌడ్, విఠల్ పాల్గొన్నారు.



బిచ్కుందలో సీఎం చిత్రపటానికి...



నిజాంసాగర్‌లో..



హలో సాక్షి..

నిజాంసాగర్ : 97053 46578,
జుక్కల్ : 94924 77702,
బిచ్కుంద : 97053 46574
మద్నూర్ : 97053 46572,
పిట్లం : 9912740786

వెండితెర

బాన్సువాడ

ఎంసీప : మహేశ్వరి
2కంట్రీస్ : వెంకటేశ్వర
11.15, 2.15, 6.15, 9.15

జుక్కల్

జవాన్ : పరమేశ్వరి(బిచ్కుంద)
జవాన్ : వెంకటేశ్వర(పిట్లం)
11.15, 2.15, 6.15, 9.15

పట్టణంలో 'గుడ్ అగ్లీ బ్యాడ్' షూటింగ్

–సందడి చేసిన యాంకర్ శ్రీముఖి

బాన్సువాడ టౌన్: పట్టణంలో 'గుడ్ అగ్లీ బ్యాడ్' సినిమా షూటింగ్ సోమవారం సందడి చేసింది. పట్టణంలో ఫిదా షూటింగ్ చేసిన తర్వాత రెండో సినిమా షూటింగ్ మళ్లీ మొదలైంది. హర్షవర్ధన్ దర్శకత్వంలో శ్రీముఖి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమా షూటింగ్ బాన్సువాడ శివారులో కొనసాగింది. కొయ్యగుట్ట సమీపంలో పల్లె వెలుగు బస్సులోంచి శ్రీముఖి దిగి రిక్షా కోసం ఎదురు చూస్తున్న దృశ్యాలను చిత్రీకరించారు. హీరోయిన్‌కు సీన్స్‌ను దర్శకులు హర్షవర్ధన్ వివరించారు. సినిమా షూటింగ్‌ను తిలకించేందుకు పట్టణ వాసులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.





బాన్సువాడలో బస్సు దిగి నడుస్తున్న శ్రీముఖి, నటికి సీన్స్ వివరిస్తున్న దర్శకుడు హర్షవర్ధన్

Zone Guide

నేడు అభివృద్ధి పనులకు శంకుపస్థాపన

బాన్సువాడ టౌన్: మండలంలోని దేశాయిపేట్, తాడ్కోల్ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు ఆయా గ్రామాల సర్పంచులు భూనేకర్ జ్యోతి, గంగుల గంగారాం, తాడ్కోల్ సహకార సంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి తెలిపారు. దేశాయిపేట్‌లో మిషన్ భగీరథలో భాగంగా ఇంటింటికీ కుళాయిలు, రాంపూర్ తండాలో గ్రంథాలయానికి శంకుస్థాపన, పోచారం తండాలో పాలీహౌస్ శంకుస్థాపన, తాడ్కోల్‌లో డ్వాక్రా మహిళ సంఘ భవనం, గ్రంథాలయం భవనం, సీసీ రోడ్డు, బోయి సంఘం, పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేస్తారని వారు అన్నారు.

కాలభైరవుడి ఆలయంలో పూజలు

రామారెడ్డి: నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని శ్రీకాలభైరవుడిని భక్తులు భారీగా దర్శించుకున్నారు. గ్రామస్తులు, విద్యార్థులు స్వామివారిని దర్శించుకున్నారు. అభిషేకాలు నిర్వహించారు. ఆలయ చెర్మన్ ఆలయంలో చేపట్టిన గాలిగోపురం నిర్మాణ పనులను పరిశీలించారు. ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణంలో నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసి రామారెడ్డి ఎస్‌ఐ వినయ్‌కుమార్‌కు తిన్పించారు. నూతన సంవత్సరంలో అందరికి మంచి జరుగాలని కాలభైరవుడిని దర్శించుకున్నట్లుగా ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో కాలభైరవ ఆలయ చెర్మన్ సతీష్‌గుప్త, లింగారెడ్డి, భూంరెడ్డి, మార్కెట్ కమిటీ చెర్మన్ శ్యాంరావు, జెడ్పీటీసీ రాజేశ్వర్‌రావు, ఎంపీటీసీలు యాదగిరి, లత, శ్రీనివాస్, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాజిరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



సదాశివనగర్: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడి ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు అయ్యప్ప స్వామి విగ్రహాన్ని ట్రాక్టర్‌పై నిలిపి ఊరేగింపు నిర్వహించారు. పాతూరి ఆంజనేయ స్వామి ఆలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ఊరేగించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మహాపడి పూజ నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 18 మెట్లకు పూజలు చేశారు. అయ్యప్ప పంచలోహ విగ్రహానికి అభిషేకాలు చేసి భక్తులకు అన్నదానం చేశారు. మహాపడి పూజకు ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి హాజరయ్యారు. సదాశివనగర్‌లో అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంచి రోజు చూసి ఆలయ నిర్మాణం కోసం భూమి పూజ చేస్తామన్నారు.

ఘనంగా ఎల్లలింగా జయంతి

జుక్కల్: మండలంలోని పెద్ద గుల్లా గ్రామంలో సోమవారం ఎల్లలింగా జాతర ఘనంగా సాగుతోంది. గ్రామంలోని ఎల్లలింగా మఠంలో భాగంగా ప్రతి ఏటా ఆనవాయితీగా జయంతిని జరుపుతారు. ఎల్లలింగా చిత్రపటానికి పల్లకీ ఊరేగింపు చేపట్టారు. భజన కీర్తనలతో పల్లకీ ఊరేగింపు చేపట్టి అనంతరం మఠంలో జయంతిని జరిపారు. ఉత్సవాల్లో చుట్టు పక్కల ఉన్న వందల మంది భక్తులు పాల్గొన్నారు. భారీగా రావడంతో అక్కడ సందడి వాతావరణం నెలకొంది. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు ఆలయ ప్రాంగణంలో అన్నదానం ఏర్పాటు చేశారు.



ఉత్సవాల్లో కీర్తనలు, పూజలు చేస్తున్న స్థానికులు

త్రుటిలో తప్పిన ప్రమాదం

బీర్కూర్:

మండలంలోని శ్రీవేంకటేశ్వరాలయం అలిపిరి వద్ద సోమవారం పెను ప్రమాదం తప్పింది. కొత్త సంవత్సరం సందర్భంగా పిట్లం మండలం తిమ్మానగర్‌కు చెందిన ఎనిమిది మంది భక్తులు ఆలయానికి వచ్చారు. దర్శనం చేసుకుని తిరిగి ఇంటికి వెళ్లే సమయంలో అలిపిరి కమాన్ వద్ద ఆటో అదుపు తప్పి పంట పొలాలోకి వెళ్లి బోల్తా పడింది. స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను 108లో బాన్సువాడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఆ ఏడు కొండలవాడి కృపతో ఎలాంటి ప్రాణ నష్టం జరుగ లేదు. క్షత గాత్రులంతా ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు పైలట్ సతీష్ తెలిపారు.



అంబులెన్స్‌లో ఎక్కుతున్న క్షతగాత్రులు

పింఛన్ కోసం ఇబ్బందులు

తాడ్వాయి: మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో పింఛన్ కోసం అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు లబ్ధిదారులు. కొన్ని గ్రామాల్లో ఆన్‌లైన్ సమస్యలు, మరికొన్ని గ్రామాల్లో వేలుముద్రలు రాకపోవడంతో నానా అవస్థ పడుతున్నారు. ఇన్‌చార్జి గ్రామ కార్యదర్శులు సక్రమంగా రాకపోవడంతో కొంత మంది లబ్ధిదారులకు మూడు నెల పింఛన్లు అందలేదు. మిషన్‌లు మొరాయించడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు క్యూలో నిలబడుతున్నారు.

'ముదిరాజ్'లకు మూడెకరాలు అందించాలి

ఎల్లారెడ్డి రూరల్: భూమిలేని ముదిరాజ్‌లకు ప్రభుత్వం మూడెకరాల భూమిని అందించాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు విఠల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని శివాపూర్ గ్రామంలో నిర్వహించిన ముదిరాజ్ ఆత్మగౌరవసభలో ఆయన మాట్లాడారు. బతుకుదెరువు కోసం ప్రభుత్వ అసైన్డ్ భూములను నిరుపేద ముదిరాజ్‌లకు ఇచ్చి వాటిలో పండ్ల మొక్కలను అందించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ఎల్లారెడ్డి, లింగంపేట, నాగిరెడ్డిపేట, నిజాంసాగర్, మండలాల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బాలకిషన్, ఆంజనేయులు, సత్యనారాయణ, నర్సింలు, శ్రీనివాస్, పలు గ్రామాల సర్పంచులు సాయిలు, శ్రీనివాస్, ముదిరాజ్ కులస్తులు ఉన్నారు.

ఇంటర్వ్యూ



సురేశ్‌కుమార్
పశువైద్యాధికారి
అంశం : పశువైద్య సేవలు

బీర్కూర్:


- మండలంలో ఎన్ని పశువైద్యశాలలు, సెంటర్లు ఉన్నాయి?
- బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలాల్లో రెండు పశువైద్యశాలలు, 6 సబ్‌సెంటర్లు ఉన్నాయి.
- సిబ్బంది కొరత ఏమైనా ఉందా?
- ఆరు సబ్‌సెంటర్లలో ఒక కంపౌండర్, ఒక అటెండర్ ఉండాలి. కంపౌండర్, ఐదుగురు అంటెండర్లు మాత్రమే ఉన్నారు.
- ఉమ్మడి మండలంలో ఎన్ని గొర్రెల యూనిట్లు మంజూరు అయ్యాయి?
- ప్రభుత్వం బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలాల్లో 465 యూనిట్లు లబ్ధిదారులకు పంపిణీ చేశాం. 120 మందికి ఇవ్వాల్సి ఉంది.
- సబ్సిడీ గొర్రెలకు ఎలాంటి వైద్యం అందిస్తున్నారు?
- గొర్రెలను తీసుకుని రాగానే డీవార్మింగ్, టీకాలు, ఇతర మందులు ఇస్తున్నాం. ప్రభుత్వం టోల్‌ఫ్రీ నెంబర్ 1962 ద్వారా ఉచిత అంబులెన్సు సేవలు అందిస్తోంది.
- ఇప్పటి వరకు ఎన్ని గొర్రెలు చనిపోయాయి?
- ఇప్పటి వరకు సుమారు 140 గొర్రెలు చనిపోయాయి. ఉన్నతాధికారులకు రిపోర్టు చేశాం. చనిపోయిన ప్రతి సబ్సిడీ గొర్రెకు రూ.5వేల200 ఇన్సూరెన్సు వర్తిస్తుంది. ఇన్సూరెన్సు ద్వారా వచ్చిన డబ్బులతో మరో గొర్రె కొనిస్తాం. నగదు ఇవ్వడం జరగదు.
- గొర్లు, మేకల పెంపకం దారులకు మీరిచ్చే సలహాలు, సూచనలు ఏమిటి?
- గొర్రెలను తడి ప్రదేశంలో ఉంచరాదు. బయట గుంటల్లో నిల్వ ఉన్న నీరు తాగించరాదు. వ్యాధి బారిన పడిన జీవాన్ని మంద నుంచి వేరుచేసి సరైన వైద్యం అందించాలి.

బాలవికాస కార్యవర్గం ఎన్నిక

తాడ్వాయి: మండలంలోని బ్రాహ్మనపల్లి గ్రామంలోని బాలవికాస సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పైడాకుల ధర్మపురి, ప్రధాన కార్యదర్శిగా ముస్కు సంతోష్, కోశాధికారిగా ముస్కు మోహన్, సభ్యులుగా మహిపాల్‌రెడ్డి, శ్రీహరి, నారాయణ, గులాంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా బాలవికాస ప్రతినిధులు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల సహకారంతో బాలావికాస లాబాలో బాటాలో నడుస్తుందని, గ్రామ ప్రజలకు నాణ్యమైన ఫిల్టర్ నీటిని అందిస్తామని అన్నారు.



మాట్లాడుతున్న బాలవికాస్ ప్రతినిధి శ్రీనివాస్



నత్తకే నడక నేర్పేలా..

- ఎదురుచూపులే తప్ప ముందుకు సాగని డబుల్ బెడ్‌రూంల నిర్మాణాలు
- శిథిల భవనాల్లో నివాసం
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలు

సదాశివనగర్: నిరుపేదలకు ప్రభుత్వం ఇస్తామని ప్రకటించిన డబుల్ బెడ్ రూంల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. నిర్మాణాల్లో కాలయాపన చేస్తున్నదే తప్ప ముందుకు సాగడం లేదు. మూడేళ్లుగా లబ్ధిదారులను ఊరిస్తున్నారే తప్ప ఇప్పటికీ ఒక్క భవన నిర్మాణం కూడా జరిగిన సందర్భాలు లేవు. డబుల్ బెడ్‌రూమ్‌ల కోసం లబ్ధిదారులు ఆశతో ఎదురుచూస్తున్నారు. డబుల్‌కు మోక్షం లభించడం లేదని ఆందోళన చెందుతున్నారు.

సదాశివనగర్ మండలంలో మొదటి విడతలో ఐదు గ్రామాలను ఎంపిక చేశారు. సదాశివనగర్ మండల కేంద్రం నుంచి 547, పద్మాజీవాడి గ్రామం నుంచి 245, కల్వరాల్ గ్రామం నుంచి 250, అడ్లూర్‌ఎల్లారెడ్డి గ్రామం నుంచి 350, మల్లుపేట్ గ్రామం నుంచి 65 మంది డబుల్ బెడ్ రూమ్‌ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. సదాశివనగర్‌లో 275 మంది, పద్మాజీవాడిలో 46 మంది, కల్వరాల్‌లో 125 మంది, అడ్లూర్‌ఎల్లారెడ్డిలో 142 మంది, మల్లుపేట్‌లో 11 మంది లబ్ధిదారులను అర్హులుగా గుర్తించారు. సదాశివనగర్ మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్‌ల నిర్మాణం కోసం సర్వే నంబర్ 802 ఐదు ఎకరాలను, పద్మాజీవాడిలో 53 సర్వే నంబర్‌లో 2.25 ఎకరాలు, మల్లుపేట్ శివారులో రెండెకరాలు, అడ్లూర్‌ఎల్లారెడ్డిలో 1221,1222 సర్వే నంబర్లలో 8.20 ఎకరాలను మల్లుపేట్, కమ్మాజీవాడి శివారులో 25 సర్వే పనంబర్‌లో0.39 ఎకరాల స్థలాన్ని గుర్తించారు. కానీ ప్రభుత్వం నుంచి సదాశివనగర్ మండల కేంద్రానికి 50, పద్మాజీవాడికి 20, కల్వరాల్‌కు 50, అడ్లూర్‌ఎల్లారెడ్డికి 80, మల్లుపేట్‌కు 20 మండలంలో మొత్తం 220 ఇళ్లు మంజూరు కావడంతో దరఖాస్తు చేసుకున్న 1484 మంది లబ్ధిదారుల్లో డబుల్ బెడ్‌రూమ్‌లు ఎవరికి దక్కుతాయనే సంశయం నెలకొంది.



అడ్లూర్ ఎల్లారెడ్డిలో ఏర్పాటు చేసిన డబుల్ బెడ్‌రూం శిలాఫలకం

సదాశివనగర్‌లో 547 మందిని అర్హులుగా ఎంపిక చేస్తే కేవలం 50 మందికి మాత్రమే డబుల్ ఇళ్లు మంజూరు కావడంతో ఆ లబ్ధిదారులు ఎవరనేది ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా డబుల్ బెడ్ రూమ్‌ల విషయంలో తమకు న్యాయం జరగాలని అసలైన నిరుపేదలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

అర్హుల జాబితా పంపించాం



మండలంలో ఐదు గ్రామాలకు సంబంధించిన డబుల్ బెడ్‌రూమ్‌ల కోసం దరఖాస్తులు చేసుకున్న అర్హుల జాబితాను ప్రభుత్వానికి పంపించాం. ఆయా గ్రామాల్లో స్థలాలను గుర్తించాం. అర్హులైన నిరుపేదలకే న్యాయం జరిగేలా చూస్తాం.

అమీన్‌సింగ్,
తహసీల్దార్, సదాశివనగర్



తాడ్వాయి: తాడ్వాయి మండల కేంద్రంలోని శిథిలావస్థలో ఉన్న ఉప ఆరోగ్య కేంద్రానికి మరమ్మతులు చేయాలి. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించే ఈ కేంద్రంలో ఎప్పుడు కూలుతుందోనని రోగులు, సిబ్బంది భయపడుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 9705346576

న్యూస్ బాక్స్

'ముదిరాజ్'లకు మూడెకరాలు ఇవ్వాలి

ఎల్లారెడ్డి రూరల్: భూమిలేని ముదిరాజ్‌లకు ప్రభుత్వం మూడెకరాల భూమిని అందించాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు విఠల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని శివాపూర్ గ్రామంలో నిర్వహించిన ముదిరాజ్ ఆత్మగౌరవసభలో ఆయన మాట్లాడారు. బతుకుదెరువు కోసం ప్రభుత్వ అసైన్డ్ భూములను నిరుపేద ముదిరాజ్‌లకు ఇచ్చి వాటిలో పండ్ల మొక్కలను అందించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ఎల్లారెడ్డి, లింగంపేట, నాగిరెడ్డిపేట, నిజాంసాగర్, మండలాల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బాలకిషన్, ఆంజనేయులు, సత్యనారాయణ, నర్సింలు, శ్రీనివాస్, పలు గ్రామాల సర్పంచులు సాయిలు, శ్రీనివాస్, ముదిరాజ్ కులస్తులు ఉన్నారు.

బాలవికాస కార్యవర్గం ఎన్నిక



సమావేశంలో మాట్లాడుతున్న బాలవికాస్ ప్రతినిధి శ్రీనివాస్

తాడ్వాయి: మండలంలోని బ్రాహ్మనపల్లి గ్రామంలోని బాలవికాస సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పైడాకుల ధర్మపురి, ప్రధాన కార్యదర్శిగా ముస్కు సంతోష్, కోశాధికారిగా ముస్కు మోహన్, సభ్యులుగా మహిపాల్‌రెడ్డి, శ్రీహరి, నారాయణ, గులాంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా బాలవికాస ప్రతినిధులు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల సహకారంతో బాలావికాస లాబాలో బాటాలో నడుస్తుందని అన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

సదాశివనగర్: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడి ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు అయ్యప్ప స్వామి విగ్రహాన్ని ట్రాక్టర్‌పై నిలిపి ఊరేగింపు నిర్వహించారు. పాతూరి ఆంజనేయ స్వామి ఆలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ఊరేగించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మహాపడి పూజ నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 18 మెట్లకు పూజలు చేశారు. అయ్యప్ప పంచలోహ విగ్రహానికి అభిషేకాలు చేసి భక్తులకు అన్నదానం చేశారు. మహాపడి పూజకు ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి హాజరయ్యారు. సదాశివనగర్‌లో అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంచి రోజు చూసి ఆలయ నిర్మాణం కోసం భూమి పూజ చేస్తామన్నారు.



కాలభైరవుడి ఆలయంలో పూజలు

రామారెడ్డి: నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని శ్రీకాలభైరవుడిని భక్తులు భారీగా దర్శించుకున్నారు. గ్రామస్తులు, విద్యార్థులు స్వామివారిని దర్శించుకున్నారు. అభిషేకాలు నిర్వహించారు. ఆలయ చెర్మన్ ఆలయంలో చేపట్టిన గాలిగోపురం నిర్మాణ పనులను పరిశీలించారు. ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణంలో నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసి రామారెడ్డి ఎస్ఐ వినయ్‌కుమార్‌కు తిన్నిపించారు. నూతన సంవత్సరంలో అందరికి మంచి జరుగాలని కాలభైరవుడిని దర్శించుకున్నట్లుగా ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో కాలభైరవ ఆలయ చెర్మన్ సతీష్‌గుప్త, లింగారెడ్డి, భూంరెడ్డి, మార్కెట్ కమిటీ చెర్మన్ శ్యాంరావు, జెడ్పీటీసీ రాజేశ్వర్‌రావు, ఎంపీటీసీలు యాదగిరి, లత, శ్రీనివాస్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజిరెడ్డి పాల్గొన్నారు.



కాలభైరవుడికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి

లోకల్ వాయిస్

సీసీ రోడ్డుగా మార్చాలి



తాడ్వాయి: మండల కేంద్రంలోని బీసీ కాలోనీలో ఉన్న రోడ్డును సీసీ రోడ్డుగా మార్చాలి. సీసీ రోడ్డు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నాం. రాత్రి వేళలో ఇంటి నుంచి బయటకు వెళ్లాంటే భయపడుతున్నాం. అధికారులు స్పందించి రోడ్డును వేసీ సీసీ రోడ్డుగా మార్చాలి.

మాణిక్యరావు గ్రామస్థుడు తాడ్వాయి



వెండితెర



ఎల్లారెడ్డి
లక్ష్మి టాకీస్: ఎంసీఏ
11.00, 2.00, 6.00, 9.00

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నాగిరెడ్డిపేట: మండలకేంద్రంలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నాయకులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వ్యవసాయరంగానికి 24గంటలపాటు త్రీఫేజ్ విద్యుత్ సరఫరా చేస్తున్న నేపథ్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్నట్లు టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాంచందర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీలఫోరం మండలాధ్యక్షుడు ప్రభుగౌడ్, నాయకులు నర్సింహారెడ్డి, సంజీవులు, కిరణ్‌కుమార్, వెంకట్‌రెడ్డి, గోపాల్, నారాగౌడ్, సుధాకర్, షాహెద్, శాబోద్దీన్, ఆంజనేయులు పాల్గొన్నారు.



నాగిరెడ్డిపేటలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

తాడ్వాయి: మండల కేంద్రంలోని టీఆర్ఎస్ పార్టీ భవనంలో సోమవారం టీఆరెస్ నాయకులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు సాయిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్యాంరావు, రైతు సన్వయ కమిటీ మండల కన్వీనర్ వెంకట్ రెడ్డి, నాయకులు మహేందర్‌రెడ్డి, సాయిరెడ్డి, కిష్టారెడ్డి, గోపాల్‌రావు, బాలకిషన్‌రావు, రాములు, బల్వంతురావు, బాలకిషన్‌రావు, బాలురాజగౌడ్, నర్సారెడ్డి, మాణిక్యరావు, నారాయణరావు పాల్గొన్నారు.

సదాశివనగర్: మండల కేంద్రంలో సోమవారం కేసీఆర్ చిత్ర పటానికి టీఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. వ్యవసాయ రంగానికి 24 గంటల పాటు కరంట్‌ను సరఫరా కృషి చేసిన ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజేశ్వర్ రావ్, సీడీసీ చైర్మన్ లింగారెడ్డి, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు భాస్కర్, గొర్రెల,మేకల పెంపకందారుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు భూమన్న, తిర్మన్‌పల్లి సర్పంచ్ సురేశ్, నాయకులు శివకుమార్, బీరయ్య, కమలాకర్, సంజీవరెడ్డి, రాములు, దేవరెడ్డి, పోలీస్‌బాల్‌రెడ్డి, సాయాగౌడ్, గంగారెడ్డి, రవీందర్‌రెడ్డి, రామారావు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి: స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి చిత్రపటాలకు పూలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగాధర్, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు విద్యాసాగర్, నాయకులు నాగభూషణం, తిరుపతి, నర్సింలు, కృష్ణారెడ్డి, శ్రీధర్‌గౌడ్ ఉన్నారు.

లింగంపేట: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేసీఆర్ చిత్రపటానికి సోమవారం టీఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎల్లమయ్య, నాయకులు మోహిద్, రవి, సాయిలు, షానూర్, ఖాసీం, ఫారుఖ్, అశోక్, సాయిరాం, నారాగౌడ్, శంకర్‌గౌడ్, మారుతి, ఖాదర్‌సిద్దీఖి పాల్గొన్నారు.

మన పథకాలు దేశానికే ఆదర్శం
ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి



టీఆర్ఎస్వీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి

ఎల్లారెడ్డి: దేశంలో ఎక్కడా లేని పథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయని ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ రంగానికి నేటినుంచి 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నదని అన్నారు. అనంతరం మండలంలోని పలు గ్రామాలు చెందిన యువకులు టీఆర్ఎస్వీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగాధర్, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు విద్యాసాగర్, టీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు సిద్ధిరాములు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

రామారెడ్డి: రామారెడ్డి గ్రామానికి చెందిన బాల్‌దేవ్‌రాజయ్య, ల్యాగాల అశోక్ శుక్రవారం కామారెడ్డి మండల గర్గుల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడంతో సోమవారం రామారెడ్డి గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ల్యాగాల అశోక్, రాజయ్య కుటుంబాలు నిరుపేద కుటంబాలేనని ఇద్దరి కుటుంబాలను ప్రభుత్వ పరంగా సహాయం అందిస్తామని భరోసా కల్పించారు.

ఘనంగా కొత్త సంవత్సర వేడుకలు

నాగిరెడ్డిపేట: మండలంలోని పలుగ్రామాల్లో ఆదివారం రాత్రి నుంచి సోమవారం వరకు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని చాలాగ్రామాల్లో యువకులు, పెద్దలు ఆదివారంరాత్రి జోరుగా విందులు చేసుకున్నారు. దీంతోపాటు నూతన సంవత్సరం ప్రారంభాన్ని పురస్కరించుకొని సోమవారం ఉదయం గ్రామాల్లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయాన్నే ఆలయాలకు చేరుకొని ప్రజలు ప్రత్యేకపూజలు, అభిషేకాలు నిర్వహించారు. కాగా నాగిరెడ్డిపేట మండలకేంద్రంలోని కేరళస్కూల్‌లో సోమవారం ఉదయం నూతన సంవత్సర వేడుకలను జరిపారు. పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ అబీబ్‌రాజా కేకును కట్ చేయించి వేడుకలను నిర్వహించారు.



ఎల్లారెడ్డి రూరల్: ఎమ్మెల్యేకు స్వీట్ తినిపిస్తున్న డీఎస్పీ చంద్రశేఖర్

తాడ్వాయి: మండలంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. యువకులు, మహిళలు అర్ధరాత్రి నుంచి కేకులను కట్‌చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఉదయం మహిళలు ఇంటి ముందు రకరకాల రంగులతో ముగ్గులను వేశారు. గ్రామాలలో గల పలు దేవాలయాలకు యువకులు, మహిళలు తరలి వెళ్లి తమ మొక్కులను తీర్చు కున్నారు.

రామారెడ్డి: మండలంలోని రెడ్డిపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నర్సాగౌడ్ కేక్‌కట్ చేసి కాంగ్రెస్ నాయకులకు, గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ధన్‌సింగ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి రూరల్: నూతన సంవత్సరం సందర్భంగా పట్టణంలోని నీలకంతేశ్వరాలయం, సాయిబాబా ఆలయం, అయ్యప్ప ఆలయాలలో నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. అలాగే ఎల్లారెడ్డి డీఎస్పీ చంద్రశేఖర్‌గౌడ్ ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందించి స్వీట్ తినిపించారు. అనంతరం ఎల్లారెడ్డి సీఐ సుధాకర్, ఎల్లారెడ్డి, లింగంపేట, నాగిరెడ్డిపేట, గాంధారి, తాడ్వాయి, సదాశివనగర్ మండలాల ఎస్సైలు శ్రీకాంత్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, శేఖర్‌లు సైతం ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు.

అగ్నిప్రమాద బాధితులకు బట్టల పంపిణీ

లింగంపేట: మండల కేంద్రానికి చెందిన పెద్దిచిన్న సాయిలు కుటుంబ సభ్యులకు లింగంపల్లి ఉపసర్పంచ్ భీంరావు సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు. గతనెల 29వ తేదీన బాధితునికి చెందిన పెంకుటిల్లు కాలిపోవడంతో కుటుంబసభ్యులు నిరాశ్రయులయ్యారు. దాంతో ఉప సర్పంచ్ భీంరావు బాధిత కుటుంబానికి బియ్యం, దుప్పట్లు, బట్టలు వంట పాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సురేందర్‌గౌడ్, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సాయిలు ఉన్నారు.

ఇంటర్వ్యూ



రాంచందర్, మండల పశు వైద్యాధికారి, తాడ్వాయి
అంశం: సబ్సిడీ గొర్రెలు

తాడ్వాయి(ఎల్లారెడ్డి):

- తాడ్వాయి మండలంలోని ఎన్ని యూనిట్లకు గొర్రెలు మంజూరయ్యాయి?
- మండలంలో 349 యూనిట్లు మంజూర్ కాగా 342మంది డీడీలు చెల్లించగా 236మందికి అందించాం.
- ఏయే గ్రామాల వారికి గొర్రెలు వచ్చాయి?
- తాడ్వాయి, దేవాయిపల్లి, బ్రాహ్మణపల్లి, బ్రహ్మాజివాడి , సోమారం, సంతాయిపేట్, చిట్యాల గ్రామాలకు చెందిన వారికి మాత్రమే వచ్చాయి.
- మిగతా వారికి ఎప్పుడు పంపిణీ చేస్తారు?
- లభ్యత లేకపోవడంతో మిగతా వారికి పంపిణీ చేయడంలో ఆలస్యం అవుతుంది.
- కొన్ని గొర్రెలు మృత్యువాత పడుతున్నాయి ఎందుకు?
- ఇతర రాష్ట్రాల నుంచి గొర్రెలు అలసి పోయి ఒత్తిడికి గురవుతాయి, అక్కడి నుంచి తెచ్చిన వెంటనే లివర్ టానిక్, మల్టీ విటమిన్ టానిక్‌ను తాగించాలి
- గొర్రెలు ఆరోగ్యంగా లేకపోతే ఎవరిని సంప్రదించాలి?
- వెంటనే 1962నంబరుకు ఫోన్ చేసి నట్లయితే సంచార వాహనం వచ్చి గొర్రెలకు వైద్య పరీక్షలు చేసి మందులు, ఇంజక్షన్లు ఇస్తారు.
- ఏయే గ్రామాల్లో వైద్యసిబ్బంది అవసరం?
- తాడ్వాయిలో వెటర్నరీ అసిస్టెంటు, ఎర్రపహాడ్‌లో వీఎల్‌వో, కరడ్‌పల్లి వైద్యుడు ఖాళీలు ఉన్నాయి.

పింఛన్ కోసం కోసం..



తాడ్వాయి: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో పింఛన్ కోసం అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు లబ్ధిదారులు. కొన్ని గ్రామాల్లో ఆన్‌లైన్ సమస్యలు, మరి కొన్ని గ్రామాల్లో వేలుముద్రలు రాకపోవడంతో నానా అవస్థ పడుతున్నారు. ఇన్‌చార్జి గ్రామ కార్యదర్శులు సక్రమంగా రాకపోవడంతో కొంత మంది లబ్ధిదారులకు మూడు నెల పింఛన్లు అందలేదు. మిషన్‌లు మొరాయించడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు క్యూలో నిలబడుతున్నారు.

మంగళవారం | జనవరి | 2 | 2018 సాక్షి


కంఠేశ్వరాలయంలో భక్తుల సందడి


కేక్ కట్ చేస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి దంపతులు


కామారెడ్డిలో కేక్ కట్ చేస్తున్న ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్


రవీందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న రెవెన్యూ ఉద్యోగులు

కొత్త ఉత్సాహం

ఉమ్మడి జిల్లా ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. కొత్త సంవత్సరం అంతా మంచే జరగాలని వేడుకుంటూ అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. మహాశివునికి ప్రీతికరమైన సోమవారం కావడంతో నీలకంఠేశ్వరాలయం, ఉమామహేశ్వరాలయం శంభునిగుడికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. మాధవనగర్ సాయిబాబా ఆలయం, హమాల్‌వాడీలోని శ్రీసంతోషిమాతా సాయిబాబా ఆలయం, నాందేవ్‌వాడలోని విఠలేశ్వరాలయం, గోల్ హనుమాన్, జెండా బాలాజీ, ఖిల్లా రఘునాథ ఆలయాల్లో రద్దీ నెలకొంది. ఉభయ జిల్లాల కలెక్టర్లు రవీందర్‌రెడ్డి, సత్యనారాయణలకు ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. - సాక్షి నెట్‌వర్క్


చిన్నారికి కేక్ తినిపిస్తున్న కామారెడ్డి కలెక్టర్ సత్యనారాయణ


జిల్లా జడ్జికి బొకే అందిస్తున్న సీపీ కార్తికేయ


సీపీకి శుభాకాంక్షలు చెబుతున్న కమాండెంట్


శుభాకాంక్షలు చెబుతున్న రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు


రవీందర్‌రెడ్డితో తాహెర్


యువకులతో సీపీ సెల్ఫీ


సీపీని కలిసిన స్నేహ సొసైటీ సభ్యులు


కామారెడ్డి బాలికల వసతిగృహంలో కేక్ కట్ చేస్తున్న ఎస్పీ శ్వేత


ఎడపల్లి: పర్యాటకులతో అలీసాగర్ సోమవారం సందడిగా మారింది. నూతన సంవత్సరం నేపథ్యంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన సందర్శకులు రోజంతా ఉత్సాహంగా గడిపారు.




శబరిమల దారిలో..

- గురుస్వామి సూచనలు పాటించాలి
- ఆహారం, ఆరోగ్యం జాగ్రత్త
- ఆన్‌లైన్ క్యూకూపన్ ఉంటే త్వరగా దర్శనం
- గుర్తింపు పత్రం తప్పనిసరి

మానవ జీవనానికి మోక్షం లభించడానికి ఎన్నో మార్గాలు ఉన్నాయి. అందులో నవ విధ భక్తి మార్గాలను ఆచరించడంతో పాటు సప్త వ్యసనాలు, సంసార భోగములు, విలాసవంత జీవనాన్ని వీడి యోగిగా మారిన వారే మోక్షం పొందగలరు. భగవంతుడి కృప పొందడానికి ముఖ్యమైనది మండల దీక్ష. దీక్షల్లో అయ్యప్ప స్వామి దీక్ష చాలా పవిత్రమైనది, ప్రత్యేకమైనది. స్వామి శరణుఘోషతో సాగే ఈ దీక్ష మానవ జీవన సన్మార్గానికి బాటలు వేస్తుంది. మరో వారం, పది రోజుల్లో మండల కాల దీక్ష పూర్తి చేసుకుని శబరిమల యాత్రకు వెళ్లేందుకు అయ్యప్ప స్వాములు సంసిద్ధులవుతున్నారు. ఈ నేపథ్యంలో శబరిమలకు ఎలా వెళ్లాలి.. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. వసతి, దర్శనం కోసం ఎక్కడ సంప్రదించాలి అనే వివరాలపై 'సాక్షి' ప్రత్యేక కథనం.. - సదాశివనగర్

ఎలా చేరుకోవచ్చు...

రైలు మార్గం ద్వారా..

కొట్టాయం లేదా చెంగనూర్ రైల్వేస్టేషన్‌లో దిగి రోడ్ మార్గంలో శబరిమల చేరుకోవచ్చు.

రోడ్డు మార్గంలో అయితే..

కేరళలోని కేరళ ఆర్టీసీ ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సుల ద్వారా సన్నిధానం చేరుకోవచ్చు. కోయంబత్తూర్, పళని, తెన్‌కాసి నుంచి పంబ వరకు బస్సులు ఏర్పాటు చేశారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు కూడా సమీప స్టేషన్ల వరకు బస్సులు నడుపుతున్నాయి.

వాయు మార్గం ద్వారా..

తిరువనంతపురం లేదా నేదుమ్‌బెస్సరీ వరకు వాయు మార్గం ద్వారా చేరుకుని అక్కడి నుంచి రైలు లేదా బస్సు ద్వారా సన్నిధానం చేరుకోవచ్చు.

వాహనాల ద్వారా..



తమ సొంత వాహనాలు, బస్సుల ద్వారా వెళ్లే స్వాములు తీర్థయాత్రలు పూర్తి చేసుకుని పెద్దపాదం(వనయాత్ర) ద్వారా స్వామిని దర్శించుకునేందుకే 7 లేక 8న బయలు దేరేలా సన్నాహాలు చేసుకోవాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ 11న ఎరిమేలి చేరి వావరుస్వామిని దర్శించుకుని పేటతుళ్లై ఆడి, అనంతరం పెద్దపాద యాత్ర మొదలు పెట్టాలి. స్వాములను ఎరిమేలిలో దింపిన వాహనదారులు రోడ్‌ద్వారా పంబకు చేరుకోవాలి. చిన్నపాదం ద్వారా వెళ్లే స్వాములను పంబలో దింపిన తర్వాత అక్కడి పోలీసుల సూచనల మేరకు పార్కింగ్ చేసుకోవాలి.

రైలు ద్వారా అయితే..

మకరవిళక్కు దర్శనార్థం రైలులో బయలు దేరే స్వాములు ఈ నెల 10న లేదా 11న బయల్దేరితే యాత్రలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవచ్చు. కొట్టాయంలో దిగి అక్కడ నుంచి 45 కిలోమీటర్ల దూరంలోని ఎరుమేలిని చేరుకోవచ్చు. అక్కడ పేటతుళ్లై(నృత్యాలు) చేసుకుంటూ వెళ్లి వావరుస్వామిని దర్శించుకున్న అనంతరం వనయాత్ర (పెద్ద పాదం) ప్రారంభించాలి. బయలు దేరే ముందు ఎరిమేలిలోని ధర్మశాస్త్రను దర్శించుకుని వావరుస్వామి వద్దకు వెళ్లి అనుమతి పొంది యాత్ర చేపట్టాలి. మార్గ మధ్యలో ఉన్న ఆలయాలను దర్శించుకుంటూ, స్వామి షరణుఘోష చెప్పుకుంటూ వనయాత్ర కొనసాగించాలి.



దూరం...

- కొట్టాయం వయా ఎరుమేలి పంబ సన్నిధానం 136కి.మీ
- ఎరుమేలి నుంచి పంబ 80కి.మీ
- కొట్టాయం నుంచి పంబ వయా తిరువళ్ల(కోజన్‌జెర్రి, వెండిశర్కర) 119కి.మీ
- కొట్టాయం నుంచి పంబ వయా తిరువళ్ల 123కి.మీ
- చెంగనూర్ నుంచి పంబ 93 కి.మీ
- పతనంతిట్ట(జిల్లాకేంద్రం) నుంచి పంబ 65కి.మీ
- ఎర్నాకులం నుంచి ఎరిమేలి 121కి.మీ

సన్నిధానంలో వసతి సౌకర్యం..

వసతి సౌకర్యం కోసం.. అకామిడేషన్ అధికారిని ఫోన్ 04735-202049 నంబర్‌లో సంప్రదించవచ్చు. శబరిమల అకామిడేషన్‌లో ఎంటర్ అయి నేరుగా ఆన్‌లైన్‌లో రూం బుక్ చేసుకోవచ్చు. నెఫ్ట్, చలాన్, డీడీ ద్వారా డబ్బులు చెల్లించవచ్చు. పళజి, సోపానం, మణికంఠన్, చిన్ముద్ర, శివశక్తి, తేజస్విని, శ్రీమాత, ప్రణవం, శయాద్రి, కైలాస్, జీకేడీహాల్, పూర్ణపుష్కలహాల్, శబరిగెస్ట్‌హౌస్, ఫారెస్ట్‌ఐబీ, ఫారెస్ట్ డార్మిటరీ గృహాలు అందుబాటులో ఉన్నాయి.

వర్చువల్ క్యూకూపన్

శబరిమల దర్శనానికి వెళ్లే అయ్యప్ప దీక్షాపరులు, భక్తులకు తొందరగా దర్శనం అయ్యేందుకు కేరళ పోలీసులు ఏర్పాటు చేసిన వర్చువల్ క్యూకూపన్ ఎంతగానో ఉపయోగ పడుతుంది. శబరిమల వర్చువల్ క్యూపోర్టల్ వెబ్‌సైట్‌లోకి వెళ్లి లాగిన్ అయి తమ ఐడెంటిటీ, ఫొటోఎంటర్ చేస్తే ఉచితంగా దర్శనానికి కూపన్ పొందవచ్చు. హెల్ప్‌లైన్ కోసం.. 0471-3243000, 3244000, 3245000 నంబర్లలో సంప్రదించవచ్చు. ఈ నెల 3వ తేదీ మినహాయించి మిగతా రోజుల్లో టికెట్లు బుకింగ్ అయిపోయాయి.

ఆరోగ్య సూచనలు..



- ఆహార అలవాట్లలో జాగ్రత్తలు పాటించాలి
- నూనె పదార్థాలు సాధ్యమైనంత తగ్గించాలి
- పండ్లు, డ్రైఫ్రూట్స్ ఎక్కువగా తీసుకోవాలి
- ఫ్యూరిఫైయిడ్, మినరల్ వాటర్ ఉపయోగించాలి
- సన్నిధానంలో అయ్యప్పసేవా సంఘం వారు అందించే వల్లంకుడ్ నీరు కూడా ఆరోగ్యానికి మంచిది.
- పెద్దపాదంలో సీల్డ్ వాటర్ బాటిళ్లు ఉంటేనే కొనాలి

ముఖ్యమైన టెలిఫోన్ నెంబర్లు

	శబరిమల	పంబ
స్పెషల్ కమిషనర్	04735-202015	
దేవస్థానం కమిషనర్	04735-202004	
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్	04735-202026	
సమాచార అధికారి	04735-202048	202339
అడ్మిస్ట్రేషన్ అధికారి	04735-202049	
అయ్యప్పసేవాసంఘం	04735-202045	203407
రైల్వే ఎంక్వైరీ		203605
కొట్టాయం రైల్వేస్టేషన్ ఎంక్వైరీ	0481-2563535	
చెంగనూర్ రైల్వేస్టేషన్ ఎంక్వైరీ	0479-2542340	
నీలక్కల్ ప్రభుత్వ ఆసుపత్రి	1298	1298
పోలీస్‌కంట్రోల్‌రూం	04735-202014	203412
కార్డియాలజీ అప్పాచిమేడు	04735-202050	
కార్డియాలజీ నీలిమల	04735-208344	

పెద్దపాదం..



టార్చిలైట్, అదనపు బ్యాటరీలు, గ్లూకోజ్‌పౌడర్, మెడికల్‌కిట్, వాటర్‌బాటిళ్లు, వీపున వేసుకునే బ్యాగ్, అల్పాహారం, చేతిలో పట్టుకునేందుకు చిన్నకర్ర వెంట తీసుకెళ్లాలి. వనయాత్ర ద్వారా పెద్దపాదం నడిచే స్వాములు ముందుగా గురుస్వాములు చెప్పిన సూచనలు యథావిధిగా పాటించాలి. ఎరుమేలి నుంచి కాళికట్టు, అలుదా, ఇంచిపరా, కరిమల, పంబ నడక ద్వారా 45 కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లి పంబ చేరుకోవాలి. సాధ్యమైనంత వరకు సాయంత్రం నడక ప్రారంభిస్తే మంచిది. వనయాత్ర మధ్యలో ఉన్న దేవాలయాలను దర్శించుకుంటూ వెళ్లాలి. అలుదానదిలో స్నానం చేసి అక్కడనుంచి కొండ మార్గం ప్రారంభించాలి. గురుస్వాములు కనీసం ముగ్గురు లేదా నలుగురు స్వాములను వెంట ఉంచుకుని మార్గనిర్దేశం చేస్తూ ఉండాలి. అలసిపోయే స్వాములు అడవిదారి వెంట ఉండే విరి(డేరాలు)ల్లో ఉండే వస్తువులు కొనుగోలు చేసినా, కొంత మొత్తం చెల్లించినా ఇరుముడి దింపుకుని విశ్రాంతి తీసుకునే అవకాశం కల్పిస్తారు. ఇలా కరిమల చేరుకోవాలి.

కరిమల కఠినం..



వనయాత్రలో ముఖ్యఘట్టం కరిమల కొండ. ఈకొండ నిదానంగా ఎక్కుతూ సేదతీరుకుంటూ ముందుకు సాగాలి. కరిమల కొండ ఎక్కడం ఎంత కష్టమో.. దిగడం కూడా అంతే కష్టం. కొండ దిగే సమయంలో కర్ర ఎంతగానో ఉపకరిస్తుంది. ఏమాత్రం ఏమరుపాటుగా వ్యవహరించినా పక్కన ఉండే లోయలో పడిపోయే ఆస్కారం ఉంటుంది. స్వామి శరణుఘోష, గురుస్వాముల సూచనలు ఇక్కడ చాలా కీలకం. వర్షం పడితే ఈప్రయాణం గురించి మరోసారి ఆలోచించాలి. అవసరమైతే మానుకోవడం మేలు. కరిమల కొండ దిగిన తర్వాత పెద్దగా కొండలేమీ ఉండవు. పెరియాన వట్టం, సిరియాన వట్టం దాటి పంపానది చేరుకోవాలి. ఇక్కడ చిన్నపాదం స్వాములు అందరూ కలుస్తారు.

చిన్నపాదం..




పంపానది నుంచి సన్నిధానం చేరుకునేందుకు 6 కిలోమీటర్లు కాలినడకన చేరుకోవాలి. పెద్దపాదంలో నడక ఎంత కష్టంగా ఉంటుందో చిన్నపాదం కూడా అలాగే ఉంటుంది. కొండలు నిటారుగా ఎక్కాల్సి ఉంటుంది. గుండె సంబంధ సమస్య ఉన్న స్వాములు విశ్రాంతి తీసుకుంటూ సాగాలి. అవసరమైతే కార్డియాలజీ ఆసుపత్రిలో సంప్రదించాలి. ఇక్కడ కేరళ పోలీసులు ఇచ్చే వర్చువల్ క్యూ కూపన్ ఎంతగానో ఉపయోగపడుతుంది. దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య పెరిగితే క్యూ పంబా నుంచే మొదలవుతుంది. పోలీసులు జారీ చేసే ఆన్‌లైన్ క్యూ కూపన్ ద్వారా వెళ్తే ప్రత్యేక లైన్ ద్వారా కేవలం రెండు నుంచి మూడు గంటల్లో స్వామి వారిని దర్శించుకోవచ్చు. అదే మామూలు క్యూలో వెళ్తే 8–12గంటలు పట్టవచ్చు.

ఓం శ్రీ భూతనాథ సదానంద..
సర్వభూత దయాపర
రక్ష రక్ష మహాబాగో..
శాస్తే తుభ్యం నమో నమః

భక్తులకు సూచనలు..

- శబరిమల యాత్రకు వెళ్తున్న స్వాములు, యాత్రికులు గురుస్వాములను వెంట తీసుకెళ్లాలి.
- భక్తులు ఇరుముడితో పాటు కేవలం ఒక జత దుస్తులను మాత్రమే తీసుకెళ్లాలి. అదనపు సామగ్రి వద్దు.
- ఎత్తైన పర్వతాలు ఎక్కే సమయంలో కొందరికి ఆక్సిజన్ అందకపోవచ్చు. పంబా నుంచి సన్నిధానం వరకు ఉండే ఆక్సిజన్ పార్లర్లను వినియోగించుకోవచ్చు.
- ఎరిమెలి, అలుదా, శబరిమల, పెరియాన మట్టం, పంబ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాలు, అన్నదానం, విచారణ కేంద్రాలను వినియోగించుకోవాలి.
- పెద్ద పాదంలో రాత్రి పూట ప్రయాణించడం, ఎక్కడ పడితే అక్కడ విశ్రాంతి తీసుకోవడం మంచిది కాదు. అత్యవసర షెడ్లలో మాత్రమే విశ్రాంతి తీసుకోవాలి.
- శబరిమలలోనూ సెల్‌ఫోన్లు పనిచేస్తాయి. బృందంలోని సభ్యులందరూ సెల్‌ఫోన్లు కలిగిఉండాలి.
- దేవస్థానం వారు ప్లాస్టిక్‌ను నిషేధించారు. పాలిథిన్ కవర్లను తీసుకెళ్లవద్దు.
- అయ్యప్ప భక్తులు మాల వేసుకున్న చోటే విరమణ చేయాలి. మార్గమధ్యంలో మాల తీయకూడదు.

పదునెట్టాంబడి..



క్యూలైన్ దాటి సన్నిధానం చేరగానే ముందుగా 18 బంగారు మెట్లు దర్శనమిస్తాయి. 18 భూతగణాలను అధిష్టించే ముందు కొబ్బరికాయ కొట్టి వేరే స్వాములకు ఇబ్బంది కలుగకుండా మెట్లు ఎక్కాలి. 40రోజులపాటు దీక్ష చేసి, ఇరుముడి నెత్తిన ఉంచుకుని వచ్చిన స్వాములను మాత్రమే పదునెట్టాంబడి(18మెట్లు) ఎక్కేందుకు అనుమతిస్తారు. లేని పక్షంలో పోలీసులు గుర్తించి వేరే మార్గం ద్వారా స్వామిని దర్శించుకోవాలని సూచిస్తారు.

దివ్యదర్శనం..



నెత్తిన ఇరుముడితో పద్దెనిమిది మెట్లు ఎక్కిన తర్వాత సన్నిధానంలోని క్యూద్వారా శ్రీశబరిమల ధర్మశాస్త్రను దర్శించుకుని గురుస్వామి చెప్పిన ప్రాంతానికి చేరుకోవాలి. అక్కడ గురుస్వామి దగ్గరుండి ఇరుముడి విప్పి ముద్రకాయలో పోసిన నెయ్యి అభిషేకం కోసం.. ఇరుముడిలో ఉన్న బియ్యం వంటకోసం.. జాకెట్‌పీసులు, ఇతరత్రా సామగ్రి మాలికపురత్త మాత దగ్గర పెట్టాలని సూచిస్తారు. మొక్కులు చెల్లించిన తర్వాత జ్యోతి దర్శనం చేసుకుని శబరిమల నుంచి తిరుగు ప్రయాణానికి సిద్ధం కావాలి. తిరుగు ప్రయాణంలో 18మెట్లకు తిరిగి కొబ్బరికాయ కొట్టి పంబ చేరుకోవాలి.

ఇరుముడి



అయ్యప్ప భక్తులు మండల దీక్ష తర్వాత ఇరుముడులను తీసుకొని శబరిమల వెళ్తారు. కొబ్బరికాయలో నీటిని తీసివేసి, ఆవు నెయ్యితో నింపుతారు. శబరి వెళ్లిన తర్వాత ఈ నెయ్యిని తీసి స్వామి వారికి అభిషేకం చేయిస్తారు. నెయ్యి తీసిన కొబ్బరికాయలను గణపతి హోమగుండంలో వేయాలి.

అరవణ పాయసం..



తిరుమల శ్రీవారి లడ్డూ లానే శబరిమల అరవణ పాయసం ఎంతో ప్రసిద్ధి గాంచింది. 250 గ్రాముల బరువు ఉండే ఒక్కో డబ్బా ధర రూ.80. ఏటా డిసెంబర్, జనవరి నెలల్లో సుమారు 80 లక్షల ప్రసాదం డబ్బాలను దేవస్థానం బోర్డు విక్రయిస్తుంది.

తిరుగు ప్రయాణంలో..

సన్నిధానంలో అయ్యప్ప స్వామిని దర్శించుకున్న వారంతా తిరుగు ప్రయాణంలో యాత్రలను చేసుకుంటూ రావచ్చు. శబరిమల నుంచి 240 కిలోమీటర్ల దూరంలో ఉన్న కన్యాకుమారి వెళ్లవచ్చు. ఇక్కడ స్వామి వివేకానందుని ప్రశాంత మందిరం సముద్రంలో నిర్మించి ఉంది. పక్కనే అమ్మవారి ఆలయం ఉంటుంది. స్వాములంతా పడవ ద్వారా వివేకానందుని ప్రశాంత మందిరానికి చేరుకుంటారు. ఇక్కడ రోజూ సూర్యోదయం దృశ్యాలను చూసేందుకు పర్యాటకులు సైతం ఆసక్తి చూపుతారు. సూర్యుడు ఉదయించే సమయంలో సముద్రపు నీరంతా ఎరుపు వర్ణమవుతుంది. ఈ దృశ్యాలు కనువిందు చేస్తుంటాయి. శబరి నుంచి మరికొంత మంది తిరువానంతపురం చేరుకుంటారు. ఇక్కడ కొలువై ఉన్న పద్మనాభ స్వామిని దర్శించుకుంటారు. ఈ ఆలయంలో వెళ్లేవారికి కచ్చితంగా తెలుపురంగు లుంగీలు కట్టుకుంటేనే ప్రవేశానికి అనుమతిస్తారు. ఇటీవల ఇక్కడ దొరికిన నిధితో ప్రపంచంలోనే ఈ ఆలయం పేరుగాంచింది. ప్రస్తుతం ఈ ఆలయం చూసేందుకు అందరూ ఆసక్తి కనబరుస్తున్నారు. కన్యాకుమారి నుంచి 380 కిలోమీటర్ల దూరంలో ఉన్న మధురై చేరుకోవచ్చు. మధురైలో గుట్టపై కొలువైన మీనాక్షి అమ్మవారి క్షేత్రం చూడొచ్చు. అక్కడి నుంచి 100 కిలోమీటర్ల దూరంలో రామేశ్వరం ఉంటుంది. రామేశ్వరం నుంచి మరో 85 కిలో మీటర్ల దూరంలో తిరుచానూరు అక్కడి నుంచి 245 కిలోమీటర్ల దూరంలో విష్ణుకంచి, శివకంచి ఉన్నాయి. శివకంచి దర్శనం చేసుకున్నాక 200 కిలోమీటర్ల దూరంలో తిరుపతి ఉంది. తిరుపతిలో వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న అనంతరం 155 కిలోమీటర్ల దూరంలో ఉన్న మహానంది చేరుకోవచ్చు. మహానంది నుంచి హైదరాబాద్ 200 కిలోమీటర్ల దూరంలో ఉంది.